UNIVERSAL LIBRARY
OU_204726
UNIVERSAL LIBRARY

# భక్తకబీర్

[ఆఱంకముల నాటకము]

గ్రంథకర్త:

కొడాలి

సత్యనారాయణరావుగారు.

ప్రకాశకుడు:

కురుకూరి సుబ్బారావు,

బుక్ సెల్లర్ అండ్ పబ్లిషరు,

భీమడోలు, అండ్ బెజవాడ.

T. 82
S25B

కాకినాడ: స్కేప్ అండు కో., లో

కె. సుబ్బారాయసోదరులచే ముద్రితము.

1928.

సర్వస్వామ్యసంకలితము. వెల రు 1-0-0.

ఆంధ్రనాటకములు.

పోతుకూచి సుబ్బయ్యగారిచే రచియింపఁబడినవి.

| | | |
|---|---|---|
| శ్రీకృష్ణ తులాభారము | 1 | 0 |

కావ్యకళానిధి పిశుపాటి చిదంబర శాస్త్రిగారిచే రచియింపఁబడినవి

| | | |
|---|---|---|
| శ్రీరామాంజనేయము | 1 | 0 |
| శ్రీకృష్ణ తులాభారము | 0 | 12 |
| శ్రీకృష్ణసందేశము | 0 | 12 |

విచిత్రాష్టావధాని విద్వత్కవి నాటకచక్రవర్తి బిరుదాంకితులగు మల్లాది అచ్యుతరామశాస్త్రిగారిచే రచియింపఁబడి బెజవాడ మైలవరం కంపెనీవారిచే ప్రదర్శింపఁబడు

| | | |
|---|---|---|
| ద్రౌపదీ వస్త్రాపహరణం | 1 | 0 |
| అహల్య | 1 | 4 |

శ్రీరాముల సచ్చిదానంద శాస్త్రిగారిచే రచియింపఁబడి మైలవరం కంపెనీవారిచే ప్రదర్శింపఁబడు

| | | |
|---|---|---|
| సావిత్రి | 1 | 0 |

కీర్తిశేషులైన సోమరాజు అచ్యుత రావుగారిచే రచియింపఁబడి మైలవరం కంపెనీవారిచే ప్రదర్శింపఁబడు

| | | |
|---|---|---|
| పత్నీ ప్రతాప్ అనసూయ | 1 | 0 |

ఆంధ్రనాటకములు.

శ్రీయుత, సోమరాజు రామానుజరావుగారిచే రచియింపఁబడి ...రంగూన్ మొదలగు పట్టణములందనేకసార్లు ప్రదర్శింపఁబడి ప్రఖ్యాతివడసిన నాటకములు.

| | | |
|---|---|---|
| ప్రతాపరుద్రీయము | 1 | 4 |
| కాళిదాసు | 1 | 4 |
| గంగావతరణము పార్వతీగర్వభంగము | 1 | 4 |
| తాజ్‌మహల్ జహానారా | 1 | 4 |
| సంపూర్ణ భీష్మచరిత్ర | 1 | 4 |
| ధరణికోట రెడ్డివీరుల సంగ్రామము | 1 | 4 |
| ఆలీబాబా 40దొంగలు | 0 | 12 |
| సతీఅనసూయ | 1 | 0 |
| దానవీరకర్ణ | 1 | 0 |
| కాలకేతనము | 1 | 0 |
| పద్మవ్యూహము | 1 | 0 |
| సంగీతసావిత్రి | 0 | 12 |
| సంగీతప్రహ్లాద | 0 | 12 |
| శకుంతల | 0 | 12 |
| ద్రౌపదీవస్త్రాపహరణం | 0 | 12 |
| శ్రీకృష్ణరాయబారం | 0 | 13 |
| చింతామణి | 1 | 0 |
| సత్యహరిశ్చంద్ర | 0 | 12 |
| శ్రీరామజననము | 0 | 8 |

వలయువారు :— కురుకూరి సుబ్బారావు,

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

# భక్తకబీర్

గ్రంథకర్త.

శ్రీ సంపూర్ణరామాయణ, పాదుకాపట్టాభిషేక, తులసీదాసు,

శారద, నాటకేత్యాది బహునాటక గ్రంథకర్తలును,

సుప్రసిద్ధనటకులును నగు

కొడాలి సత్యనారాయణరావుగారు.

ప్రకాశకుడు.

కురుకూరి సుబ్బారావు.

బుక్ సెల్లర్, అండ్ పబ్లిషరు,

శ్రీకాకోలు అండ్ బెజవాడ.

అయిదవకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ కె. సుబ్బారాయ సోదరులచే స్కేప్ అండ్ కో., లో

ముద్రితము.

1928.

సర్వస్వామ్యసంకలితము]

[వెల రు 1—0—0

# కృతిసమర్పణము.

శా. దేశారాధకుఁ డైయనారతము ధ । ర్త్రీ జ్ఞానాధీమంతుఁ డౌ
కాశీనాథునివంశసోమునియశ । స్కాము న్దయాశీలునా
గేశారాధ్యునినాథుఁ జేసితినినా । యీనాటకన్ గాంచురం
గేశుం డిచ్చిన యాజ్ఞచేతమది నెం । తే సంతసంబందుచున్.

ఇట్లు,
గ్రంథకర్త.

ఈనాటకము నాయనుమతి లేనిదే ప్రదర్శించినచో నానష్టము నకుఁ బాత్రులగుదురు.

ఇట్లు,
గ్రంథకర్త.

# ఈ నాటకమునందువచ్చు పాత్రలు.

### పురుషులు.

1 సూత్రధారుడు
2 కమాలు
3 కబీరు
4 వృద్ధ బ్రాహ్మణుడు
5 రామయ్య
6 మల్లయ్యశాస్త్రి
7 రామానందుడు
8 శిష్యుడు
9 ఖాజీ
10 కేశవుడు
11 గణపతి
12 రోహిదాసు
13 విఘ్నేశ్వరుడు
14 సూర్యుడు
15 బ్రహ్మ
16 శివుడు
17 విష్ణుమూర్తి
18 బైరాగి
19 బాలుడు
20 కమాలు
21 వర్తకుడు
22 కొత్వాలు
23 భటుడు
24 పాదుషా
25 సేవకుడు

### స్త్రీలు.

1 సరస్వతి
2 పార్వతి
3 సుందరాదేవి

[ఇంకను సందర్భానుసారముగ బైరాగులు, భటులు మున్నగువారలు వత్తురు. పాత్రలెన్నియున్నను పండ్రెండుగురితో నీ నాటకమును ప్రదర్శింపవచ్చును.]

శ్రీరామచంద్ర.

# భక్తకబీర్.

---

## నాంది.

మ. సతతంబున్ హరిదివ్యనామభజనా । సక్తిన్ బ్రవర్తించి, య
ద్భుతకష్టంబులఁ జెంది యెట్టటులొ చి । ద్రూపంబు వీక్షించి,సం
తతభక్తప్రముఖులైనవారలకు నా । ధారంబుఁ గల్పించి, కీ
ర్తిఁ గైకొన్న "కబీరు" నేలిన ధరి । శ్రీనాథుఁ జేలున్ స్మరిన్.

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి)

ఓ విద్వజ్జన మహాజనులారా!

ఉ. "భక్తకబీర్" చరిత్రము శు । భప్రదమంచుఁ దలంచుటన్ యథా
శక్తిరచించి వాణికి నొ । సంగి ఋణంబును దీర్చుకొంగ నా
సక్తినివ్రాసె నొక్కఁడతి । సంతసముప్పతిలంగఁ గాన మా
శక్తికొలంది నాడెదము । సద్గుణులార! యనుగ్రహింపరే!

(చెవియొగ్గి) ఏమనుచున్నారు? అంతటి యాసక్తితో వ్రాసిన యాతఁ డెవ్వరనియేనా? ఆతురత వలదు. విన్నవించుకొనియెదను.

ఉ. గాయన గాయనీజన । గణ్నుతు లందఁ దలంచి యిట్టి పా
రాయణయోగ్యమౌ కథను । రమ్యతరంబుగ నాంధ్రభాషలో
శ్రీయుతుఁడై కొడాలికుల । శేఖరుఁడై దనరారు సత్యనా
రాయణ శర్మవ్రాసెను ది । రంబగుభక్తిని జూపువాంఛచేన్.

కాలహరణంబేల? సెలవొసంగినఁ బోయి నాటకప్రారంభమునకై నటులను పాత్రల నాయత్త పఱుపం జనియెద.

(నిష్క్రమించును.)

# భక్తకబీర్.

## ప్రథమాంకము.

[ప్రదేశము కమాల్ గృహము.]

ప్రవేశము — కమాల్.

కమాల్ — (స్వగతము) ఎంతగ దినంబగుటచే ముద్దుముచ్చట లందిన్నప్పకాంతమును భావించితిచేసి భగవానుని యనుగ్రహమున లభించిన పుత్రికని సర్వాలంకారశోభితగాని గావించితిని. వాకిట నాడుకొనుచుండెగదాయని యేమఱియుంట నెటుబోయెనో యింతవఱకేని రాదయ్యె. ఇప్పుడెక్కడకుబోయి వెదకుదును? ఊరక చీవాట్లుబెట్ట వినదు. భయపెట్టుదమన్నఁ బ్రాణమొప్పకుండెను.

ఉ. బాలురతోఁ జనాడుకొను । వాంఛల వారలయిండ్లకేఁగెనో?
తాళములన్ ధరించుకము । దంబున రాఘవుదివ్యనామముల్
జాలిఁబఠించుచున్ బరవ । శత్వముఁ జెందుట గుళ్ళలో పలన్
గాలముఁ బుచ్చుచుండెనొ? రమా । కంపనులేఁడిటునాకు దెల్పగన్.

మఱియు—

గీ. చోరులతివిస్తరిల్లిన । కారణమున
బాలునెడ నాకుఁ జాలగా । భయముపుట్టె
సొమ్ముపోయినఁగాని యీ । తుంటరిజాతి
ప్రాణములఁదీతు రేమొ వేగు । వాఁడ నిపుడు.

నయభయంబుల నెన్నిమాఱులో చెప్పిచూచితినిగాని వినడు.

గీ. దేవుఁడూరేఁగుచుండిన । దివ్యకథలఁ
జెప్పుకొనుచున్న భజనలఁ । జేయుచున్న
సుంతసందడి వినుపించు । నంతఁ జెవులు
గోసికొని పర్వులెత్తు భ । క్తులనుబోలె.

(అటు నిటుఁజూచి) అదిగో; వచ్చుచున్నట్లులున్నాఁడు:- చప్పుడు వినవచ్చుచున్నది. (ఇంచుక నిలిచి మరల వినుట నభినయించి) రామనామసంకీర్తనము చేసికొనుచునే వచ్చుచున్నాఁడు—

[తెరలో]

కీర్తన—కానడపూరీకళ్యాణి—తాళం—రూపకము.

శ్రీకమేశు మదినిఁ దలఁచి-చింత జేయువారికెల్ల।

ఘోరపంకములడఁగుచునోడఁ-గూడును సౌఖ్యములిలలో॥ శ్రీ॥

కబీరు (ప్రవేశించి) దాసధర్మకలితులగుచు-నుదారబుద్ధిఁజూపువారిని।

మోసకాఁడనాదరించి-మహిని బతితులుగను జేయఁడె?

అనాథరక్షకుఁడగుచును-ముని సంసేవ్యుఁడగుచును

దనుజ అంతకుఁడగుచును సత-తంబును సద్గుణులనుబ్రోచు॥ శ్రీ॥

తమా—బాలకా! అదియేమి? అట్లుంటివి? నీయొడలిప్పు డసలేమి?

వస్త్రంబులేవి? ఈవికారరూప మెట్లులువచ్చినది? ఈ గోచీ
పెట్టుకొనుట యేమి?

కబీ—(మాటాడకుండును.)

తమా—తనయా? మాటలాడ వేమి?

గీ. కురులునున్నఁగదువ్వి సిం । ధురపుబొట్టుఁ
బెట్టి సరిగంచు వస్త్రముల్ । గట్టఁబెట్టి
విలువఁగల నగలనుబెట్టి । విడిచిపెట్టి
వికృతాకారమునఁ గాను । పింతువేల?

కబీ—(పలుకకుండును.)

తమా—కుమారా! విరక్తుఁడవై యిట్టులఁ దెల్లబోయి చూచెద
వేమి?

గీ. దస్యులెవ్వరు భీతిఁగల్పించి । దారిమధ్య
మందు దొంగిలినారొ? దు । ర్మార్గులగు మ
న్నేహితులు లాగికొనినారొ । చెప్పుమయ్య!
మాన్చెదనువారిపనల రా । జనకుఁ దెల్పి.

కబీ—తండ్రీ! అట్టుల జరుగ లేదు.

తమా—మఱి యేమైనది?

కబీ—జనకా! ఆగ్రహమూని దండించెదనని యూరకుంటిని గాని
నేఁడేమియులేదు. వినుఁడు.

గీ. సార మొకయింత లేదు భూ । షణములందు
వస్త్రములయందు నిహలోక । వాంఛలందు

మోక్షసామ్రాజ్యపదవిని । బొందువారి
కిట్టి యందంబులవేల యం । చెదఁదలంచి.

గీ. కలుగునలువల నగలను । స్నేహితులకుఁ
బంచిపెట్టితి దానపూ । ర్వకముగను నే
మాపతి కటాక్షముండఁగ । మాకివేల?
పరసుఖంబుల వాంఛించు । వారికనుచు.

అట్టి శృంగారవిలాసంబు లిహలోకసౌఖ్యాసక్తులగువారలకుఁ గాని హరినామ సంకీర్తనంబునఁ దన్మయులై భక్తపరాయణులగు వారికేలఁ జెప్పుము. ఇంతియుఁగాక.

మ. నరజన్మంబు లంభించినందులకు స్వాం । తంబందు నాయీశు న
స్థిరభక్తినిల్పి తదస్మ్యచింతలను న । ద్ధింపంగఁబోకే నిరం
తరముత్సాహముతో భజించిన నగి । త్సౌఖ్యంబులందారలై
క్షరణశీనొగ్గునః? మోక్షమేల? యువిదె । క్షణ నేతు శ్రీసాధుఫ్రుల్

తమా—నాయనా! నీ పసితనంబునందే యిట్టి దైవచింతనమెట్లు గలు
నదినదోయి?

కబీ—జననా! ఇదికూడ నాశ్చర్యవిషయమేనా? మనవారాచరించు జగినవిధులు నన్నిలనిట్టి నట్లగి పకుచుండఁగా వానినిమానవుని వశంబగునే! చూడుఁడు?

గీ. బ్రహ్మసృష్టించునప్పుడే । ఫాలతలము
నందువ్రాసెను శ్రీహరి । యందు భక్తి
నిలిపి వానిస్మరించిన । నేలఁగవియుఁ
బాపపుంజంబు మోక్షంబు । ప్రాప్తిలునని.

అట్టినియమితవిధుల ననుసరించిన మానవకోటి యాయమలోకంబున

నెట్టి యిడుముల నందుచుండిరో మనము పెద్దలవలన వినుటలేదా? గ్రంథములయందుఁ దిలకించుటలేదా?

శా. ఆఱంపంబులతోడి కోతలు, విష । వ్యాళంబులన్ దెచ్చి శా
రీరంబెల్ల సధీనముల్ సలుపుటల్ । రేదుష్ట! పాపాత్మకా!
రారా! గ్రాగిన తైలమందు మునుఁగన్ । రాయంచుఁ ద్రోయించుటల్
గాఱున్ గూతలఁ గూయుచున్ శిరముఁ ద్ర । క్కల్ చేయుటల్ జూడమే.

చూచిచూచి యట్టి యమకూపంబునఁబడి బ్రుంగుట కంటె శ్రీహరి కరుణాకటాక్షమునకుఁ బాత్రులమగుట యుక్తము గదా! తండ్రి! మఱియొక విజ్ఞప్తి.

గీ. లేదు లేదను వారల । నాదరించి
హరి యొసంగనదాని స । మర్పణంబుఁ
జేయ మనలను హరిదరిఁ । జేర్పఁజాల్క-
యెనరెఱుంగని దిండుల । నేమి కలదు?

హమా— బాలుఁడవు గదా! ఈ వయస్సున నీకింతటి వైరాగ్యవిషయిక ప్రసంగములతోఁ బనేమి? తెలివి తేటల నుపయోగపఱచి యఖిలవిద్యల నార్జించి మాకెంతయు నాధారభూతుఁడవై సంతోషమును గలుగఁ జేతువను గంపెడాశతో నున్న మాకీ విధిఁ బ్రత్యుత్తర మొసంగుట తగునా? చాలు; చాలు; చీవాట్లఁ బెట్టుటకు నోరురాకఁ గొట్టుటకుఁ జేతులురాక నల్లారుముద్దుగాఁ బెంచుకొనుచున్నందులకు నీవు మాయెడల నెంతటి వినయవిధేయతలఁ జూపవలయును? నీవిట్టుల వినయుఁడవై వృథా ప్రసంగి వగుదువని తెలిసియున్నచో నిన్ని చదువునందుఁ బ్రవేశపెట్టుదునా? కలవిద్యయందుఁ బ్రవేశపెట్టి నీకధికశ్రమ నొసంగజాలక స్వేచ్ఛగా వదలినందుకుఁ దగిన శాస్తి గావిం

చుచుంటిని. ఇఁక మాకర్మమునకు నిందించుకొనుచు నిన్నుఁ
గులవృత్తిలోఁ బ్రవేశపెట్టెదను.

కబీ—తండ్రీ! అంతమాత్రముచేత దైవచింతనమున కభ్యంతరము ముం
డునా?

గీ. గాఢమగు భక్తినిలిపి శ్రీకరుని దివ్య
నామపఠనంబొనర్చుచు నాకు మీకు
నెప్పుచేతలఁ జేయుచుఁ జెలఁగువాఁడ
దిగులు జెందెదరేల హృత్ప్రముదమందఁ దండ్రి.

తేమా—కుమారా! జీవయాత్రకావశ్యకరములగు పనులనెఱవేర్చు
కొనుచు దైవచింతన మొనర్చుకొనుట యుక్తముగాని సర్వ
కాల సర్వావస్థల యందును యీ విధముగాఁ బాడుచున్న
బాగుగా నుండునా? మఱియు?

చ. హరికరిఁ జెప్పుదే యని స మర్పణముగా బొనరింపరాదు సూ?
సిరులను, గల్గ దానిని విశేషముగా సభివృద్ధిఁ జేయుచున్
గరుణయొకింతఁ గల్గి యిటుఁ గాఁదగుఁ దానముఁ గొంతయుక్తమం
దాఱిఁగిన వేళలందె, యిది యే పరమార్థమటంచు సమ్ముదమా.

కాఁబట్టి మన కులవృత్తియందుఁ బ్రవేశించి నీ నేర్పుఁజూపుచు గౌరవ
కీర్తులఁ గాంచుము తండ్రీ!

కబీర్—ఈశ్వరుని కరుణ యున్నంతవఱకు సేవని యొనర్చుచున్ననునా
కేమియు బాధ యుండనేరదుగదా! వాని నేమఱకున్న సంతియే
చాలు, గాన.

మ. శమయూజ్ఞఁ శిరమందుఁ దాల్చికొని ని త్యంబేను సద్భక్త కా
మ్యము జేసన్ ధరియించి రామకృష్ణుల్ తో యర్దితో దారింబు నీ
నుముసన్ నేసెదఁ బట్టువస్త్రములరా ! హా! రాఘవా! యంచుదు
ర్గమదుర్గాంత దురంత పంకములు ద గ్ధంబొనర్పఁగా వేసుచున్ ॥

తండ్రీ! ఒక్కటి మాత్రమున్నది.

గీ. చిత్తమును లగ్నమొనరించి । శ్రీరమేశు
ధ్యానమొనరింప వారలెం । తైనఁగాని
ఘోరసంసారనారక । కూపమందు
గాలిపడఁగ సమ్మతించుట । కల్లగాదె?

జనకా! సారహీనమై, దరిలేనిదైన యీ సంసారమనుమహాసముద్రమునఁబడి కొట్టుకొనువారికి దైవచింతనమునకు మనసు కుదురుట దుర్లభము.

తమా—నీకీవృథా వాదమెందులకు? నీవరుసఁజూడ నొకపరి దండించినఁగాని ప్రయోజనమున్నటులఁగాన్పించుటలేదు. నిన్నుజాలి దలంచిన కొలందియు వ్యాపారమంతయు ముదురుచున్నది. మగ్గంబడిగో! పోయి తొందరగా నందుఁ బ్రవేశింపుము! లేకున్న నూరకొనను సుమా?

కబీ—తండ్రీ! మంచిది. అట్లనే పోయెదను.

తమా—నేను బజారునకుఁబోయి వచ్చునంతలో నెంతపనిచేయుదువో జాగ్రతసుమా? భయభక్తులతోఁ బ్రవర్తింపుము. (నిష్క్రమింతురు.)

కబీ— కీర్తన—హిం—తోడీరాగం—ఏకతాళం.

రామనన్నుఁబ్రోవరా । కామితార్థదాయకా
నామనంబున నిన్ను । నే మఱఁజాలరా॥ రామ॥
రాతినాతిగఁజేసి । ఖ్యాతినిగాంచిన
నీవుగావెయో । నీరదశ్యామా॥ రామ॥

(నిష్క్రమింతురు)

అకుఁ గన్నులులేవా? ఏల గొంతుకఁజించుకొని వాగెదవు? ఓ జనులారా! ఇది పీతాంబరమఁట చూచితిరా?

గీ॥ గోచికేనియుఁ బనికిరా । కుండ నేసి
మోసమున దీని విక్రియ । ముఁ బొనర్చి
దెచ్చి పీతాంబరమటంచు । నచ్చఁజెప్ప
వదరు వీనికి బుద్ధిజె । ప్పంగరాదె॥

కబీ—ఓయీ! బ్రాహ్మణుఁడా!

శా॥ అగ్గిం ద్రోసితి వార్యధర్మములు న । త్యంబుఁ విసర్జించి యే
మెగ్గూహింపక, దొంగవైపయిఁ గని । ట్లేలాగు పోరాడెదో
సిగ్గింతేనియులేదు నీకయయొకు । శ్శీలుండ యాత్రీలు నే
మెగ్గుల్ సల్పుచునున్న భూసురులకుం । హీనంబుగాఁదోచదే?

ఓ మహాజనులారా? మీరెల్లరుఁజూచుచున్నారుగదా?

గీ॥ భూసురుఁడితండు నన్నిట్లు । మోసబుచ్చి
శ్రీధరుఁడు దాల్పఁదగినట్టి । చేలమటుల
మూల్యము నొసంగకయె దొంగ । పోటుగా హ
రించుటయెగాక వదరుఁగా । లించినాఁడె?॥

బ్రాహ్మ—మన యుభయుల కీయనవసర వాగ్వాదమేటికి. దాని విలువయేమో తెలుపరాదా? నావలనఁ గైకొనరాదా? ఊరక రాద్ధాంతమొనర్చి నన్ను నిందాపాత్రునిఁ గావించుటవేల? మూల్యము దెల్పినచో విసరి పారవైచెద.

కబీ—ఆహా! యేమి నీత్యాగబుద్ధి.

గీ॥ చించి ముక్కలుగాఁజేసి । చెలువు గొలుపు
వస్త్రమును బాడు గావించి । వలసినంత

ధరను రాజించఁజేసి మం । దసములాడఁ
జొచ్చినాఁడవె నాతోడఁ । జోరకించి.

ఓ కాశీనాథుఁడా !

సీ॥ చింపిగుడ్డలుగట్టుక । జేవఁజైన
లేనివాఁడవు కాలమీ । లీల వృథగఁ
బాడుచేతువిదేల యీ । వలువమొక్క-
వెలను భరియింపఁదగుదువే । విప్రవరుఁడ॥

బ్రాహ్మ—ఓరీ అధముఁడా! కులవిచక్షణమించుకేనిలేక నాపరంజొచ్చిన నీనోటికిఁదగిన బుద్ధిఁజెప్పింపక సమబుద్ధిఁడనయ్యు నీ బాలునితో నేఁటికి వృథాప్రయాసమని యూరకున్నాఁడను. నీవాగాడంబరము మితిమీఱుచున్నది. ఈ మాత్రము వెలఁగల పీతాంబరము నేనెఱుఁగలేననుకొంటివా? చించిన పాతపాగా నాకేల నిందఁబెట్టియె జడిపించి దానివెల నొసంగ సిద్ధపడుమంటివి నాని పైకరుణచేఁ బల్కితిని యీ నాటి పాతగుడ్డయందలి మోహముచేఁ గాదు.

కబీ—అయ్యా! దానివెల నేఁజెప్పఁదలఁచలేదు. ఆపేరునను న్న జనము నడకఁబోయియడుగుదము. వారు నిర్ణయించు వెల నొసంగుము.

బ్రాహ్మ—ఓయీ! అమ్మువాఁడవు నీవు. కొనువాఁడను నేను. మధ్య వారి సమాధానములు మన కేల. వారేమి; యాయ్చువారా? తీర్పువారా? వారు చెప్పినట్టి ధరనొసంగుటకు మన మేమి వారి దాసులమా? అసంగతయు నాకేల? వినుము,

మ॥ పసిబాలుండవటంచు జాలిఁగని లా । భంబేమి లేకుండినన్
వసనంబున్ గొన నెంచినాఁడ భగవ । ద్భక్తున్ విలోకించితో?
వసుధాధీశుని నేరిఁజూచితివో? శ్రీ । వత్సన్ననున్ గంటివో?
పసికాలంబుననుండి దాచినవి నీ । వ్యాల్ కోలీసీకిచ్చెదన్॥

(అని మొలలోనుండితీసి) ఇదిగో! ఇదిగో! మంచిలాభముఁ గనితివి!

గీ॥ బట్టయొత్తున్నఁగాని గ | వ్వలనుకొంటి
లాగినాఁడవు తాతకా | లంబునాఁటి
నుండి దాచినవవిబాల | కుండ యొంత
గిడుసువాఁడవు నీయమ్మ | కడుపుచలువ॥

(అని ఇచ్చును.)

కబీ—(చిరునగవు నవ్వుచు) అయ్యలారా! చూచితిరా! ఈముదు
సలిపారుండు నాకిచ్చిన ద్రవ్యమును.

సీ॥ పారిధరింపఁగఁ దగిన సుం | దరదుకూల
మునకు వెలగాఁగనాకోసం | గని ధనంబు
గుడ్డిగవ్వలు కొంటివి | నో గినుండు
ఇతని త్యాగంబుఁగొనియాడు | కొట్టుచెప్పుఁడు॥

నుఱియు నో మహనీయులారా!

గీ॥ గుడ్డిగవ్వలకొంటెనా | కిటు బొసంగె
మంచివెల మంచిలాభమ | టంచుఁ దెలిపె
నితనివాలకి మునుజూడ | నతిదురాశ
కలుగువాఁడని దోచదే | పలుకుఁడయ్య॥

ఔరా! విప్రోత్తమా! చాలత్యాగశీలుఁడవు. వీనిని మీరే స్వీకరిం
పుఁడు. (అని యివ్వఁబోవఁ గ్రిందపడును)

బ్రాహ్మ—ఓరీ దుర్మార్గుఁడా! జాతిబుద్ధిపోనిచ్చితివి కాదు. తాత
ముత్తాతలనాఁటఁగోలె దాచియుంచిన ద్రవ్యమును నేఁటికియా
పాడుబట్టకొలకు నీమొగంబున బెట్టఁ కన్నులకుఁ గావలిమొగ
గట్టి గర్వాంధుఁడవై క్రిందపాఱవేయుదువురా! దురాశాపాత
కుఁడవని నన్ను వెక్కిరించిన నీనీతి యేమంత కాలిపోయినది!
గురివిందగింజ తన నలుపెఱుఁగదన్నట్లు దురాశాపాతకులెవ్వరో

చక్కఁగాఁ దెలియుచుండ నన్నాశాపరుఁడని నిందించుటకు నీకు నోరెట్టుల వచ్చినది? బాలుండవు, కష్టబడి నేసి యింతదూరము వచ్చి విక్రయించుచుంటివి. నీకడనుండి తీసికొని రిక్తహస్తములతోఁ బంపుట పాడిగాదని జాలివహించి, యిచ్చిన ద్రవ్యంబు నిగితి బాఱవైచుటకు నీకుఁ జేతులెట్లువచ్చినవి? ఈగుడ్డిగవ్వలవెల నీవేమెఱుంగుదువని ధిక్కరించి యావలఁ బాఱవైచితివి. ఓరీ మూర్ఖుఁడా !

సీ॥ అల కుబేరుని కేని । నవ్వియఁగల్గుదీ
గుడ్డిగవ్వలతోడఁ । గుత్సితుండ
కడుచుల్కనగఁ ద్రిలో । కములనేనియుఁగొందు
గుడ్డిగవ్వలతోడ । క్రూరచరిత
దారిద్ర్యమను మాట । ధ్వంసంబొనర్తు నీ
గుడ్డిగవ్వలతోడ । నడ్డులేక
నలకరింపఁగాఁ జేయుఁ । గలుగుదీ గుడ్డిగ
వ్వలతోడ బ్రహ్మాండ । భాండములను
గీ॥ అట్టి వీనిని లక్ష్యంబు । పెట్టకుండ
బాఱవేతువె మూర్ఖుఁడా । పాపుఁడా మ
దీయశక్తిని నీదుబు । ద్ధిని దలంప
నార యెంతటిగర్వంబు । రా దురాత్మ॥

కబీ—(నవ్వుచు) ఆహా ! యేమినీగుడ్డిగవ్వల మహిమంబు ! నీవు చాల వాగాడంబరముఁ గలవాఁడుగనున్నాఁడవు. ఓయీ మాయబ్రాహ్మణుఁడా!

ఉ॥ ఈ తలతిక్కమాటలకు । నెంతయు లొంగను నీదు తాత ము
త్తాతలనమ్మి యిచ్చినను । ద్రవ్యముచాలదు, పొమ్ముపొమ్ము ధా

తీర్థలమందు నెందఱేటు । తియ్యనిమాటల మోసపోయిరో
యెంతటి సిగ్గులందిరో గ్ర । హింపఁగ శక్యమె వేదపారుఁడా॥

(అంత నిరువురు బ్రాహ్మణులు ప్రవేశము.)

రామా—ఓయీ? మల్లయ్యశాస్త్రి! విన్నావటోయీ! వీరి సంభాషణము. గోచిపెట్టుకొనుటకేనియుఁ బనికిరాని యావస్త్రంబును నమ్మి వేలకొలఁది ద్రవ్యము లాగికొనవలెననియాబాలుఁడును, రెండు గుడ్డిగవ్వలతో సంతృప్తిపరచి పంపవలయునని యీ బ్రాహ్మణుఁడును, వాదములాడుచున్నారు. ఇదియంతయు జూడఁగా.

గీ॥ అంధుఁడును జెవిటివాఁడు నా । ట్యంబుఁజూచి
సత్లావృద్ధుఁడు బాలుఁడు । నాజసలిపి
నటుల లంజయుఁ బతివ్రత । యాత్రికరగె
నటులగాఁ దోచెడిని మిత్ర । మా! గిసంగి॥

మల్లయ్య—అట్లయినచో వీరిరువురితగవునకు మనము న్యాయము చెప్పిపంపిత్తుమా?

రామా—ఇప్పుడు వారి సంభాషణలో మన వాక్యంబులు చెవుల కెక్కునా ?

మల్లయ్య—వినెనాసరియె; వినకున్న వారికర్మము. అంతమాత్రముచే నష్టమేమి? ఓ వెఱ్ఱివాండ్రా! ఏల వృథావాగ్వాద మొనర్చుకొందురు ? వినుండు. మీసంభాషణ మాలించిన కొలఁదియు మాకు నవ్వు వచ్చుచున్నది.

ఓ కబీరు!

గీ. గోచికేనియుఁ గొఱగాని । గుడ్డనొకటిఁ
బట్టుకొనివచ్చి గుడ్డిగ । వ్వలనొసంగఁ

జాలనని యీసడించుచు వే । బాలకుండు
గింతకుందగు బొంతయదా । గాదనుమాడు.

కాబట్టి యూరకె పోట్లాడి పరిహాసంబులకుఁ బాలుగాక, యిచ్చినదా
నితోఁ దృప్తిపడి యింటికిఁ బొమ్ము.

బ్రాహ్మ:—ఓరీ ! మూర్ఖుఁడా ! ఏల చెడగొట్టుకొనియెదవు? నాగివ్వల
మహిమంబుఁ దెలిపినను దెలిసికొనకున్నావు. ఇప్పుడీలాభసా
ధనమును బోఁగొట్టుకొంటివా ? ముందు రానున్న లాభము
లనేకంబులు చెడిపోవును. పిదప పశ్చాత్తాపపడిన లాభములే
దు. నామాటవినుము. ఎవ్వరు తగవు దీర్చినను నీకిష్టకరమైనన్ని
నెక్కుడు వెలనొసంగుమని చెప్పెడివారు లేరు.

కబీ—నాపీతాంబర ప్రభావముఁ దెలియక నోటికి వచ్చినట్లు మా
టాడుచున్నావు. హరిహరాదులు కలకరించిరైనను నావస్త్రంబు
నకుఁ దగు విలువ నిచ్చెదనుక నేను వదలఁజాలను. నీవస్త్రం
బుకై నంతేదురాశయేల ?

బ్రాహ్మ—ఓయిపిచ్చివాఁడా! ఆవస్త్రముఁబుచ్చుకొని యేల సగాలదిరి
గెదవు ? నాగివ్వలవలన నీకపరిమితలాభమున్నది. చెడగొట్టు
కొనకుము. నామాట వింటివా?

గీ. అలుకచేలుఁడు భక్తితో । హరికి నటుకు
లొసఁగి సిరిసంపదలనంది । యుండలేఁడె ?
యటులనే గివ్వలను గొని । యంబరం బొ
సంగితివయేని నీకున్నై । శ్వర్యమబ్బు.

కబీ—అయ్యా ! ఈకల్ల బొల్లిమాటలతో నేమిప్రయోజనము? మీ
పలుకులేమియు నా చెవుల కెక్కుటలేదు. కాబట్టి వృథా కాల
యాపన మొనర్పక నీదారిని నీవుపొమ్ము. నీకుఁ బదివేలవం
దనములు.

బ్రాహ్మ—అయ్యా! ఇదియంతయు నెందులకు? నీవలువకుఁ దగిన వెల నొసంగు ధనము నాకడలేదు. నీవు దానమూర్తివని పలుసారు లువినియుండుటచే నింతదూరము వచ్చితి.

మరియు.

క. గోపాల బృందావనమున
శ్రీకరుని మహోత్సవంబు । జేయుదురఁట నే
నాకమనీయునకిది యిడి
జోకొందము ముక్తి యందుచుఁ । జెందితి వాంఛన్॥

కావున దీనుఁడనగు నామొఱవిని యీ వలువలో నర్ధభాగము నాకొసంగుము.

కబీ—విప్రోత్తమా! తా మొసఁగునది సత్కార్యమేయైనను నన్ను సంతుష్టుఁ జేయఁగుటచే మీవాంఛ నెఱవేర్పఁజాలనైతి. క్షమింపుఁడు.

సీ. ఇప్పుడీవస్త్రము చినిఁగి । యుంచి దీని
పిలువ మాతల్లికిడనేని । గలుగు ఫలము
చావుదెబ్బలు చీవాట్లు । చాలయుండుఁ
గాన నన్ను క్షమింపుఁడీ । కరుణఁజూపి॥

బ్రాహ్మ—ఓయీ! బాలకా!

సీ. మేకలఁడిగితినా? లేక । మాడలడిగి
నానె? భూదానమిమ్మంటినే । నా? దయార్ద్ర
చిత్తుఁడవటంచు వినుట నీ । చిన్నగుడ్డ
నడిగితినిగాన దీనికే । లా? భయంబు.

కబీ—అయ్యా! మీకోర్కె స్వల్పమైనదైనను పెద్దల వాక్యంబుల కన్యథా ప్రవర్తించుటకు నామనం బంగీకరింపకున్నయది గదా?

బ్రాహ్మ—ఓయీ! కుమారా! నీవు బాలుఁడవగుటచే భీతిల్లుచున్నావఁ

డవు గాని నేనొక పరమార్థముఁ దెల్పెదను వినుము. నీ రూప రేఖావిలాసంబులఁబట్టి చూడ నీవసాధారణప్రజ్ఞఁగలవాఁడవు గాఁదోచుచున్నాఁడవు. కొలఁది దినములలో వారణాసీక్షేత్రం బున నీవు త్యాగధ్వజము నెలకొల్పఁ గలవు. బాలకా! మఱియొ క విషయము. దీనిని పరమగోప్యముగానుంచుకొనుఁడు.

చ. తనయులు బందుగుల్ హితులుఁ । దల్లియుదండ్రియువెంట రారుచ
చ్చినపుడు వెంటవచ్చునది । చూడగధర్మమదొక్కటే సుమీ
గనుకను ధర్మమార్గమనఁ । గా నదియేమొ యెఱింగిదానినె
మ్మనమున వీడఁబోకుము కు । మార! సదాజరియింపుమూరతిన్

అఖిల ధర్మమార్గప్రవర్తకుండవైతివా క్రమముగా.

గీ. ధర్మమునుఖించినట్టి ప । దార్థమనని
యింకొకటిలేదటంచు గ్ర । హించఁగలవు.

అందునను.

పాత్రాపాత్రత నెఱింగి । బాలకా! యొ
నర్పగానలె సుమ్ము దా । నమ్ము జగతి.

నే నేరహస్యమును నీకుఁ జెక నుపదేశించుటలేదు. నన్ను నీవు సామాన్యమానవునిఁగాఁ దలంచి యిట్టులాడితివిగాని సకలవిద్యాపారం గతుఁడనై సమస్తధర్మంబుల నెఱింగిన వృద్ధబ్రాహ్మణుఁడ నగుటచేనీస్థితి గతులన్నియుఁ జక్కఁగా నెఱింగి వివేకుఁడవనియు, నీతిగలవాఁడవనియు నింతదనుక బోధించితిని. కావుననామాటవిని భగవత్కైంకర్యమునకని యు, నాస్వోపయోగమునకుఁ గాదనియుఁదలంచి నీమనంబునఁగలసంది యంబులనెల్లవీడి నాకాగుడ్డనొసంగుము. నీకు భయముతో నిమిత్తము లేదు. ముందుముందు నావలననీకు మహోపకారములు చాలజరుగఁ

గలవు. కాశీపురంబున నీవు త్యాగధ్వజమును నిల్పునాఁడు నీవలన నే ననేక బహుమానము లందవలసియున్నది సుమా! వినుము. వినుము. నా వాక్యములు యథార్థములుసుమా?

సఖీ — తెల్లఁబోయి మాటాడక యూఱకుండును.

బ్రాహ్మ — బాలకా! ఏమి యోచించుచున్నావు? నాకేలువనొసంగి సకల్ నీకీర్తి యాచంద్రతారార్కముగ నిలుపుము. నాయల్ప కోరికె నెఱవేర్పకుండుట నీకుఁజాల చిన్నతనముసుమా! కుమారా? ఏది; మొగమునెత్తి నావంక నొక్కసారి చేతిపారిచూడుము?

మ. తమధర్మంబు లెఱుంగ నేరకయె ని। ద్రాహారముల్ బాసి ద్రి
వ్యమె ప్రాణమ్మని నమ్మికొంచు సతతమ్ముల్ । పాపాత్ములై పోయిలో
భమునన్ మగ్గినవారలెందఱు వృథా । బాధల్ పడన్ జొచ్చిరో
యనుకోపాన నెఱుంగవే? యటులనే । లాసందరింపన్ వలెన్॥

ఓయీ సత్యవాఁడా! ధర్మమార్గానుష్ఠానపరులై తొల్లి యెందఱు విఖ్యాతిఁగాంచిరో యెఱుంగుదువా? చూడుము. లోకంబులనెల్ల నొక్కపెట్టున భస్మముఁజేయఁదొడంగిన హాలాహలంబును దేవతలమొఱ విని పరమేశ్వరుం డద్దానిఁద్రావి తనధర్మపటుత్వంబుఁ జూపెను. పార్థుని బాహుబలసంపన్నతకచ్చెరువంది తనప్రాణపదమ్ముగఁ గాపాడుకొనుచుండిన పాశుపతాస్త్రంబు నొసంగి ధర్మంబు నిలిపెను. విష్ణుదేవుండా కుచేలుని పిడికెడటుకులగ్రహించి సమస్తైశ్వర్యంబుల గట్టిపెట్టెను. ఇటులనే దమయిక్కట్టులను లెక్కపెట్టని ధర్మశీలురఁ బరీక్షించి హరిహరులు వారినిఁగాపాడలేదా? అటులనే భవదీయ కరుణాకటాక్షంబునకుగూడ భగవంతుం డచ్చెరువంది నిన్నుఁగరుణించఁగలఁడు. కానలేనిపోని భయంబులఁ బెట్టుకొనక నాకుడ్డ నొసంగుము.

కబీ—(తనలో) ఓహో యేమి వీని యుపన్యాసము ? ఈతం డొక యపూర్వమహిమాన్వితుండువలెఁ దోఁచుచున్నాఁడు. ధర్మమునసనే మోచక్కఁగాబోధ జేసినాఁడు ఈతనిసుబోధామృత సేచనంబున బరమలోభులైనను తమకష్టంబుల లక్ష్యపెట్టని త్యాగశీలురగుట నిక్కమము. నిజమారయ ధర్మముకుమించినవస్తువు మఱియొంకుగాన రాకున్నది. అతిథిఅభ్యాగతులను, వస్త్రహీనులను వికలాంగులను, నాదరించుటయే మానవధర్మము "శ్రేయాంసి బహువిఘ్నాని" యనునట్లు సత్కార్యములొనర్చుపట్ల నాటంకము లనేకములు వాటిల్లుట సహజంబే యయ్యు వానిని సఱకుఁ గొనక తమ ధర్మంబుల నెఱవేర్చు వారెవ్వరైనను ధన్యాత్ములై ముక్తికన్యను వరించుట సత్యము. దానధర్మపరోపకారాది సద్గుణంబులు లేనివాని కెన్నిసంపదలున్నను నిష్ప్రయోజనములు, నిరర్థకములు, కాన.

గీ॥ తల్లి దూరినఁ గొట్టిన । దరికిఁ జేర
నీయకుండిన లక్ష్యంబుఁ । జేయఁబోను
మోక్షసామ్రాజ్యమును జేరు । మూలమార్గ
బోధకున కిప్పుడీ గుడ్డ । ముక్కనిత్తు॥

(ప్రకాశము) దేవా! విప్రోత్తమా! ఇప్పటికిఁగదా! మీమహిమంబెఱు నేగితి. కృతార్థుఁడనైతిని. నేఁడెంత సుదినంబు! మహానుభావా! నేనింక భవదీయ బోధనానుగుణ్యంబుగ ననుసరించి యుత్తమ ధర్మపథంబుకుఁ జేరువాఁడ, పసిప్రాయుఁడనై యజ్ఞానవశంబున నాడిన నాపలుకుల కలుకఁ జెందక మహాత్మా! తమరు కోరిన రీతి యీగుడ్డముక్కను గ్రహింపుఁడు.

"అల్లాహో. బిస్మిల్లా" (అని యివ్వబోవును)

బ్రా—(కోపముతో) ఓరీ దురాత్ముఁడా ? ఎంత మోసపోయితినిరా?

వేదబాహ్యమైన దుర్వచనముఁ బ్రయోగించి నన్ను పరిశుద్ధపఱచితివఁటరా? ఓరీ కపటశీలా! ఇంతఁడనుక నీ వృత్తమకుల సంజాతుఁడవని విశ్వసించితిఁగదరా? పాపీ! నీనుదుట నూర్ధ్వపుండ్రమున్నదని నమ్మి యీపాడుగుడ్డపీలికను వాంఛించితిఁగదరా? దుష్టకులాధముఁడవని యెఱుంగక పాడుమొగమువాఁడవని తెలిసికొనలేక భ్రమించి నన్ను నేనెయెఱుంగనేరక నేఁడు నినలన మోసపోయితిఁగదరా? ఆహా? నన్ను నిష్కారణముగ మైలపరచితివి. ఉదయంబునలేచి యెవ్వరిపాడుమొగంబుఁ జూచితినో నాకీఘోరపాతకము నీమూలమునసంభవించె. నీగుడ్డ కాలిపోను. ఇదియెవ్వరికిఁగావలయును, నీమొగమున వేసికొని తగులఁబెట్టుకొమ్ము.

కబీ—దేవా? తామకారణముగ నిట్లుగ్రహచిత్తులయ్యెద రేల? తమరు వాంఛించిన నీవస్త్రశకలమును తమకొసంగియు మఱల విత్తాపహారమునకుఁ బాల్పడుదునని దలంచితిరా? మహాత్మా! నన్నుఁ గరుణించి దీని గ్రహించవేఁడెద.

శ్లో॥ ఇంద్రంద్ర్యక్షు, మమంథపూర్వముదధిం, పంచాననం పద్మజం
సింధుంస్వాదుజలం, సితంశివగళం, లక్ష్మీ పతేః పింగళం
శైలాన్స్వపక్షధరాన్ స్త్రీ యోనపితథా, కామంచసద్విగ్రహం
సర్వంవేద్మి, నవేద్మ్యహంరఘుపతే, దత్తాపునర్హారిణం॥

అని వచియించిన పెద్దల వాక్యంబుల నిరర్థక పరతునా? మహాత్మా!

బ్రా—ఛీ॥ ఛీ॥ పాతకుఁడా! మఱలనాసంగతి నెత్తకుము. ఊరక చెడిపోఁగలవు. నిన్నుఁజూచిన పంచమహాపాతకములు సంభవించగలవు: ఇప్పుడు నీవు తాకుటచేఁగలిగిన పాతకంబునకుఁ బ్రా

యశ్చిత్తముఁగూడఁ జేసికొనవలసివచ్చినది. మహాపాపీ! అసల నుంబొమ్ము!

కబీ—భూసురోత్తమా! తమకది భావ్యముగాదు. నేను మిమ్ము మైలపఱిచితి నను కారణముచేఁ బ్రాయశ్చిత్త మొనర్చుకొనఁబోవుచున్నారుగదా? దీనినిగూడ గ్రహించి యేకముగ బ్రాయశ్చిత్త మొనర్చుకొందురని వేఁడెద. మదీయాపరాధములఁ క్షమించుఁడు

ఉ. దాసునితప్పులన్నియును । దండముతో సరియందురుగాదె తా
మీసువహించి వస్త్రము గ్రహింపక యుండుటపాడిగాదు నా
దోసములన్ క్షమించి దయ । తోఁ గృతార్థుని జేయుమయ్యయో
భూసురవంద్య! నీచరణ । పూజలొనర్తు సతంబు నాత్మలో॥

బ్రా—ఓయీ! నీవరుసఁజూడఁగా మోటబండవానివలె నున్నావు. పట్టినపట్టువిడకున్నావు. నాయభిమతానుసారముగఁ బ్రవర్తింతువయేని నేనీవస్త్రంబును గైకొందును. లేకున్నచో నాకవసరములేదు.

కబీ—దేవా! చిత్తమాలాగుననె నడచుకొనియెదను, దయచేసి సెలవిండు.

బ్రా—ఓరీ! బాలకా! నేఁజెప్పఁబోవునది సావధానచిత్తంబున నాలింపుము?

సీ. ముఖమునందూర్ధ్వపుండ్రమో । భూతియో ధ
రింపవలయును లేకనీ । రిత్తమోము
నాస్తికులటంచుఁ దెల్పుఁగా । నన్గుమార!
దానినేమరకయ్యప్పు । దంతరమున.

గీ. రిత్తమోమున నున్నవా । రికీసతంబు
తత్వశూన్యతయేగల్గు । తథ్యమిద్ది

యూర్ధ్వప్రపంచప్రింబు ముఖమున । నుంచసదియె
దేవునిపదారవింద మగు । దెలియుసుమ్మ.

అంటియుఁగాక,

శా. ఓరీబాలక ! నీవొసంగినది యే । దుష్టస్వప్నసంబంధము నీ
తారామార్పణమంచు నీయనలె మో । జంబబ్బు నద్దాన సం
సారాంభోనిధి దాట నావయగు న । త్పాదతనూవాంఛనీ
హీరాహాస్యమునకు బ్రిమత్తుఁడవునై । యెల్లప్పుడున్ మెల్గుమా॥

మఱియు నింకొకి పరమార్థము. (అని చెవిలో నేమియోచెప్పు) చెనింపఁబోయెదను. నాహితంబులన్నియు నేమరిక పఠింపుము తదను గుణ్యముగ మెలఁగు చుండుము.

కబీ—చిత్తము దేవా ! వందనములు.

(బ్రాహ్మణుఁడు నిష్క్రమించును.)

కబీ—అహా! ఏమీతని సామర్థ్యము? సగుణనిర్గుణములలో నిర్గుణమే ప్రధానమని బలువు ఘోషించుటయేగాక వేద ప్రామాణికమైయుండ నీతఁడు సగుణమె ప్రధానమని సహేతుకముగా నిరూపించుచు శ్రీవిష్ణ్వవతారములలో రామావతారము మిగుల గౌరవమైనదని తన్మహిమంబు నెఱింగించి యున్నాఁడు. కాని యీవిషయమునుగూర్చి యెంత తెలిచినను స్వయంకృషి వలన సాధ్యముకాకున్నది. కాన నేమహానీయుని పాదములనైనఁ బట్టి శుశ్రూష యొనర్చి యింకను దెలుపఁదగినయంశములనెల్లఁ జర్చించి తన్మూలమున ముక్తిమార్గమును గనుఁగొని కృతార్థుఁడ నయ్యెదఁగాక.

# భక్తకబీర్.

## ద్వితీయాంకము.

కబీ—(ప్రవేశించి.)

కీర్తన.

నాదనామక్రియ రాగము-తాళం, రూపకం.

నీమహిమము నెఱుఁగనేరని యీమూఢాత్మునిపయినేఁడు
రామా దయఁజూపెదో పరంధామ రవికులసోమా॥ నీ॥

1. ఈవిధాన ఫకీరువేసము । దేవా నీవని తెలియక
వేవిధముల దూలనాడితి । వేదవేద్య క్షమింపుమయ్యా॥ నీ॥

3. అలవిరించికి శివునకేనియు । నలవిగాని నీదగుమా
యలనేనెటు తెలియనేరుతు । జలధర శ్యామా! రామా॥ నీ॥

దేవా ? సంసార సాగరోత్తారకంబగు భవదీయ నామపఠనంబొ నర్చుకొనుచుఁ దదన్యంబేనియు వాంఛింపక నిహలోకవాంఛలన్నియు ననిత్యంబులని విశ్వసించి భవదీయ కరుణాకటాక్ష వీక్షణంబున కెదురు

మానుచున్న నన్నిన్నివిధంబులఁ బరిశోధించుట భవద్విలాసంబుగాని సన్యమే మహాత్మా! పదునాలుగు జగంబులయందును కాలుపత్తెము బూనుచుయెందుఁజూచిన నీవయై వెలుఁగొందునీమాయలు వస్తునాశేషము లై నేత్రానందకరములై యొప్పియుండ నెట్టియుత్కృష్టులు వానిలోనఁ వానిని సుందరమని లక్షింతురేమి? దయామయా! పరాత్పరా!

గీ. తల్లికొట్టిన దెబ్బల । దాఁపటమును
బాధయందైన మీరాతే । బడసి నాదు
జననిమనము భవన్నామ । స్మరణమునను
దీర్చి నన్నిమ్ముగా భజింతు హృ । త్సీమ సతము.

తారకనామంబవు. బుధజనరంజనుండవు. దుర్జనభంజనుండవు. సద్గుణ పూర్ణమూర్తివి, దేవతాసార్వభౌముండవు. నన్నిట్లు త్రాగుని జేయుటకన్న పరిశోధనంబులుగావలయునే? బుద్ధని పరిధానముగా నెంచుకొని నీచరణారవిందములు భజించుటయే జన్మసాఫల్యంబని స్పష్టపరచుకొని హృద్గోళకంబున భవదీయదివ్యమంగళాకారంబును ధరించుకొని చరియించుచున్న నన్ను నాసారియమునుఁజూచి పరిహాసము చేసితివా! సరసిజహస్తా! సీతాకాంతా! నే. నీదాసుండను.

గీ. పిచ్చివేసముతోడ గా । వించి చిత్త
శుద్ధికై సగుణమార్గంబు । జూపినావు
అంత ఘోరమగు జరదెంచి । యాకనిర్గు
ణత్వమే యోగ్యమని దెల్పి । నావునయము.

సగుణ నిర్గుణతత్త్వ భేదరహస్యంబుల నాకుఁ దెలుపఁగోరితిగదా! యింత శ్రమపడుచున్నావు. తండ్రీ! నాకొఱకై నీకిన్నికష్టము లెందులకు? ఓ తత్త్వరహస్యబోధకా! అఖిలాండకోటి బ్రహ్మాండనాయ

కడనైన నీకు నేను దానపూర్వకముగ రెండుమూటులు రెం
డుగుడ్డముక్కలనొసంగుటయా? ఆహా? ఏమి నాసమర్థత! ఏమి
నా తెలివి తేటలు? సగుణ నిర్గుణ తత్త్వనిరూపణవాద ప్రతివాద
ములకొఱకు మఱియశక్తిని బరీక్షించుకొఱకు వివిధరూపము
లం దాల్చినపుడు మొట్టమొదట నజ్ఞానుండనై నీమహిమంబుఁ
దెలిసికొనలేకపోయినను ఫకీరు రూపంబును దాల్చి వచ్చినప్పు
డును మాన పడియుండగూడ నీమాయావిలాసంబును గుర్తిం
చనైతిని. ఓజీవన్ముక్తిప్రదాయకా!

గీ. పామరత్వంబుచేత నా । పలికినట్టి
పలుకులెల్ల క్షమించుచు । భవ్యనామ
పఠనమును నెమ్మనంబునఁ । బాయకుండ
జూడుమయ్య జగన్నాటక । సూత్రధారి.

మఱియు నో దేవా! నీయవ్యాజప్రేమ మసాధారణమనుమాట లిప్పటికి
సదా సార్థకమైనవి.

సీ. బాల్యదశయందు భూషణాం । బరములెల్లఁ
బంచిపెట్టితటంచు కో । పమువహించి
నట్టి నాతండ్రిగారిని । యట్టిమార్గ
భక్తునింగఁ జేసినావు దే । వా! అనంత.

తదుపరి, విక్రయముచేసి పైకముఁ దెమ్మని చేతికిచ్చి పంపినపీతాంబర
మును బ్రాహ్మణ ఫకీరువేషములతో నన్ను వేడి లాగికొని
నాతల్లిచే నన్నుఁగొట్టించి నేను మూర్ఛాగతుఁడనగునంతటి
స్థితిలోనుండ నాబాధయంతయు నీవ వహించి నానిర్దోషిత్వము
ను చాటి నాతల్లినిగూడ నీచరణదాసిగా నొనర్చితివి. కాని

నీగాథాసంపన్నయుం! స్వశక్తిని నీమహిమను దెలుపఁగల
నన్నాఁడె మహానుభావా?

గీ. జ్ఞానములేనట్టి కూపంబు । నలె విరక్తి
లేని యోగంబువోలెను । దానమొంటి
యేని జేయనికరము వలె । దాన ధర్మ
లేని బ్రాహ్మణు నీ యొజ్జ । లేని యోగ
నిర్గుణుఁగ నేమి నయ్యయో । నిర్మలుఁడ.

దామోదరా! గురూపదేశము లేని జన్మము నిరర్థకంబని పెద్దలు వక్కాణింతురే! జన్మసార్థక్యమునకు మార్గముఁ జూపి నన్ను గృతకృత్యుఁ జేయరాదా కంజనేత్రా! అజ్ఞాన తిమిరమును బారఁ బంపఁగలుగు దేవదృష్టి సుజ్ఞానబీజమును నాకొసఁగ లవలేశమును గోరఁదగ్గము. నీనామపఠనంబును నేనుజేను. నీపాదసేవను మానను. నీదివ్యపవిత్రదర్శనంబును మఱువఁజాలను. దుర్జనములను, దుర్గుణగుణములను, దుర్జనత్వములను మనస్సున జేరనీయను. ధనధాన్యసంపత్తు లపేక్షింపను. పరోపకార దానధర్మనియమంబుల విసర్జింపను సదా సాధుజన పోషకుఁడనై, సదాచారానువంబునను ఉన్నై, సత్యమార్గ ప్రవర్తకుఁడనై, శమదమాది సద్గుణములతో విరాజిల్లుచు భగవద్భక్తిమార్గాతిశయంబునకు గురియయ్యెద రామా! జగదభిరామా! రవికులాబ్ధిసోమా! నిర్మలయశోధామా! సకల సద్గుణ పరంధామా! నీలమేఘశ్యామా! రణరంగభీమా! నీనామమంత్ర పఠనంబెంతయో మహిమంబు గలదని గుట చేతనేగదా? నీదాసానుదాసుఁడు.

శ్లో॥ జగతీవిశద మంత్రం । జననీపాపహరమంత్రం
విబుధమంత్రం । విశ్వవిఖ్యాతమంత్రం

దశరథసుతమంత్రం । ద్విజసంహారమంత్రం
రఘుపతి నిజమంత్రం । రామ రామేతిమంత్రం.

అని పఠింపు చుందురు. ఓహో. ఏమి మీాజన్మము.

శ్లో॥ జననీ జానకీ సాక్షాత్ జనకో రఘునందనః
లక్ష్మణో మిత్రమస్మాకం సోదరాః భరతాదయః।
జనకో రామచంద్రో మే జననీ జనకాత్మజా
హనుమన్మిత్రముఖ్యాస్సర్వే హరయో మమ బాంధవాః॥

వినుము సఖీసముచి) ఓహో దుష్టసంధాయకా? ఏమనుచున్నావు. వారణాసీ క్షేత్రంబునందలి విద్వాంసులలోన మిన్నయై సమస్త శాస్త్రంబుల నెఱింగినవాఁడై సర్వసంగపరిత్యాగియై విలసిల్లు రామానందులవారికి శిష్యుఁడవు గమ్మనుచుంటివా? దేవా! ధన్యోస్మి! ధన్యోస్మి. నేనిప్పుడేపోయి యమ్మహనీయుని పాదపద్మములకు బట్టి శుశ్రూషనొనర్చి యాతని కృపాపాత్రుండనై మనస్సంబునందలి సంశయంబులన్నియు నివృత్తిచేసికొని జీవన్ముక్తి సాధనంబుల నరయుదుఁగాక.

శ్లో॥ కౌసల్యాలసదాలవాల జనితః సీతాలతాలింగితః
సిక్తః పఙ్క్తిరథేన సోదరమహాశాఖాభిరభ్యున్నతః
రక్షస్తీక్ష్ణనిదాఘపాటన పటుచ్ఛాయాభిరానందయ
న్నస్మద్వాంఛితసత్ఫలాని ఫలతు శ్రీరామకల్పద్రుమః॥

(నిష్క్రమించును.)

## ద్వితీయరంగము.

[ ప్రవేశము కబీరు రామానందులు శిష్యుండును. ]

రామా—ఓరీ! హీనకులసంజాతా! వృథాలాపములాడుటవలన నేమి ప్రయోజనము.

కబీ—దేవా! మృషాలాపములాడితినా?

శిష్యు—గురువర్యా! ఈహీనుండు నిజముగాం గామవస్త్ర ధారియై మంత్రోపదేశము బొందితిననియు, మిమ్ములను విచారించిన నిజానిజములు దెలియగలవనియు నాతో వచియించుటచేతనే నేను యొద్దకుం దెచ్చి మాసందేహనివృత్తి జేసికొనం దలంచితిని. మాకుం దీని రూపరేఖావిలాసంబులను.

గీ. రామ నామంబు ద్రిక్త తా । వళమొసంగ
మెడను దగిలించి మాల ద్రి । ప్పెడిని యిట్టి
భక్తులను వెక్కిరింప నీ । పాతకుండు
తగునె వీనిక యిట్టి కృ । త్యంబు దేవ.

రామా—ఓరీ! పరమదుర్మార్గుండా? ఏమిరా! ప్రేలినావంట. ద్రోహీ! నీకీ వేసమేమిరా? నీకులమేమి? వేదబాహ్యంబగు నీచకులంబున జన్మించినందులకుం గులగుణములను జూపించుచుంటివిరా? పశుమాంసభక్షకులగు మీకు దైవారాధనము గూడ యలవడునా? ఎంత విపరీతచెయ్దములకుం బాల్పడుచుంటివిరా! అరేదుర్మార్గా! నీముఖము పరికించుచున్నకొలందియు నామనంబు భగ్గు భగ్గుమని మండుచున్నది. అనృతములాడిన పాతకమేగాక యధికారములేని యీకపటవేసంబునుబూని జగదీశ్వరుని మోసమొనర్చుచున్న నీకు రౌరవాది ఘోరనారకంబు సిద్ధించక పుణ్యగతులు గలుగునురా కలుషాత్ముండా! యీపావుకోడే నీకుం దీనికందగిన ప్రాయశ్చిత్త మొనర్చునుగాక (అని విసరగాం గబీరునకు రక్తము నుదుటనుండి స్రవించును.)

కబీ—(ధైర్యముతో) దేవా! నాకు బావుకోడుదెబ్బ యూరకదగులలేదు. నాజన్మసార్థకమై నేంటిదినము పవిత్రవంతమైనదగుటచేత

నే యిట్టుల సంభవించినది. నాశనబంధంబులెల్ల పటాపంచలై
నవి. ఇట్టియోగ్యత మఱియొకరికి సంప్రాప్తమైనదా? కరుణామ
యా! తాపత్రయాభీలంబునఁబడి కుమిలిపోవువారి నాదరించు
టకు, అరిషడ్వర్గంబులు వర్జింపలేనివారిని సముద్ధరించుటకు,
సంసారసాగరంబునఁబడి మునింగిపోవువారిని రక్షించుటకు, నవ
తరించిన శ్రీవిష్ణ్వంశసంభూతుఁడవు, పరమపావనులైనను, దీనద
యాళులైనను, జగదాధారులైనను, మహనీయులైనను తా
మే. అనంతములై, అసంఖ్యాకములై, వర్ణనాతీతములై విరాజిల్లు
మీజగత్కల్యాణ గుణంబుల వర్ణింప నెవటికితరము? ఓహో
దేవా! ధన్యుఁడను. ధన్యుఁడను. మహానుభావా! భవదీయ
పాదుకోదక తాడనము నాకు సంతసంబు గలిగించినది. కాని
బాధయే పుట్టదయ్యె. నాఁడు రహస్యముగ నేను రామమంత్ర
ము గ్రహించినది మీకు కాదనుచున్నను యిప్పుడు ప్రత్యక్షో
పదేశమని విశదపఱచుటకై యీబహుమానము నాకు
లభించినది.

రామా—(తనలో) ఆహా! యీ బాలుని మనోధైర్యమెంతని కొని
యాడవచ్చును. (ప్రకాశముగా) ఓరీ దొంగబాలుఁడా, నేను
నీకెప్పుడు తారకమంత్రోపదేశ మొనర్చితినో యబద్ధమాడక
తెల్పుము.

కబీ—ఆర్యా! అసత్యమాడవలసిన యవసరమేల? దేవా! వినుండు.
నేఁటి ప్రాతఃకాలమునఁ దాము మణికర్ణికాఘట్టమునకువచ్చి
గంగానది యందాప్లవమొనర్ప నుద్యుక్తులై సోపానముల దిగు
చుండ మీపాదంబులు నాశిరంబునకుఁ దగులగా రామరామ
యంచు నా తారకమంత్రంబును బఠించితిరిగదా! మహాత్మా!
తమపాదంబులు నాశిరంబున నుండఁగనే యిట్టిపవిత్రమగు జపం

బును పఠించుటయే నాకుపదేశమై నాకలుషపంకంబులణంగి నా భవబంధములు సడలిపోయి నాజన్మతరించి ధన్యతఁ జెందెద. ఇంకెన్ని వేలుపదేశమేమి కావలయును. శరణాగతవత్సలా! ఈవిషయ మిప్పుడే మఱచితిరా? ఆధ్యాత్మిక తత్త్వవిద్యానిధులరై, శమదమాది సద్గుణాగరిష్ఠులరై, నిష్కల్మషులరై, నిరవద్యులరై, నిరంజనులరై, దుష్టశిక్షణ శిష్టరక్షకులుగ నవతరించిన పురాణపురుషుల రే. తామిట్లు సర్వమెఱింగియుండియు నామనంబును బరీక్షించుట యుక్తంబగునే? భవదీయకృపకుఁ బాత్రుండనైన నన్నిక పవిత్రమగు రామనామతారక మంత్రరహస్యమును మీవలన గ్రహించినవాఁడనై యుండుటను బట్టియేగదా! నేను కష్టములు నిందలను నిలువఁబడితిని. ఈనవవిధములనిలువ నుసంశయములఁ దమ చరణకమలముల గొల్చుకొనుచు తారకమంత్ర పఠనంబొనర్చుకొనుచు కాలంబు గడపికొనియెద గానినాకిట్టి మహోపకార మొనర్చిన తమఋణం బెట్టుల దీర్చుకొందును స్వామీ.

రామా—ఓయీ బాలకా! ఎంతటి తెంపరితనమును గన్పించితివి! ఆస్థలంబు నెఱింగి యీ యుపదేశంబును బొందుట కెంతకాలమునుండి యీపన్నుగడ బన్నుచుంటివోగదా? ఎంతగట్టివాఁడవు? ప్రియమున బాలుండవయ్యు నిట్టి మాయోపాయముల జాల నేర్చుకొంటివే. ఆహా! ఏమి నీమనోదార్ఢ్యత!

కబీ—మహానుభావా! ఇందు నాప్రజ్ఞ యేమున్నది. చూడుఁడు.

సీ. దరిలేని యంభోధి । తలవంచుకొనురీతి
నధికమించెడి మీఁద । యూరసంబు
భూదేవి దాపెడ । మోముపెట్టుక సిగ్గుఁ
జెందఁజేయు క్షమావి । శేషమహిమ

కని పెంచి ముద్దాడు । జనని సూడ్కనుజాల
దనిపించునట్టి ప్రే । మాతిశయము
మీరంగ దైవ ప్రజా । నీకంబు నేలుచు
నుండు మాకిపుడు వె । ట్టుండు దేవ
జన్మమిలఁ గాంచి సందుకు । సార్థకముగ
పిదియ దేదో యొకుంగ । విశ్వకార
ణుండు దేవుఁడు కనుంగొనలేక । బండయైన
వానిఁ జన్మంబు గాల్పనే । పరమ పురుష॥

రామా.—ఓయీ! శిష్యుఁడా! ఈలోకము చూడఁగా నసాధారణ ప్రజ్ఞ గలవాఁడుగఁ దోచుచున్నాఁడు. కావున వీనిమీఁదనుపాధ్యాయుఁడుగా నొనర్చుకొని హితునిఁగాఁ జేసికొనుము?

శిష్యు.—దేవా?

గీ. చీఁకటినిజూడఁగొండ మీఁ । కి కబీరు
దొరికి వేయుట నాపవి । తుని హరిని
స్మరణఁజేసిరిగాని యీ । శా! యతి యుప
దేశముగునొక్క వీనికి । యాశయేల.

పవిత్రవంశమగు బ్రాహ్మణాన్వయమున నుద్భవించిన మనమీ హీనకుల సంజాతుని మనకోడిపాటుగ జేర్చుకొన్నచో మన గౌరవ కీర్తులు నిలుచునా? నేఁడు మనమకార్య మొనర్చినచో మరియొక నాఁటికింకొక్క భంజాలుఁ దెగుదెంచి యిట్టులే యొనర్చిన వానినిఁగూడ మన శిష్యవర్గమునఁ జేర్చుకొందమనియేనా తమయభిప్రాయము దేవా!

గీ. సర్వమెఱింగిన తామె యిం । చంద మునను
జేయఁ బరిహాసముల పాలు । జేయకె మము
పలుకరింపుఁడె యివెవిన్న । పాటు దరికి
జేరనిత్తురె నిలుచునే । గౌరవంబు.

జన్మమునందే బ్రాహ్మణత్వమును జెందినవాఁడెంత నీతిచ్యుతుఁడై నను బ్రాహ్మణుం డేయగును. కర్మహీనుఁడైన బ్రాహ్మణేతరుఁడు బ్రాహ్మణుఁడగునా? అందునను మతాంతరుఁడగు వానికి తారకమంత్రోపదేశమేల? దొంగయై మారువేసంబుఁబూని భార్గవునియొద్ద విద్దెలగడించిన సూతకులసంభవుండగు కర్ణుండు శాపదగ్ధుఁడు కాలేదా? సకలధర్మశాస్త్రవేత్తలరగు తామే యిట్టి కార్యమునకు బూనుకొనినచో నిద్ధాత్రి యింక నిలుచునే? దేవా! తమ రెఱుంగని రహస్యంబులు లేవు. నల్లకుక్కను దెచ్చి తటాకంబున నెన్ని మాఱులుముంచికడిగినను తెల్లకుక్కయగునా? సర్వసంగపరిత్యాగులరై, బ్రాహ్మణమతోద్ధారకులై, ఆర్యోత్తంసులరైన తమకిది భావ్యంబగునా? మా మనవినింత యాలింపుఁడు. పవిత్రతమములగు మనయార్యమతంబులకు కళంక మాపాదించిన వారమగుదుము. బహుజనకంటకంబగు నిట్టియుద్దేశము విసర్జింపవేఁడుకొందుము. మీఁద మీ చిత్తము.

రామా—(కొంతతడవాలోచించి) ఓయీ! శిష్యుఁడా! మీ యిష్టానుసారమే యీతని నావలకు బంపివుత్తము. (కబీరునుజూచి) నాయనా! కబీరు! నామాటనింత యాలింపుము?

మ. పరజాతీయుఁడవయ్యు మోసగతి సో । పానంబులన్ జేరి యా
హరిమంత్రంబును నేర్చుకొంటివి సరే । యామంత్రమున్ నీవు చా
లరహస్యంబుగనుంచుకొ మ్మిటను దు । ర్లభ్యంబునిన్నుంచుటల్
నరభక్తిగ్గృహమందుఁ జేరి పతియిం । పఁగ బోలునో బాలకా.

నీవీతోవను మాత్రము రావలదుసుమీ.

కబీ—దేవా! తమయాజ్ఞానువర్తినై యట్లనే ప్రవర్తించెదను. సెలవు గైకొందును. (నిష్క్రమించును.)

రామా—ఓయీ శిష్యుఁడా! ఈబాలుండు చతుర్వేదసారంబుల గ్రహించిననేరుపరియైనట్లు గానంబడుచున్నాఁడు. అసంఖ్యాకులైనశిష్యులు నాకడ విద్యలనుబడసిరిగాని యీయల్పప్రాయంబునందు నింతకష్టపడి రామతారకమంత్రోపదేశమును బడసినవారెందును గానరాకుండిరి చూడుఁడు.

గీ. పాపపుంబను లొనరించు । వాఁడు బ్రాహ్మ
ణుండు కానేరఁడిల సద్గు । ణుండు బ్రాహ్మ
ణేతరుండైనఁగాని వి । ఖ్యాతచరితుఁ
డనఁగఁజెల్లును నీచుఁడం । చనఁగరాదు.

బ్రాహ్మణశబ్దోత్పత్తియేమి. బ్రహ్మజ్ఞానాత్తు బ్రాహ్మణః యనికదా ? కావున బ్రహ్మజ్ఞానమార్జించి ముక్తికాంతను నాసక్తితో వరించినవాఁడెవఁడో వాఁడే బ్రాహ్మణుఁడు, వానికి జాతిమతవిచక్షణలతోడం బనిలేదు. సర్వసంగపరిత్యాగు లెప్పుడును దేనికై యెదురుచూచుచుందురో యద్దానికావశ్యకమగు మార్గము రామనామతారకమంత్రోపదేశమేకదా? ఆమార్గమును గ్రహించుటకుఁగాని, యీమంత్రోపదేశానుసార వర్తులగుటకుఁగాని,గుణమును బుద్ధియు ప్రధానంబులుగాని, తదన్యమేమియు నవసరములేదు. తొలిజన్మంబున నార్జించిన యేస్వల్పలోపముచేతనో యిప్పుడు తురకగా జనించినను బుద్ధివైశద్యమును బట్టి పామరులచేఁ గీర్తింపఁబడుటకుఁ గాక పండితజనరంజకంబుగ వర్తించుచున్నవాఁడు. ఈతని దృఢసంకల్ప మెట్టిదని విచారింపఁగా ?

గీ. వివిధమతములులేవు పృ । థ్వీతలమున
లేనిపోని వివాదముల్ । బైనివైచి
కొనిమతద్వేషముల బెంచు । నందురేల

యందు మహిమముల భోగింప । నవతరించె
నని మనంబున దోఁచు నీ । కనిన గనుఁగ.

పవిత్రవంశమున నీయాఖ్యానంబున తేలిపోవు మార్గంబులఁ గల్పింపకపోవు మునివారు కుమలోఁగల యైహికపాశ్చాత్యభోగానుభవంబులు భోఁగొట్టుకొని ధరణీమాత సద్గతిఁ దెచ్చునట్టి భాగ్యాంబు మొసఁగి ఆ విశ్వేశ్వరుండే యుత్తమవాదిగారి యన్యజాతీయుని సృష్టించి యనార్యమతసాంప్రదాయముల నేర్పఁ జాలినను దానికి మంత్రోపదేశంబు జేయించి విజ్ఞానవంతునిగ జేసెను. ఈతని మూలమునఁ బ్రజలయందట్టి యభిప్రాయభేదంబు లడంగఁజేసి దేశోద్ధరణ మొనర్పఁ బూనెనేమో. ఇందులకొక చిన్న రహస్యమెఱింగించెద వినుము.

గీ. దనుజకులమందు జన్మము । గనరె గాని
పరమ భాగవతుల గారె । బలి, విభీష
ణులును ప్రహ్లాదుఁడును నిష్ఠ । నంబికాగిరి
గాలిచి ధన్యులైరి పెద్ద । గానరాదె.

భగవంతుని మాయావినోద ప్రభావమిట్టిదని వర్ణింప సామాన్యులకు మన కలవిగాదు. ఈమానవుల స్వభావ మిట్టిదియొకటేగాని.

గీ. వేషములఁజూచి భ్రాంతిలి । పిచ్చివార
లగుచు మోసకులను నమ్మ । టిందె లేమకు
బుద్ధి వినియోగపరతురే । మోగదా? వి
నయ వివేకులేమనమున । నమ్మఁబోరు.

కాఁబట్టి నేఁజెప్పున దేమనఁగా బాలకా? ఇట్టి బుద్ధిమంతు లసంఖ్యాకములై బయలువెడలి యీప్రజలకుఁగల దురభిప్రాయ ములఁ బాఱఁదోలినఁగాని బుద్ధిమంతులగై ప్రపంచమునఁ బ్రస్తుతకాల

మునందు జరుగుచున్న మాయాజాలములఁబరీక్షించి యుక్తాయుక్తముల గ్రహించినఁగాని నిజతత్వము బయలుపడనేరదు. ఈపరమార్థములను గట్టిగా మనస్సునైచుకొనుము. నేనింక భగవద్ధ్యానమొనర్చుకొందును. తదుపరి మఱికొన్ని విషయంబులఁ దెల్పెదను.

శిష్యు—చిత్తము. దేవా! దేవరవారికిఁ గావలసిన సమిధల నేరికొని వత్తుము. (యవనిక జారును.)


—♦ సుప్రసిద్ధమైన నాటకములు —♦—

| | |
|---|---|
| ప్రతాపరుద్రీయం సో॥ రా॥ (ఢిల్లీసుల్తాన్ పట్టుకషోతాన్) | 1—4 |
| అలీబాబా 40 దొంగలు అదృష్టవిజయము డిటో | 1—0 |
| తాజ్‌మహాల్ (లేక) జహానారా | 1—0 |
| గంగావతరణము అను పార్వతీగర్వభంగము | 1—0 |
| సంపూర్ణ భీష్మచరిత్ర డిటో | 1—0 |
| ఫరణికోట రెడ్డివీరసంగ్రామం | 1—0 |
| కాళిదాసు (క్రొత్తనాటకం) | 1—0 |
| సతీఅనసూయ డిటో | 1—0 |
| రసపుత్రవిజయము ఇ॥ య॥ | 1—0 |
| రాణాప్రతాప్‌సింగ్ డిటో | 1—0 |
| సంపూర్ణమహాభారతము బళ్లారి పండిత క. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు | 1—4 |
| రాధాకృష్ణలీల క౦॥ వేం॥ | 0--12 |

వలయువారు— సరస్వతి బుక్కుడిపో,
బెజవాడ, కృష్ణాజిల్లా.

# భక్తకబీర్.

## తృతీయాంకము.

ప్రవేశము ఖాజీ, కబీరులు.

ఖాజీ—రహీమునకును, రామునకును, భేదములేదనికదా పలికితివి? ఎట్లు సందర్భమగును చూతుము.

గీ. రాముఁడన రాట్సుతుండు ర । హీమనంగఁ
గోవిదుఁడవాజ్ఞానస । గోచరంబు
నాచు నాద్యంతరహితమై । యలరి నిత్య
మగు పరబ్రహ్మమంచుఁ బ । ల్కాఁడలేద.

అట్టి పరబ్రహ్మమునకును, మానవుఁడగు రామునకు భేదంబు లేదని పలుకుట.

గీ. బోధికవి సాసరాతికె । ముడినివేయు
చందముగ నున్నదయ్య యీ । సరణి వెళితి
మాటలాడిన వినువారి । మానసముల
వెఱుగాఁ దోచకున్నె యో । వెఱ్ఱివాఁడ.

కబీ—అయ్యా! ఖాజీగారూ! మీరుకడు తప్పుదలంచు చున్నారు.

నూాఁడు. రాముఁడు మానవుఁడుగాఁడు. తానెవ్వరిని పరబ్ర హ్మంబనిదలఁచుచుండిరో వానియొక్క యంశంబునఁ బ్రతిఫలించిన యావిష్ణుమూర్తి జగత్కళ్యాణ సంధాయకుండగుటచే దనసహజ ధర్మ ప్రతిష్ఠాపనలకొఱకు నొక్కొక్క యుగమందొక్కొక్క యవతారమూర్తియై జనించి,

గీ. ఘోరకర్మల కొడిగట్టి । సూరిజనుల
బాధపెట్టెడు రాక్షస । వంశనాశ
మును బొనర్చిధరాభార । మును సడంచు
చుండువానికి విధియానుచు । నుండునెప్పుడు.

అందుచే

గీ. రావణుఁడొనర్చునట్టి దు । రంతములకు
తాళఁగాలేక దేవతల్ । గోలబెట్ట
రాఘవుఁడొకండుఁబుట్టె యా । రాక్షసాధ
ముని వధించుట విధికృత । ముంబొనర్చె.

ఆ రహస్యమును గుర్తింపఁజాలని పామరులు రాముని సామాన్యమానవుఁడని తలంతురుగాని అదియునుగూడ నాపరబ్రహ్మము యొక్క యవతారమేయని గుర్తింతురుగాక.

ఖాజీ— ఔరా! గౌరవమింతేని లేని కాఫరులమతములోఁ బ్రవేశించి పరబ్రహ్మమునకును మానవునకును భేదములేదని యెంతచక్కఁగా సమర్థించుచుంటివి! ఇట్టి మృషాలాపములాడి, యేల భగవంతుని సముఖమున నుత్తరవాది నయ్యెదవు? ఈవెట్టి మొట్టిసిద్ధాంతముల విశ్వసింపక మన పూర్వమతసాంప్రదాయములనే గమనించి ప్రవర్తింపుము. ఊరక యేల చెడిపోయెదవు.

కబీ—అయ్యా! ఖాజీసాహెబ్? నిరాకారమగు పరబ్రహ్మమే ప్రధానమైన దైవమై యున్నను సత్ప్రతిఫలమగు విష్ణుమూర్తియే యీసకల ప్రపంచమునకు నిర్గుణకర్త యగుటంజేసి.

గీ. ఆదినుండియు దనుజులా । హరినెగోల్చు
చుండి దాసానుదాసులై । యుంటఁజూచి
మోర్వఁజాలక కొందఱు । పూర్వపక్ష
వాదమును జేయుచుండిరి ని । ర్భయముగాను.

అందు ముఖ్యకారకుఁ డీమధ్వుఁ డలయెత్తిన యుబ్రిహం మొద లయిన దురహంకార ప్రమత్త హృదయులేగదా? మఱియు.

గీ. తొలి విరించికి వేదచ । తుష్టయంబు
బోధనొనరించె యుపదేశ । పూర్వకముగ
విష్ణుదేవుండు సదియె యీ । విశ్వమందుఁ
బరగును ప్రమాణములుగాఁగ । భాగ్యవశత.

అట్టి సందర్భమునందు,

గీ. మొన్న మొన్న మహమ్మదుఁ । ముసలమాను
కల్పనమొనర్చి వ్రాసిన । గ్రంథమెట్లు
లవని కాధారభూతమై । యలరుసయ్య
వేదమైయుంతే మాత్రాన । వెలయునొక్కొ.

ఖాజీ—ఓరీ! అసంబద్ధప్రలాపీ! పరమపావనమూర్తియైన మహమ్మదును ధిక్కరించుచు నాతని వచనంబు లసత్యంబులని నిరూపణ జేయ మొదలుపెట్టుచున్నాఁడవు. క్షణకాల మోపికపట్టుము? నీకావరంబడఁగునట్లు చేసెదను. మహమ్మదు పయిగంబరునకు దేవదూతలు భగవదనుమతి ననుసరించి కొనివచ్చిన వచనంబులే యనృతంబు లనుచుంటివిగా? నీగుత్తి పీకించి నీనాలుకఁ గోయించి మహమ్మదీయమతంబునకు నీవలనఁ గలిగిన కళంకమును బాఱఁ దోలెదనుగాక!

కబీ—కోపమే ప్రధానముగాఁగలిగి యుక్తాయుక్త విచారణశూన్యుండవైన నీతో వాగ్వాదమును బెంచుకొనుచు నాయమూల్యమైన కాలమును వృథపుచ్చుకొను చున్నందులకు నాకు నేనే బుద్ధిచెప్పుకొనియెదనులే? మీరింక దయచేయుఁడు.

ఖాజీ—నేను క్రోధస్వభావుఁడనని యూరక వాపోవుకంటె వాదము సర్చి విష్ణుమూర్తి రాక్షససంహారణార్థము మానవజన్మమెత్తుటచే నెట్టులు ప్రయోజకుఁ డయ్యెనో తెలుపరాదా?

కబీ—ఇందుకిదియూనీకుఁ దెలిసినది? విష్ణుమూర్తి మానవుండయిన కారణంబుఁ దెల్పెద నాకర్ణింపుము. దానవనాయకుండగు రావణుండు దేవతలు మొదలైనవారివల్ల మరణంబులేకుండునట్లు ఘోరతపంబొనర్చి వరంబులఁబడసె. సృష్టికర్తయు, వరప్రదాతయును ననుసరించి వచనంబుల కన్యథావర్తించుట న్యాయంబుగాకుండ విష్ణుమూర్తి మానవరూపంబెత్తెనుగాని మఱియొండుగాదు. అద్దాపదోషంబును లేదు.

ఖాజీ—బాలకా! లోకకళ్యాణమునకుఁ గంకణము గట్టుకొనినవాఁడు సంహారణాది పాపకార్యంబులకు బూనుకొని యిట్టి వికారగుణంబులఁ జెందునా యిది కనుకనుగాఁ బోలు.

కబీ—అట్లుగాదు.

సీ. వేదములొనర్చువాని దం । డించి మనస్సు
రాజనకబోలులోక దు । రంతకులగె
డపి ధరాభారమును దీర్చు । టయె విధాయ
కంబగుట నట్లు జేసెనో । ఖాజిగారు.

ఖాజీ—సరే, విష్ణుమూర్తి త్రిమూర్త్యాత్మకుండందురుకదా? త్రిమూ

స్తులను నల్లరాళ్ళచేఁ జెక్కించి పూజించుట తెలివితక్కువ గదా ?

కబీ__కానేరదు. సర్వాంతర్యామియైన భగవంతుఁడు శిలాఫలకముల యందుఁగూడ నుండుటయేయందులకుఁగారణము. దైవసంభూతమైన రాళ్ళనుఁబూజించుట హైందవధర్మంబగుటచే నట్లొనర్చుటలో దోష మింతేనియు లేదుగాని తెలివితక్కువయని వెక్కిరించుట మాత్రము తెలివితక్కువయె. అంతియగాక దైవపూజ ద్వివిధంబు. బహిశ్చక్షువులతో వెలుపలఁబూజించుట మొదటిదియగును. అంతశ్చక్షువులతో లోపలఁగనుఁగొనుట రెండవదియగును. అందు మొదటిది.

గీ. చదువు సంధ్యలులేక నీ । శ్వరునియందు
చిత్తమునులగ్న మొనరించు । చేవలేక
సంధకారంబనెడి కూప । మందుఁ జిక్కి
దారిఁగానంగ లేనట్టి । వారికనువు.

రెండవది?

గీ. చిత్తశుద్ధిగావించి । బల్మికల్గి
సంతతధ్యాన చిత్తులై । సర్వకార
ణుండయిన యీశు భజియించు । చుండి పరమ
ముదమును వహించు వారికి । మూలమిద్ది.

ఖాజీ__మీ వేదమునం దాది పురుషుండెవ్వఁడని చెప్పఁబడినది?

కబీ__గీ. బ్రహ్మమూలాన మనువును । వానివలన
మనుజులును నుద్భవంబందె । నని వచింపఁ
బడియె వేదంబునందు దే । వా! యిదే ప్ర
మాణమని నమ్మచుందురు । మనుజులిలను॥

ఖాజీ—దాని నిదర్శనమేమి ?

కబీ—నిదర్శనమా?

గీ. మనువు సంతతి యగుటనే । మనుజులనెడు
పేరువచ్చెను వారికా । ధారభూత
మైన నీతిమనుస్మృతి । యగుటవలన
వ్యవహరింతురు మనునీతి । యనుచు జగతి
నిప్పటికిని నార్యులద్దాని । నెల్లనాఁడు॥

అంతకన్న నాధారమేమి కావలయును.

ఖాజీ—నరక మోక్షము లెట్టివియో చెప్పఁగలవా ?

కబీ— జననమందు టే నరకము.
జన్మనాశనమే మోక్షము.

ఖాజీ—చాలబాగున్నది. నీవు వచించిన దానింబట్టి నాశ మగుణించిన వారు మఱల జన్మమందెదరను సారాంశము దేలుచున్నది. పితికినపాలు మఱలఁ బొదుగులోనికి బోవుటయెందైనఁగని విని యుంటివా ? సెబాస్. సెబాస్. చాలు. చాలు. నీవాదము.

కబీ—పరమాత్మని మాయావిలాసంబులు సరిగా గుర్తింపనేరనియజ్ఞు లిట్టులనే వెఱ్ఱివాదనల ప్రకటింతురు. సంకల్ప, వికల్ప, సుషుప్తి, జనన, మరణ, దేహయోగ, దేహవియోగ, జగదుదయ, జగద్విలయాది విషయంబులఁగూర్చి మహమ్మదీయ గ్రంథమునం దెచ్చటనేని విమర్శించియున్నదా ?

ఖాజీ—మా గ్రంథమునం దేమున్నదో ఆగొడవయంతయు మీకేం దులకు ? జీవుండు మరణించినమీదట పునర్జన్మ మందుట మాశాస్త్రము విరుద్ధమని గట్టిగ చెప్పఁగలను.

కబీ—ఇప్పుడు జీవునకు పునర్జన్మ మున్నదని చెప్పుటలేదు. శరీరమునకే యున్నదని చెప్పుచున్నాఁడను. వారివారి కర్మముల ననుసరించి పంచభూతాత్మకంబగు శరీరమేర్పడునని వచించుచున్నాఁడను.

ఖాజీ—వారివారి కర్మల ననుసరించి నరకమునకుఁగాని మోక్షమునకుఁగాని బోవువారికి మఱల విమోచనముండునా?

కబీ—ఏమీ! మీగ్రంథములలో విమోచనము లేనట్టుల వ్రాయఁబడినదా?

ఖాజీ—లేదు. విమోచనము లేదు.

కబీ—ఇది చాల వింతగా నున్నది. చోరునకును హంతకునకును నొక్కటియే శిక్షయా? శిక్షలకుఁ గాలనియమములేదా? నేరములకుఁ జిన్న పెద్ద విచక్షణములేదా? నేరస్థులకు శిక్షానంతరము విమోచనము గలుగుటలేదా?

ఖాజీ—అట్టుల విమోచనపద్ధతి యుండుట దోషమె యని మా మతము.

సీ. పాపకృత్యంబు లొనరించు । వారు సర్వ
కాలములయం దధోగతిఁ । బాలఁబడుదు
రా మహమ్మదు మతనియ । మంబు పాపి
సద్గతులనందుటన్న నా । శ్చర్యముగద.

కబీ—మానవులై జన్మించి ధరాచక్రంబేలు రాజులే నేరములను బట్టి శిక్ష విధించుచు వారిని బంధవిముక్తులుగాఁ జేయుచుండ కరుణాళుఁడై శాంతహృదయుఁడైన పరమాత్మ మానవకోటిని విముక్తులుగాఁ జేయక నెల్లకాలము నధోగతిలో నుంచునన్న నమ్ముటకవకాశముఁగలదా? ఇది యెంతైన సర్వమగు విష

యమా? అట్టి క్రూరస్వభావమే భగవంతుని కున్న యెడల నిన్నటికే యీయుగ మంతరించియుండును. అనుదినంబును యీ పుట్టుటయేమి? గిట్టుటేమి? గారడివానిచేతఁగల లాంతగులోనిబొమ్మలు మాఱినట్టుల మానవకోటిరూపములను వారి కర్మల ననుసరించి మార్చుచుఁ బుట్టించుచు గిట్టించుచుండును. అట్టులఁ జేయకున్నచో నీ యుగపరిభావమింతదనుక సాగదని యే విశ్వసింపుఁడు. అయ్యా ఖాజీగారూ! మీవిషయమించుక మనవిఁ జేసెదను. శాంతభావంబున నాలింపుఁడు. తప్పులున్న క్షమించి దిద్దుకొనుఁడు.

గీ. విగ్రహంబుల నిర్మించి । విక్రయించు
కొనుచు దా విగ్రహారాధ । కుం డగుచు ప్ర
బోధ మొనరించె విగ్రహా । రాధనము ప్ర
ధానమని పయిగంబరు । తండ్రితొల్లి.

గీ. ఇబ్రహింపయి గంబరీ । యిలను బుట్టి
తండ్రితోఁ బ్రతిఘటించి యు । క్తంబుగాదు
విగ్రహారాధనం బన । విని స్వదేశ
తెల్లరాతని పురినుండి । వెడలఁగొట్టె.

అట్టుల వెడలఁగొట్టిన నిమ్మటఁ బ్రాణములఁ దక్కించుకొనుటకొక దేశమునకుఁ బాఱిపోయి తన స్వధర్మంబులను, తననీతిని, మఱచి దురాలంభుఁడై ఆ దేశపు రాజకుమార్తెయగు నజరాయను నామెను దొంగతనముగా లేవఁదీసికొని యింకొక దేశమునకుఁ బాఱిపోయి యా కాంతతోఁ దృప్తినొందలేక ఆదేశపురాజకొమార్తెయగు సారాయను నామెను మోహించి వివాహంబు చేసికొని నిర్దయుఁడై చిన్నభార్య మాటల నాలించి పెద్దభార్యను, సింధుజాలాలిని, నిర్దోషిని, అజరాను ఘోరాటవులకుఁ బాఱదోలి నచట ప్రసవించి సుఖముగా నున్న

వార్త విని సాధ్వితో నొనర్చిన ప్రమాణమును వర్జించి మఱలఁ బెద్ద భార్యతోఁ గలిసికొనిన యీ నేరద్వయమునకే గదా కేశఖండనము, చర్మఖండనములను ఘోరశిక్షలు సంప్రాప్తమైనవి ?

సీ. అసురాప్రియ కుమారుఁ । డైన యిస్మాయిలును
సారాకుమారుఁ డి । సాక్కు చెష్ట
వారలై తమతండ్రి । వరుస బాగుగ లేద
టంచు వేర్మతముల । యందుఁ జేరి
కెంధ్రియందున నిరా । దరణఁ జూపనతండు
కష్టించి కనదు మా । ర్గమున ద్రిప్ప
యత్నించి యాకోప । హతుఁడై కటయోగాని
సముద్రము పాచ్ఛాయ । నంగిబఱగు
గీ. వారిచేఁ జదిమిగొట్టంగఁ । బడిరి దేశ
ములకుఁ బరువెత్తి కానసం । బుల వసించి
పశులరీతిని వర్తించు । వారిఁ జేరి
పాతకములకుఁ బ్రోత్సాహ । పఱచలేదె!

తాను ప్రస్తుతో ఈవన మెల్ల జెఱిచెనన్నట్టుల నేమియు నెఱుంగని యమాయకుల నీయలను ప్రోత్సాహపఱచి పాపంబులకుఁ బాల్పఱచి యవివేకము నెడి యగాధమగు కూపంబునఁ బడవైచి మఱల వారు స్వైకీపత్తురను భయముచేఁ దనయిచ్ఛలీల వ్రాసియుంచిన వేదమును చూపరాతిమూక నడ్డంబుగా వైచి పాపుచేసినవాఁడుగదా ? తన పవిత్రతను తన నీతిని తన ధర్మంబును పదిలపఱచుకొనలేని యీయిబ్రాహీం పయిగంబరువాక్కులెంత ప్రమాణికములో చెప్పనక్కఱలేకయే చెప్పుచున్నవి. పోనీ యిస్మాయిలును యిసాక్కును బుద్ధిమంతులుగాఁ దలంతుమందురా వారిలోవారికి మతములోనే యంతర్ద్వేషంబులు పెచ్చుమీఱి త

వులాడఁజొచ్చిరికదా ! మామతము గొప్పదని యొకరును, మామత మంతకన్న గొప్పదని వేరొకరును వాదప్రతివాదములాడుకొని తుద కెవ్వరును జయింపఁజాలక వృథాతమకాలమంతయు వ్యర్థపుచ్చి.

గీ. అంత్యకాలంబు ద్వాపర । మైన యంత
మూఢులై శిష్యులుఁ జేరి । మ్రోలనున్న
వారలకుఁ దమమతప్రభా । వములఁ దెలిపి
తుద కథఃపతితులైరి । గదకసంగ.

ఈ యిస్లాములు యిసాక్కులును బుద్ధిమంతులు వ్రాసినగ్రంథములు సనాతనధర్మావలంబకులు పరిశోధించి వేదబాహ్యమైనట్టియు లోక వ్యతిరిక్తము లైనట్టియు సంగతులలో నిండియున్నందునగదా సముద్రములో బడవైచిరి ? అయ్యా ఖాజీగారూ! చాలభారతమంతయు నేకరవు పెట్టుచుంటినని యనుకొనకుఁడు. మీ మతమును దూషణ జేయవలయుననిగాని, హిందూమతంబునే యభిమానించుకొని యిట్టి వాదంబును చేయుచుంటినని గాని యాగ్రహము వలదు. కాని యొక్క విషయమును బాగుగా మనంబున నాటించుకొనుటకుగాను వివరించి చెప్పుచున్నాఁడను.

గీ. పరమనిష్ఠను యాపర । బ్రహ్మమెవరో?
ఆదికారణుఁ డెవ్వఁడు । నాదిగ్రంథ
మేది ధర్మములేవి యి । క్కేది మోక్ష
మార్గమని చేయుమయ్య వి । మర్శనంబు.

ఖాజీ—సరియే; ఈవిమర్శనంబులకేమిగాని నీ యుపన్యాసమంతయు
బూర్తియైనదా ? ఇంకనున్నదా ?

కబీ—నేను చెప్పునది తమకు విసువుగాఁదోఁచుచున్నదా ?

ఖాజీ—కానిమ్ము; చెప్పునది పూర్తిగాఁ జెప్పుము.

కబీ—సముద్రములోఁ బాఱవేయఁబడిన గ్రంథములనుగూర్చి యిస్లాము
సాక్షి పక్షములవా రుభయులును మీ గ్రంథములను సము
ద్రములోఁ బాఱవేయఁబడినవని మీదే పాఱవేయఁబడినదని
వాదులాడుకొని పరస్పరతిరస్కారభావమునకు గురియైనందు
నఁ దుద కుభయభ్రష్టులై యిటు హిందూమతమునకును, అటు
మహమ్మదీయమతమునకును జెడిపోవుటచేఁ దుచ్ఛులనియును
మ్లేచ్ఛులనియునుఁ బరిగణింపఁబడి యేయితరాధారములేక సగ
ర్వములయందుఁ గటకటలఁబడుచుఁ దుదకు యిస్లాము మతము
వారలజరాయున్న స్థలమునకుఁబోయి యాస్థలమునకు మక్కా-
యను నామంబిడి దానినే పుణ్యక్షేత్రముగా నెంచుకొని య
చటనే నిలిచిపోయిరి. అయ్యా ఖాజీగారూ!

గీ. పిమ్మట జనించినట్టి మ । హమ్మదప్పు
గ్రంథమొక్కండుఁ గల్పించి । ప్రామినుకుల
వేసుమీ విశ్వసింపుఁడీ । వేఱువేద
మవని లేదని చాటిన । యతఁడుగాదె.

ఇబ్రహీం పయిగంబరును శతిమిన సముద్రపు పాచ్ఛాలచే శిక్ష
గా నొసంగఁబడిన శిరోముండన చర్మఖండనాదిశిక్షలసదాచారము
లని గౌరవించి యవలంబించిన మతమేగదా మీది! ఇఁక యిసాక్స్.
మతములోఁ జేరినవారు తాను దేవుని కుమారుఁడననియు, తన్నునా
శ్రయించి సన్మార్గచరించినవారికే కాని యితరులకుఁ బాపవిముక్తిలేదని
యుఁజాటుటచే యమలోకబాధలన్నియు ననుభవించిన యేసు మాన
వుని సదాచార్యుఁడనియు నాతఁడేగాని వేఱుదేవుండు లేఁడని విశ్వ
సించియున్నారుగదా! మీరు ఖాజీయైయుండియు అనాదిసిద్ధములగు
వేదప్రమాణముల నుల్లంఘించి నడుమవచ్చిన వానిని విశ్వసించి
మూఢులగు వారి తత్పథంబునకుఁ బురిగొల్పుట దోసంబని దలంచెద

(తెఱలో)

కౌస్తుభుఁడు, సజ్జనుఁడు. బుద్ధుఁడు. పౌషువ్రుఁడు.

(కొందఱు తురకలు ప్రవేశింతురు.)

ఒకఁడు—అరే, జాఫర్, ఏమిరా వాగుచున్నాఁడవు? మహమ్మదుగాక మఱియొక దేవుఁడున్నాఁడనిరా? ప్రేలుదువు. ఏడీ; అట్టి దేవుఁడేయున్నచో మాకుఁ గనుబడరాదా? ఈసమయంబున మీ దేవుని మా కగుపఱపకున్నచో నీగతి యేమగునో చూతుము?

కబీ—అయ్యలారా? ఏల తొందర పడియెదరు వినుండు.

చ. వెనుక హిరణ్యకశ్యపుఁడు । ప్రేలఱియై యిటులే సుపుత్రునిన్
గనఁగనతిదారుణంబగు । గారియలన్ బొనరించి నీదు దే
వునిఁ గనఁ జేయుమన్న నడి । బోఁగ్రనఁగ బ్రార్థనసల్ప స్తంభమం
దున విలసిల్లి క్రోధుఁడయి । చంపఁడె వాని క్షణంబులోపలన్.

ఖాజీగారూ! చూచుచున్నారుగదా! వీరల వీరావేశము? సృష్టిస్థితిలయకారణభూతుండగు విష్ణుమూర్తిని వీరిటుఁ జూపవేచుచున్నారు. సర్వవ్యాపియగు సద్దేవుండు లేని తావుఁగలదా? వీరికి చిచ్చిభ్రాంతి యేల? నిజముగా సద్దేవుని మహిమం బే వీరికిఁ జూడవాంఛ యున్న యెడలఁ జూపెద నవలోకించెదరుగాక. అని మెడలోని తులసిపూసఁదీసి మంత్రించగా భయముచేఁ దుఱక లెల్లరు. (పాఱిపోదురు.)

ఖాజీ—ఔరా! వీనికడ నెంత మంత్రశక్తి యున్నది! వీనితోడ వాదమాడుట మనదే పొరబాటుగనున్నది. వీనిఁ జేరవచ్చుఁ జేరనిచ్చుట పాముతోడి చెలగాట మాడుటయే. వీనిమైత్రి యెప్పటికేని ముప్పదేకమానదు. వీనికి దూరముగనే యుండి జాగరూకతతోఁ బ్రవర్తించుట మేలు.

(అని నిష్క్రమించును.)

కబీ—ఆహా! ఈ మహమ్మదీయులందఱు దౌష్ట్యముగావచ్చి నన్నే మోచేయ యత్నించి విఫలమనోరథులగుటయెగాక తులసిపూస మహిమంబున భయభ్రాంతులై కాళ్లకుబుద్ధిచెప్పిరి. ఎంతభీరువులు? ఎంత మనోనిబ్బరము గలవారు? పోనిమ్ము. వీరందఱుమన చేరువనున్నచో నానిశ్చలభక్తి కనేకవిఘ్నంబులు కల్గించుచుందురు. ఇప్పుడుచాల సుఖపడితిని. నాగృహముచుట్టును చక్కగ తులసీవనమును నాటుకొని రామనామ సంస్మరణంబున నా కాలము విని యోగపఱచుకొందును.

శ్లో॥ రామంకోమలనీల నీరదనిభం నీలాలకాలంకృతం
కటీ క్వణంశోభిత కింకిణీఝుణఝుణధ్వానై రుపేతం శిశుం
కంఠాలంబితరత్నునిర్మలనఖం కంజాక్షమబ్జాభవిం
భాస్వంతంమకరాంగదాది వివిధాకల్పంసదాహంభజే

(నిష్క్రమించుచున్నారు.)

—♦ చక్కని నాటకములు ♦—

| | | |
|---|---|---|
| మహానంద (భక్తిరసమైనది) దొ॥ సీ॥ | 1 | 0 |
| వృద్ధవివాహము (హాస్యరసము) గో॥ వేం॥ | 0 | 12 |
| పాదుకా పట్టాభిషేకం (కరుణరసం) కొ॥ సి॥ | 0 | 12 |
| కాంతామతి (శృంగారరసము) బ॥ కో॥ | 0 | 12 |
| రోషనారా జహ్వారీబాయి డిటో | 0 | 12 |
| సంపూర్ణ రామాయణం డిటో | 1 | 4 |

దలయువారు—
సరస్వతి బుక్కుడిపో,
బెజవాడ, కృష్ణాజిల్లా.

# భక్తకబీర్.

## ప్రథమాంకము.

### ప్రథమరంగము

(ప్రవేశము కేశవుఁడును గణపతియును)

కేశ—గణపతీ! బహుకాలదర్శనమైనదే! ఎచ్చటను గాన్పించకున్నాఁడవు?

గణ—ఊరిలో జరుగుచున్న చిత్రవిచిత్రములను బరికించు హడావుడులలో నుండుటచేత బొత్తిగాఁ దీఱుఁబడియే లేకున్నదయ్యా!

కేశ—అంత విచిత్రము లేమివచ్చినవి?

గణ—నీవీమధ్య పట్టణములో లేవాయేమి?

కేశ—ఉన్నచో నిన్నడుగుదునా?

గణ—వినుము తెల్పెదను. లేకున్నచో నూరకుందువా! కంపనుబడ్డ కాకివలె రాత్రి రెండుఝాములవఱకు నింటిచుట్టూ తిరిగియేడిపింతువు. మనమంతా రామానందులవారిని దేవుఁడని పూజించుచుంటిమిగదా?

కేశ—అవును. ఆగొప్ప, ఆమహత్తు, ఆనిశ్చలత్వము, ఆశాంతము, ఆ తేజస్సు మరియొకరికి వస్తేవస్తుందా ?

గణ—అల్లా అనకము. అంతకన్న గొప్పవాండింకొకండు దిగినాండు.

కేశ—ఆయనెవరయ్యా ?

గణ—ఆయన పేరు ఘోరకనాథుండంట. మత్స్యేంద్రనాథుని శిష్యులలోం జాలమేధావంతుండంట, ప్రసిద్ధులని విఖ్యాతిగడించిన పనసిద్ధులను జయించి మన పురంబునకుఁ రామానందులవారిని జూచి వారినెవ్విధమునన్నైన జయించి పరాభవించవలెనని వచ్చినాండంట.

కేశ—వచ్చి?

గణ—వచ్చి చచ్చినన్ని. మరల్ల యీప్రశ్నము లెందుకు ? వినరాదూ!

కేశ—కానీ ?

గణ—వచ్చి తిష్ఠవేసి కూర్చుండి రామానందులవారి యపరిమితమైన మహిమంబాద్యంతంబుగ విని యొకనాంటి యుదయంబునవారి మఠముకడకుంబోయి యెదురుగా నొకశూలమునునాటి దానిపైబట్టినొక దానిఁబట్టుకొని కూర్చుండి యోరీ రామానందా!

ఉ. పాపనత్రిశిష్యకోటులను । బల్వుర శిష్యులుగానొనర్చు కాం
చీపురిఁ గుల్కుచుందువంట । యేది భవన్మహిమంబదెట్టిదో
చూపుమిఁకేలు నావలెఁదిరి । శూలమునాటుకుఁ గూరుచుండఁగా
నోప సమర్థులో? యెవర । లోడినగాని శపింతునిమ్ముగన్.

యనుచుఁ దివ్రియుగ గేకలువైచుచుండెనఁట.

కేశ—అప్పుడేమైనది ?

గణ—ఏమైనదా ?

గీ. బిళ్ళగోచీలునామకంబులఁ । బిళ్ళజుట్టు
లల్లలాడుచుమనంతఁ భ । యంబువీడి

శిష్యులెల్లఁ జనచ్చి భీ । భీ యెవఁడవు
రా యిదేటి దురంతము । రాయటంచు.

గీ. అట్టహాసంబుఁ జేయుచు । నప్పంత నతఁడు
హుంకృతినినొక్కసారిగ । హుంకరించి
మీగురువు మఠమువీడక । దాగుకొనెనె?
భయమదేటికి రమ్మని । బంపెఁ బిలువ.

ఆ హుంకరింపు విని సింహగర్జనంబునకుఁ జెల్లాచెదరైన పొట్టేళ్లగుంపులవలె శిష్యులెల్లరుఁ బాఱఁజొచ్చిరి.

కేశ—ఏమంటి?

గణ—వీరిట్లులఁ బరువిడుటఁ జూచి ఘోరకనాథుఁడు మఱింతయట్టహాసంబొనర్ప రామానందుఁడు చూచి,

చ. గురువని గన్నయట్టి భుజ । గంబువిధంబున చూడరాక దు
ర్భరముగ భీతిఁ గాంచుట క । పాయముఁ గానకవాని గెల్వఁగాం
దరపడి శిష్యులార! మన । ధైర్యముఁ గూలెను నేటితోడ నే
కరణిని నిల్వఁ జాలుదిక । గాన నుపాయముఁ దెల్పుఁడీ యనన్.

గీ. శిష్యులప్పుడు దేవ! నీ । చిత్తమొయిగ
ధైర్యమును గోలుపోవ మా । తరమగునొకో
వానిఁ జూచినఁ గుండె ని । బ్బరముఁ జచ్చు
మాకుపాయము దోఁచదో । మానసీయ!

అనుచు వారి మోములవీరును, వీరి మోములవారును, జూచుకొనుచుఁ జెల్లఁబోయి కూర్చుండిరి. ఘోరకనాథుఁడీదెల్ల గ్రహించి తన పరిభావమును మఱింత రెట్టించెను. శిష్యులాధాటి కాగలేక రామానందుని యొంటిగా విడిచి పారిపోయిరి. ఈవృత్తాంతంబాద్యంతంబు గావిన్న కబీరు చింతాక్రాంతచిత్తుండై తత్తరపడి యెత్తరినైన తనగు

రువును రక్షింపఁ గృతనిశ్చయుఁడై చేతిలోనున్న నూలిచుట్టతోడనే గుభాలునఁ బరుగెత్తుకొనివచ్చి మఠములోఁజొచ్చి దీనవదనుఁడై నెటి వుఁగానక చచ్చుపడియున్న గురువునుగాంచి నమస్కరించి.

ఉ. భీతిలనేల? మీరిటు వి । వేకమునుం దిగఁద్రావిదేవ! మూ
ర్ఖతను విచ్చివేసితిని । యెప్పుడు యేపనిఁ జేయుమన్ననే
నాతటిసిద్ధుఁడం గద మ । హాత్ముని తారకమంత్రశక్తి నే
నాతులువం జయించెద ద । యామతి నాజ్ఞనొసంగుఁడీ వెసన్.

అని వేఁడుకున్నంతఁ గబీరునుజూచి బాలుఁడని యోజించి వానితో శీకొనవలదని యెంతయో బోధించెను. కాని కబీరు వినక.

కం. త్రుటిలోన నలిమివై చెదఁ
గుటిలుని ఘోరకునిఁబట్టి । గురువర! యేలా
యిటు పిరికి మందు వోసెదు
పటుతరమగు రామమంత్ర । పరసంబుండన్.

అని మఱల వేఁడుకొన్నంత రామానందులవా రాతనిమూర్ఖత్వంబునకుఁ గినిసి యొక్కతన్నుఁ దన్నినంత తనకోర్కె మఱింత ఫలించినదని నిర్భీతచేతస్కుఁడై నిలువఁబడి తామేమిచేసినఁ జేయవచ్చును. తమకంతటి పరాభవముఁ గలుగఁ జేయ సిద్ధపడియున్న యద్దురాత్ముని నింక విడువఁజాల!

గీ. కంఠగతప్రాణమున్నంత । కాలమేను
అఖలునివీడఁజాలదే । వా! వినుండు
నన్ను మన్నించి యాజ్ఞనీ । కున్ననిదియె
ప్రాణములవీడుదని మూర్ఖ । పట్టుబట్టె.

అప్పుడు రామానందుఁడు ఘోరకనాథుఁడసాధారణుఁడనియు లోకములో నతనిజయింపఁజాలు సమర్థులెవ్వరును లేరనియు, నీమూల

మున వారణాసీపురంబునకు నేఁడు నిరయ మానన్నమైనదనియు నయ
భయంబుల నెంతె దెల్పినను వినక రామానందునకు నమస్కరించిచివా
లునఁ బ్రజలసమూహములోనుండి తప్పించుకొనిపోయి ఘోరకుని
జూచి ఓరీ ! ధూర్తులమారీ !

గీ. జాలవిద్యలనేర్చి వి । శారదులను
మోసపుచ్చుచునుంటి వీ । వేసములిఁకఁ
గట్టిపెట్టుము లేకున్నఁ । గాలయముని
బంచకుఁ జేర్చువాఁడనో । పండుఁడపుడె.

ఓరీ ! ఘోరకుఁడా ! నీవంటివారు పదివేలువత్తురుగాక. మదాంధజనగంధసింధుర ఘటావిఘటన ప్రతిభట కంఠీరవాది బిరుదాంకితుఁడగు రామానందులవారిశిష్యుఁడనై యుండియు నిన్నుఁ బ్రాణంబులతోవిడుటకల్ల. నిన్ను నీవెఱుఁగక, నీశక్తినెఱుఁగక, నార్భాటముల నెన్నిటినోపలికితివఁట. ఇప్పుడుగదా ! నీప్రభావముఁ దెలుపఁదగిన సమయమువచ్చెనని పలికె.

కేశ — అబ్బా ! ఆబాలున కెంతధైర్యమున్నదిరా నాయనా ! నీవుచెప్పుచుండ నే వినుచున్నందులకే నాకు భీతిగలుగుచున్నదే.

మ. వడసారంబుఁబదేడుతైనఁ గలవే? । బాలుండుయేరీతి ని
ల్బడె నాఘోరకనాథుముందు భయమే । లాలేకపోయెఁ గనఁ
బెడుగై దోఁచుచునున్నవాఁడు భళిరే । విశ్వంబునందిట్టి వీ
రుఁడుగన్పట్టునెయింకొకండు? తలిదం । డ్రుల్ యెంతధన్యాత్ములో.

గణ — అప్పుడే గాబరాఁజెందకుము. కథ పూర్తిగావినుము ?

కేశ — కానీమఱి ?

గణ — కబీరిటులఁ బలికినంత ఘోరకుఁడీతని బాలునిగాఁ దలంచి,

గీ. కనులనిప్పులఁ గురియుచుఁ । గాశినిపుడె
భస్మముగఁ జేతునంచు నా । ర్భాటములను

బల్యుఁ గొన్నంతఁ జుట్టాని । ల్వాంగఁబడిన
ననలు గజగజ వడఁకుచు । సత్వరమున.

గీ. తాఁ జెడిన రోంతి వనమునం । దానిదగ్గ
ఱకుఁ బసలఁచిన రీతిఁగాఁ । బండ మమ్ముఁ
జంపఁగాఁ దలఁచినావె! నీ । చావు! యంచు
ఘోరకుని ముందుఁ ద్రోసెను । భీరుసంఘ.

అటులఁ ద్రోయఁగా మహాధైర్యంబున నిలువంబడిన కబీరుని ఘోరకుం డవలోకించి యోరీ కబీరూ!

గీ. బాలుఁడవదేల నీలీల । వాదులాడ
దలఁపు బూనెదు! జ్ఞానమిం । తయును లేక
బిట్టు చిన్నది కాలాలు । పెద్ద వేమ
వాక్యములు సార్థకముఁ జేయ । వాంఛయున్న?

అనియె. దానికా బాలుండు ఓరీ ద్రోహీ!

గీ. సర్వదా సాధువులను హిం । సలను బెట్టు
నఘముఁడవు నీవు సాధువుం । డగుట యెట్లు
శాంతమా! నాస్తి! జాలి! నీ । సంబు లేదు
కటికవాని నీకెట్లుఁ । గరుణ గలుగు.

అధికపరిసంగంబుఁ గావించక నీవు నీత్రోవను బొమ్ము. శక్తికి మించిన కార్యంబులఁ బైన వేసికొని యేల వృథా ప్రాణంబులఁ గోలుపో యెదవనియె. ఇట్లనే వారుభయులు వాదులాడుచుండుట రామానందులు చూచుచుఁ దన పీఠికందనమునఁ గబీరునిఁ బిలచి యిట్లనియె.

గీ. కలహమును బెంచి యీ కాశి । కాపురంబు
బాడుఁ జేయంగ నెంచితో? । పరమమూర్ఖ!
గోలతోఁ బోవుదానికి । గొడ్డలిని ధ
రించి పోరికిసిద్ధమై । యుంచినావె?

కేశ—అందులకుఁ గబీరుఁ డేమనియెను?

గణ—వాఁడు సామాన్యుఁడు కాఁడురా నాయనా: చివాలున లేచి యిట్లనియె.

గీ. నాదుశిష్యుండు ఘోరక । నాథుఁ డన్న
వాని కింతటి బోధన । మే? సమస్క-
రింపు రే యిద్దురాత్ముఁడు । రంగకార్య
ములకు రుఝుఁ జేసి? యిదే వీని । వలిపెడుదును.

ఇట్లుఁ బలుకుచునే పోయి శవచేతనున్న పట్టు సూలి మొన నేలమీఁద నుంచియుండఁ బైకెగురమీఁటి.

గీ. "జయరామానంద" యనుచును । సత్వరముగ
దానిఁ గొన కగబ్రాకి య । త్తావునందు
నెదురులేకుండఁ బద్మాస । నంబు వేసి
కొనిచుఁ గన్నులు మూసి నప్పుడే । మూసనంతఁ.

కనుదమ్ముల మూసి యూరకుండెనా?

శా. ఓరీ! ఘోరక! నీవు భావమున నే । దోషంబుఁ గానలేక యస్
త్రీరా! వింతగఁ జూచుచుంటి విఁక నా । వేరా! దురాత్మా! వృథా
కాలుం గూలుదువె? శక్తియున్న యెడ ని । క్కార్యంబునన్ జేసినీ
పేరున్ నిల్పుకొనంగఁ జూచి చనరా । భీరుండవై ఘోరకా.

అనియె నంత ఘోరకుఁడు లోలోన సిగ్గిలి ప్రేతమాంత్రికు మానసమునఁ దలఁచి యప్పటికిఁ జేయున దేమియు లేక నాతఁ డింత కార్య మొనరించెను.

కేశ—అదేమి నాయనా! రవంతఁ దెలియఁ జేయుము?

గణ—ఏమనఁగా! ఘోరనాథుఁడు రామానందుల రూపంబు ధరించి కబీరు ముందట నిలువఁబడియెను.

కేశ—అదెట్లు?

గణ—మంత్రశక్తివలన.

కేశ—కబీరు మాయలోఁబడి యుండును.

గణ—కబీ రంతటి తెలివితక్కువ వాఁడా? చప్పున వానిమాయ గుర్తెఱింగి ఘోరకనాథునిగురునగు మత్స్యేంద్రునిరూపంబు ధరించి వాని యెదుట నిలుచుండె.

కేశ—బలే. బలే.

గణ—ఇప్పుడే చంకలు గొట్టుచున్నావు. కథఁబూర్తిగా విన్నచో నంకమ్మశివాలెత్తును గాఁబోలు. వేషమంతలఁ దేలేక మాదుంప తెగిపోవును.

కేశ—నీపుణ్యము నాయనా! పంబపంబోయని నీఁప్పుమీదఁ బాదకండి. కథశ్రద్ధగావింటాను.

గణ—మరిరస భంగముచేయకు.

కేశ—రసభంగము చేయవలెనని గాదు. కుఱ్ఱవాని గట్టితనము వినుట వలనఁగలిగిన సంతోష పారవశ్యముచేత నొడలు దెలియక యట్లుజేసితిని.

గణ—ఒడలు తెలియుటకే వేషమంత్రప్రయోగ మనియెడి మందు వానికిఁ బెద్ద లేర్పఱచిరి.

కేశ—తరువాత సంగతిఁ జెప్పుమూ?

గణ—కథ యెక్కడకువచ్చినది.

కేశ—ఎక్కడకువచ్చినదా? కబీరు మత్స్యేంద్రుని వేషముఁదాల్చి ఘోరకనాథుని ముందు నిలువఁబడినాఁడు. అక్కడకు.

గణ—పిమ్మట ఘోరకనాథుని యోరి కబీరా! నీయిష్టదైవంబగు విష్ణుమూర్తిని నేనేయని శ్రీమన్నారాయణుని రూపంబుధరించె

నంతఁ గబీరు కోపముతో నోరిదురాత్మా! నేనిప్పుడురుద్రావ
తారమెత్తి పాశుపతాస్త్ర ప్రయోగముచే నీశిరచ్ఛేదనంబుఁ
గావింతునని బలుకుచు రుద్రుఁడై యాతని కట్టెదుటనిలువఁబ
డియె. ఘోరకనాథుండదిచూచి సింహరూపంబెత్తి గర్జింప
మొదలుపెట్టఁ గబీరు శరభరూపంబెత్తి విజృంభించుచు నాతని
కభిముఖముగా నడువసాగెను. అప్పుడు ఘోరకనాథుఁడు పట్ట
రాని కోపముతో నలుదిశల నగ్నిఁబ్రజ్వరిల్లఁజేసి చేరువకు నె
వ్వరు రాకుండునటుల జ్వాలలఁ బఱపసాగె నంతఁ గబీరాక
సంబంతయు మేఘముల తోఁడను,నఱుములు మెఱుపులతోఁ
డను నింపి త్రుటికాలము లోపల నఖండమైన వానఁగురిపించి
యామంటఁ జల్లార్చెను.

కేశ—ఓహో! చివరకు భారతములోని ఖాండవదహన కథకుఁదెచ్చి
నావే! నీవు చెప్పెడిదంతయు దానిని బోలియున్నది. ఇంకే
మాత్రమున్నది నాయనా? కడుపులో నాకలివేయుచున్నది,
కంటికి నిదురవచ్చుచున్నది.

గణ—నాయనా! మనకున్న తలతిక్క యిదేనోయి.

గీ. హరికథలవినెడివేళ, దే । వాలయంబు
లందుభజనసల్పు వే । ళలను మనకు
నిదురరాకుండునే? యతి । మృదువుగాను
జన్మమెత్తినవారికి । సహజ మిద్ది.

అంత రామానందునిశిష్యుఁడైన కబీరుని ఘోరకనాథుఁడు
చూచి.

గీ. శరణుశరణని దా నమ । స్కారశతము
లర్పణమొనర్చి తెలియని । యంశములను

గూర్చివినినేర్చికొనియు ల గ్గను వహించి
తప్పుకొని పాటిపోయె నా ముప్పుఁగడచి.

కేశ—నీవింతవఱకుఁ జెప్పిన కథనుబట్టిచూచిన ఘోరకుఁడేదియో కాలకర్మవశముచేత శరణమనియెనుగాని యాతఁడంతతోఁ గబీరుని విడువఁడని తోఁచుచున్నది. మఱలనేదియో తంత్రిం బుఁబన్నకమానఁడు. సరే; వార్తలు చెప్పినావుగాని కబీరు వివాహమని వాడుక నిజమేనా?

గణే—నిజమేకాని కబీరు పరమతావలంబకుఁడై మతభ్రష్టుఁడయ్యె నని స్వమతస్థులందఱు నాపిల్లనస్యమతస్థుని వరియించుట పాడి గాదనియు, వేఱొకని వివాహనూడుమనియు నిర్బంధించు చున్నారు.

కేశ—అందులకాకన్య సమ్మతించినదా?

గణే—ధర్మవ్యతిరిక్తకార్యమున కెట్లు సమ్మతించును.

కేశ—ఇందు ధర్మవ్యతిరిక్తమేమున్నది? మతాచారముల ననుసరించి సున్నతు చేయించుకొనఁడయ్యె. సర్వదా "జయసీతారాం జయసీతారాం" అనుచుఁ గూర్చుండును. పరమతాచారుఁడని స్వజనమున కామాత్రము కష్టముదోఁచుటధర్మవ్యతిరిక్తమా?

గణే—పాపమాకన్య మతాచార సాంప్రదాయముల నాలోచించుట లేదు. భగవంతుఁడా కన్యక తలిదండ్రులకు స్వప్నంబున సాక్షాత్కరించి మీపిల్లను గబీరునకీయకున్నచో వంశక్షయంబగును గానఁ దప్పక నాతనికే యొసంగుమని చెప్పి యంతర్ధానమైన తత్క్షణంబుననే గబీరునకిచ్చుట నిశ్చయించుకొని తమ మనోభిప్రాయమువెల్లడి పఱచిరి.ఆవివరములాకన్యకకుఁ దెలిసె. ఇప్పుడెవరో కొందఱు దానికిఁ బ్రతిఘటించిరని మనోవా

న్యాయకర్మంబుల నాకాంత వరించినవానిని విడచి వేఱొకని వరించుట ధర్మవిరుద్ధంబని యెంచదా?

కేశ—అట్టిగుణవంతురాలి పేరేమిరా నాయనా?

గణే—సుందరాదేవి!

కేశ—వహ్వా! వహ్వా! బహురక్తిగానున్నది. సువర్ణమునకుఁ బరిమళమబ్బినట్లులున్నయది.

గణే—చూడుత మాషా—భగవానుఁడు తొలుతఁ దమాలునకుఁ గనఁబడి ఫలానా పిల్లను కబీరునకిచ్చి వివాహముఁ జేయుమని చెప్పి, పిమ్మట నాకన్య తలిదండ్రులకుఁజెప్పి, మతాచారములనుగూర్చి వాదప్రతివాదములను బొసఁగించి, తాను ఫకీరు వేషముఁదాల్చి పెద్ద కపటనాటక మాడించుచున్నాఁడు.

కేశ—ఆనాటకమునకు మనముగూఁడ పోయి చూచెదమా?

గణే—దానికభ్యంతర మేమున్నది? ఇట్టి చిత్రవిచిత్రములైనఁ జూచి గాలక్షేపముఁ జేయవచ్చునుగదా? పోవుదమురమ్ము?

(అందఱు నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము.

కబీ—(ప్రవేశించి)

శ్లో. తారంతారక మండలోపరి లసజ్జ్యోతిస్స్ఫురత్తారకా
తీతంతత్త్వమసీతివాక్య మహిమాధారంతటిత్సన్నిభమ్
తత్త్వజ్ఞాన పవిత్రితత్రిభువనం తారాసనాంతర్గతం
తారాంతధ్రువ మండలాబ్జరుచిరం రామంభజేతారకమ్॥

ఓతండ్రీ! రామచంద్రమూర్తీ! నామనంబును నెన్ని తెఱంగుల బరిశోధించుచుంటివి? నీసహజస్వభావమిట్టిదని కనుఁగొనుటకు వశంబగునా?వింతవింతలగు నీచెయ్దము లనంతములైనవిగదా క్తుఁ? నీలుభగ

గొందఱిని, నీప్రతికూలురుగఁ గొంతమందినిసృష్టించి వాదప్రతివా
ములుగల్పించి, భక్తులమనస్థైర్యములను బరిశీలించుచుఁ జిత్రవిచిత్ర
నాటకంబులాడించు నీవిలాసములు వర్ణనీయములుగదా? ఓహో!
నీప్రజ్ఞ లెంతవింతఁ గొల్పుచున్నవి! కాని దేవా! నాయెడఁ నీవు
జూపుచున్న యవ్యాజకరుణ కెంతయుఁ గృతజ్ఞుఁడను. నాయనా! కృపా
ళూ! జగదాధారా! భవదీయపవిత్రనామసుధారసంబును దనివిదీఱ
గ్రోలుచుఁ దదేకదీక్షతోఁ గావించుచున్న నాకార్యంబులేల సాగకుం
డును? తండ్రీ!-పరమతావలంబకుఁడనని నిరసించి సుందరాదేవిని
గూర్చి యెవరెన్ని కుటాలోచనల నొనర్చినను నీ ప్రేమచేతనేగదా!
సకల సద్గుణరాసియగు సుందరాదేవిని నాకుఁగట్టబెట్టితివి? నిర్దయులై
మృగంబులఁబట్టి వధించి భక్షింపవచ్చునను వెఱ్ఱిమొఱ్ఱి సిద్ధాంతముల
గల్పించి కంచుమోగినట్లు ప్రతిఘటించి వాదించిన మౌల్వీమున్నగు
వారిమనంబులఁ ద్రిప్పివైచి పశువధనాపించినది నీశక్తియేగదా?
మదీయజననీజనకులు నన్నొంటిగా డించి చనిపోయినను నేతద్వి
చారంబు నామనంబునఁ జేరనీయక నింతదనుక ధైర్యముగ నన్ను
నిలువఁబెట్టినది నీకరుణయేగదా? ఓపరాత్పరా! నావంటి కించిద్
జ్ఞులకొఱకు, నావంటి బాల్యవయస్కులకొఱకు, నావంటి సామాన్య
మానవులకొఱకు, నెన్నెన్నిరూపములతోఁ బ్రత్యక్షమైకష్టపడుచుంటి
వో నాకు స్వానుభవమేగదా! తండ్రీ! లోకంబంతయు నెంతవిపరీతస్థితి
యందున్నను నీదయాబీజమనునది స్థిరముగనాటుకొని యుండుటను
బట్టియేగదా! ప్రతివారి యాటలును సాగిపోవుచున్నవి? సర్వలోకా
ధారా! నీవొక్కపరి కనులు దెఱచిచూడుము. నీకేమి గోచరంబు
కాఁగలదో? వింతమనుజులు, చిత్రవాదములు, రక్తపాతములు. విచి
త్రరూపంబులు, స్వార్థపరత్వము, భరింపలేని యాశాపిశాచము. భిన్న
భిన్న మతంబులు, అంతులేని కోరికెలు, చెప్పశక్యంబుకాని దురాచా

రములు, చూడ ససహ్యంబగు ఘోరకృత్యంబులు, కన నలవికాని నిర్బంధములు, మితిలేని మతద్వేషంబులు, వివిధములైన వికార రూపము లివిమాత్రమే గోచరంబగును. ఈ విపరీతకపటక్రియాపూరితమైయున్న యీకర్మక్షేత్రంబునకు విముక్తి యెన్నఁడో గదా? సృష్టిలో భేదములేదయ్యె. మానవనిర్మాణ మొక్కటిగనే గన్పట్టుచున్న ప్పుడు భావభేదములేల? పరస్పరాసూయలేల? నీ నిర్హేతుక జాయమాన కరుణాకటాక్ష వీక్షణములొక్కటూరి, దేశబాంధవులయందు, సదాచార సంపన్నులయందు, స్వార్థత్యాగులయందు, భవదీయచరణ భక్తులయందు, శాంతమూర్తులయందు, నార్తజనరక్షకులయందు, దీనులయందు, వికలాంగులయందు, బ్రసరింపఁజేసి వారి మనోవేదనము, వారిపరిశ్రమము, వారివాంఛలు గుర్తించి రవంతసేవ నీవు చేయుచేసికొనినచో దుర్భరవిచారమగ్నయై విలపించు భూదేవి కోరిక సార్థకంబగును. దేవా! పుణ్యజనంబు లెంతటి యిడుము లందుచున్నారో పరికింపుము. ఏకార్యంబుల నియోగించి యీ మానవ కోటిని సృష్టించితివో యాకార్యంబులందే వారిమనంబు లగ్నపఱచి, విపరీతావేశములను మాన్పుము. అనంతా! ఉన్మత్తచిత్తుల క్షీచ వృత్తులు తగవని హితముఁగఱపుము. జయసీతారాం, జయసీతారాం, (అని కన్నులు మూసికొని వెంటనేఁ దెఱచి) ఓహో! ఏమియీ విలాసము! ఆబాలుండెవ్వఁడు? నాకెదురుగా నిలుచఁబడినాఁడు. ఆ బాలునితోఁ గూడ నొక ముదుసలి బైరాగి కూఁడఁ గలఁడే? ఏదియో పాడుచున్నారు. వింద్యుగాక.

(తెఱలో)

శ్లో. భజగోవిన్దం భజగోవిన్దం
భజగోవిన్దం మూఢమతే

సంప్రాప్తే సన్నిహితే కాలే
నహినహిరక్షతి డుకృఞ్ కరణే.

కబీ—(విని) ఓహో! యేమి? ఓభక్తాగ్రేసరులారా! స్వాగతము నాకర్ణములకుఁ జక్కని యానందము గల్పించితిరి. ఆహా! యేమినృత్యము.

(తెరలో)

మూఢజహీహి ధనాగమతృష్ణాం
కురుసద్బుద్ధిం మనసివితృష్ణామ్
యల్లభసేనిజ కర్మోపాత్తం
విత్తంతేన వినోదయచిత్తం॥ భ॥

కబీ—ఏమి మాధుర్యములగు కంఠనాదంబులు, అయ్యా! సతత భక్తిపరాయణులారా? యిటుదయచేయుఁడు.

(అంత నాభక్తులు పాడుకొనుచుఁ బ్రవేశము.)

శ్లో. నారీస్తనభరనాభీదేశమ్
దృష్ట్వామాఁగా మోహావేశమ్
ఏతన్మాంస వసాదివికారం
మనసివిచింతయ వారం వారమ్॥ భ॥

శ్లో॥ నళినీదళగత జలమతితరళమ్
తద్వజ్జీవిత మతిశయచపలమ్
విద్ధివ్యాధ్యభిమానగ్రస్తమ్
లోకంశోకహతంచ సమస్తమ్॥ భ॥

జయ రమారమణగోవిందోహరి—(కబీరు గూడ ననును)

కబీ—మహాత్ములారా! అభివాదనంబులు. ఇటుల దయసేయుఁడు. భక్తులారా! మీ రాకచే నామందిరంబుఁ బవిత్రమయ్యె. నా

పాపంబు లడంగిపోయె. నాజన్మ తరించె, ఆర్యులారా! తమ వాసస్థలమేమో! తమరాకకుఁ గతంబేమో తెలిసికొన ముచ్చట పడుచున్నాఁడను.

భైరా—మా నివాసస్థలము కోసలదేశము. కాశీయాత్రకేఁగి పావనగంగయందు దాస్నానమొనర్చి గురుపంకంబు లడంగఁ జేసికొని జన్మసార్థక పఱచుకొందమను భ్రాంతిచే నిటకువచ్చి తత్కార్యంబుల నెఱవేర్చుకొని భవదీయవిఖ్యాతనామంబు బలు మాఱులు వినియున్నవారమగుటచే దర్శనంబొనర్చి పోవుదమని యిట వచ్చితిమి.

కబీ—అయ్యలారా! తమవంటి మహానుభావులరు నాయట్టి నిర్భాగ్యుని దర్శనమునకై వచ్చితిమని వచించుట వింతగనున్నది. తత్త్వరహస్యవేదులై, అపార తపోవృత్త వ్యాపారపారీణులరై, శ్రీమన్నారాయణ చరణభజనానందులరై వెలయు మీరేడ? పామరుండనగు నేనేడ?

భైరా—ఓభక్తాగ్రేసరా? అట్లనఁబోకుము. ఏపుట్టలో నే పామున్నదియో యెటులగ్రహించనగును? నీవు నిరంతర భగవత్సేవా పరాయణుండవై యసంఖ్యాకములగు తత్త్వార్థ రహస్యంబుల నేర్చుకొని సంకల్పసిద్ధుఁడవై యుంటివని వినుటంబట్టియేగదా యింతదూరము రాగల్గితిమి? కబీరుగారూ! మీవలన మా కోరిక నొకదాని నెఱవేర్చుకొనవలయునని వచ్చితిమి.

కబీ—ఓహో! ఇదియొకటియా! పరమాశ్చర్యవిషయము. పరమాశ్చర్యవిషయము. నావలననే! దేవా! యేమది.

భైరా—నిరంతరంబును సాధుజనావనుఁడును, ఆశ్రితవత్సలుండును, శరణాగతవత్సల బిరుదాంకితుఁడునునగు నాపరమేశ్వరుని, ర

ఘుకులస్వామిని, నాకోసలాధీశుని, కౌసల్యాగర్భశు క్తిముక్తా ఫలమును గీర్తించుచు ధ్యానించుచుందురఁట. కర్ణానందముగ నాలుగు శ్లోకములను తమమృదు మధురకంఠనాదమున మాకు వినిపించి మమ్ము చరితార్థులుగా జేసెదరని మాయాశయము. ఇంతకన్న మేమర్థించునది మఱియొండు లేదు.

కబీ—భక్తులారా! శ్రీరామ ధ్యానశ్లోకములు తామిప్పుడు గాన మొనర్చుకొనుచువచ్చిన తత్వశ్లోకములను వినుంచియుండరా?

బైరా—ఓయీ? అట్లుగాదు. శ్రీరామచంద్రుని నిజస్వరూపమును స్వయముగా గనుఁగొని తద్రూపవర్ణనమునవిముగ్నుఁడవగుట నీజన్మమతి పవిత్రతనొందియున్నది గదా?

కబీ—స్వయముగా నప్పరబ్రహ్మమును గనుఁగొనుట నాయట్టివానికేనా లభ్యము? ఆర్యులారా! తమవంటివారు వినఁదగినంతప్రజ్ఞగల తత్వంబులుగాని, ధ్యానశ్లోకములుగాని జెప్పుకొనినవాఁడనుగాను.

బైరా—ఓ భక్తుఁడా! నీయసాధారణమైన ప్రజ్ఞ మేమెఱుంగనిది కాదు. మేమెవ్వరుగనో భావింపకుము. వినుము.

ఉ. ఈపదునాల్గులోకముల । కెల్ల ప్రభుండయి పాలుబత్తె మే
లోపములేకఁగొంచు దయ । లోఁ గొనిభక్తులఁబ్రోచుచుఁ మన
స్తాపములన్ హరించు చని । శంబు యశో మ్మొుడఁగూర్చుచుండు ల
క్ష్మీపతి యాతఁడాతని భజించెడు । భక్తుఁడ నారదుండనేన్.

కాఁబట్టి నీగానంబును వినిపోవనెంతయో దూరంబున నుండి వచ్చిన మావాంఛను వృథజేయకుము.

కబీ—ఓ హాహోహో! నేఁడెట్టి సుదినంబు మహాత్ములారా! అజ్ఞానుఁడనైడ మిమ్ముల గనుగొననేరని నానేరంబునకు క్షమించుఁడు.

బైరా—ఓయా! కబీరూ! కొంతతోడ్పడుము. నేను చితారువాయించెదను. ఈదేవుఁడు నృత్యమొనరించును.

కబీ—మహాత్ములారా! ఇంక నాకు భయంబెందులకు! మీకు పాడుకొనుచువచ్చిన గీతికలనే పాడుదము.

శ్లో॥ పునరపిజననం పునరపిమరణమ్
పునరపిజననీ జఠరేశయనమ్
ఇహసంసారే బహుదుస్తారే
కృపయాపారే పాహిమురారే॥ భ॥

శ్లో. యావద్విత్తోపార్జనసక్త
స్తావన్నిజపరివారోరక్తః
పశ్చాజ్జీవతిజర్ఝరదేహే
వార్తాంకోపిన పృచ్ఛతిగేహే॥ భజ॥

శ్లో. యావత్పవనో నివసతిదేహే
తావత్పృచ్ఛతి కుశలంగేహే
గతవతివాయౌ దేహాపాయే
భార్యాబిభ్యతి తస్మిన్కాయే॥ భజ॥

బైరా—బాగు బాగు శ్రీరామధ్యాన శ్లోకముల రెంటిని పాడుము!

కబీ-శ్లో॥ కస్తూరీఘనసారకుంకుమలసచ్ఛ్రీచందనాలంకృతం
కందర్పాధికసుందరంఘననిభం కాకుత్స్థవంశధ్వజమ్
కల్యాణాంబరవేష్టితం కమలయాయుక్తం కళావల్లభమ్
కల్యాణాచలకార్ముకప్రియసఖం కల్యాణరామంభజే॥

శ్లో॥ రామం రాక్షసవంశనాశనకరం రాకేందుబింబాననం
రక్షోరిం రఘువంశవర్ధనకరం రక్తాధరం రాఘవమ్
రాధాయాత్మనివాసినం రవినిభం రమ్యం రమానాయకం
రంధ్రాంతర్గతశేషశాయినమహం రామంభజే తారకమ్॥

బైరా—ఓహో! ఏమోయి! నీగానకళానిపుణత్వము.

కబీ—(వినిపించుకొనకయే తన్మయచిత్తంబునఁ బాడఁదొడఁగును.)

కీర్తన - రాగం పూరికళ్యాణి తాళం ఏక!

గాలిబొందిలోఁ - గదలుచున్న తటి
చాలఁగనందఱు - గుశలమనుగుదురు
కాలముదీఱిన - గాలినిలచుతటి
నాలియుభయపక్ష - కళేబరముఁగని
మనసా గోవిందుని - భజింపుమా
ఘనమగు మాంద్యము - విడుమునూమ్మాటికి
మనకుఁగాలమా - సన్నంబైనను
మసలనోటులు - రక్షింపరువినుమా॥
జయ రమారమణ గోవిందో హరి!

(చప్పునఁగన్నులుదెఱచి నలుదిశలవీక్షించి)అయ్యో!అయ్యో! ఎంతఘోరకార్యముల కొడిగట్టినారు? హా! భగవానుఁడా! ఆగోధుము లు తిరుగలిలోఁబోసి పిండిచేయుచున్నారే, ఎంతబాధ నొందుచు న్నవో గదా? దయామయా! పరాత్పరా! సంసారచక్రంబున సుడిన డియున్న నేనును గూడ నిట్లువినాశమందవలసినదేనా? ఇందుకేదయి న సాధనముఁ జెప్పి యీ గోధుమలకాబాధ నివారణముఁ జేయ లేవా? హా! చూడఁజాల! చూడఁజాల! చూడఁజాల (అని విచారమున మూర్ఛాగతుఁడగును.)

బైరా—పాపమీతఁడు మూర్ఛాగతుఁడై పడియున్నవాఁడు. కారణ మేమియో తెలియకున్నది. తత్వములను బాడుచుఁ దన్మయ త్వమున స్మృతిదప్పి యుండును. ఆహా! ముందీతనికి శీతలోప చారములఁ జేయుట పాడిగదా?

(అనునంతలో తెఱదింపవలెను.)

## తృతీయరంగము.

కబీ— హే పరమేశ్వరా! నాకడనున్న ద్రవ్యంబంతయు బూర్తియై పోయినదని నీ మాయచే వీరలను సృజించి నాకడకుం బుచ్చితివా? అరచేత నరకానేనిలేని దీనదశయందుంటినని యెఱింగియు నీరీతి నొనర్చుట నీదాసుని బరీక్షించుటకే గదా? నిన్ను నమ్మినవారికి దారిద్ర్యమే సాక్షియనుమాట నిక్కువమని లోకప్రసిద్ధమే. ఎందులకీ మాయావిలాసములు? చూడుఁ డీవేయి మంది బైరాగులును మా కాహారంబిడి రక్షింపవేని నీ గుమ్మముకడఁ జేరి ప్రాణంబుల వీడెదమని ప్రతిఘటించి పలుకుచున్నారు. దీనదయాళూ! అష్టైశ్వర్యములతోఁ దులదూఁగునప్పుడును, దుర్భరదారిద్ర్యము ననుభవించుచున్నప్పుడుఁగూడ నీవే యాధారంబని విశ్వసించి నీనామమంత్రపఠనంబునఁ దన్మయుఁడనై జరియించు నన్నీలాటివిషమపరీక్షలఁ జేసి యపఖ్యాతిపాలుఁ జేయుట నీకు ధర్మమేనా? ఆర్తత్రాణపరాయణా! నా భార్యమెడలోని మంగళసూత్రంబుఁదక్క నన్యమేమియు లేదు. దుర్భరపరాభవము జరుగనున్నది. ఈముప్పుదప్పింపవేని నీబిరుదంబులన్నియు నవ్యర్థంబులు. నీదాసుఁడనగు నాకుఁ గలిగిన యగౌరవమున నీవు భాగముఁ బంచుకొనవలసినవాఁడ వగుదువు. దాసులను రక్షించుచుండుటవల్లనే దాసపోషకుఁడవైతివి. ఆర్తులమొఱలాలించుటచేత నేయార్తత్రాణపరాయణుఁడవైతివి. దీనులకు శరణ్యుఁడవగుటమూలముననే దీనశరణ్యుఁడవైతివి. ఆబిరుదావళినేల వృథా పాడొనర్తువు?

(తెఱలో)

య్యో! ప్రాణములు పోవుచున్నవయ్యా! చేతఁగాకున్నఁ బొమ్మనరాదా?

కబీ—అయ్యలారా! తొందరవలదు. ఆపప్రియత్నముమీఁదనే యున్నాను. మీ రొకముహూర్తకాల మోపికఁ బట్టవలయును, సంతృప్తిగభోజనంబులఁ బెట్టియే పంపుదును. ఆఁకటిబాధచే నంగలార్చుమిమ్ములను వృథాపంపుదునని తలంపఁబోకుఁడు. (తనలో) ఇప్పుడేమిచేయుదును ? (ఆలోచించి) చక్కనియూహాపొడఁగట్టినది. నాయింటిని గుదువబెట్టియైన వీరలఁ దృప్తింబఱచెదఁగాక. దైవమా! నాకోరిక నీడేర్పుము?

శ్లో॥ కస్తూరీతిలకం కపీంద్రహరణం కారుణ్యవారాన్నిధిం
క్షీరాంభోధి సుతాముఖాబ్జమధుపం కళ్యాణసంపన్నిధిమ్
కౌసల్యానయనోత్సుకం కపివరత్రాణం మహాపౌరుషం
కౌమారప్రియ మర్కకోటిసదృశం సీతాసమేతంభజే॥

(నిష్క్రమించును.)

## చ తు ర్థ ర ం గ ము.

(ప్రవేశము కబీర్ సుందరాదేవి)

కబీ—(మఱలఁ బ్రవేశించి) ప్రేయసీ! భగవానుని యనుగ్రహంబున నెట్టులెట్టులో వేయిమంది బైరాగులకు సంతృప్తిగా భోజనంబిడి పంపివైచితిమిగదా? కాని యిఁక వాగ్దానమును జెల్లించుకొనుటయే తరువాయియున్నది.

సుంధ—నాథా ! తమ వాగ్దానమేమి ?

కబీ—సుందరీ! ఏమనిచెల్పుదును.

గీ. సరుకునిచ్చెద నీకిష్ట । చాలిసంత
నిల్లుకుదువఁగఁ బెట్టెద । వేల నీదు
భార్యనొకరాత్రి । నిద్రకై పంపుమన్న
సరియెనని మాట నిచ్చితి । వరలతాంగి.

సుంద — (చెవులుమూసికొని) రామ రామ ! నాథా ! ఎంతమాట ? అగ్నిహోత్రుని సాక్షిగా వివాహమాడినకాంతను, దనపతినే ప్రాణమానధనంబులని నమ్మికొని చరించు యువిదను, సదా శ్రీహరినామసంస్మరణచిత్తయగు మానవతిని పరులకడకనుపుటకు మీరెట్టులసమ్మతించిరి? ధర్మాధర్మంబుల నెఱుఁగక నా మూర్ఖుఁడెట్టుల మిమ్మోరీతి నర్థించెను ? అయ్యో ! ఎంతటి విపరీతము!

చ. పరమపతివ్రతామణికి । భావ్యమె యీగతినాచరించుటల్
పరులెవరైన విన్ననెటు । వంటి ప్రమాదము సంభవించు, సు
స్థిరమయి నిర్మలంబయిన । దేహము సమ్మతిఁజెందు టెట్టులో
హరి యెటులాదరించు నఁడు । గంటదె కీర్తధరాతలంబునన్.

కబీ — దేవీ ! అటులఁగాదు. వినుము. ఎవ్వరికిద్దానిపై నెట్టివాంఛజనించిమనలను నర్థింతురో అట్టివారికోర్కెలఁ జేతనైనంత దనుకదీర్చుటయే నామతము. అదియుఁగాక నావస్త్రికుఁడట్టులొనర్చినఁగాని వెచ్చంబులీయనని గట్టిగావక్కాణించె. అందుల కొప్పకుందునా? వేయిమంది సాధువులను బాధించినవాఁడనగుదును. నాబాధకైన నోర్చుకొందును. నీపతివ్రతాధర్మవిరుద్ధకార్యమునకైన నంగీకరింతును. తుదకు మనయందటిప్రాణంబులర్పించుటకేని సంసిద్ధుఁడనగుదు కాని:—

గీ. ధరఁబరోపకారార్థమి । దంశరీర
మనెడి ధర్మంబురిత్తఁజే । యంగనామ
నంబుసమ్మతిఁజెందునే । యంబుజాక్షి
వర్తకునికోర్కెఁదీర్పఁద । ప్పదయెనేను.

కాఁబట్టి నాయందుభక్తిఁగలదానవేని మదీయాజ్ఞ నాదలధరిం

చినేఁడు దివ్యాంబరభూషణాలంకృతనై సిద్ధముగనున్నచో నాభుజపీ ఠినధిష్ఠింపఁజేసికొని యానర్తకునియింట దిగవిడిచివత్తును. చేసినవా గ్దానమన్యథా మొనర్చుటకు నాచిత్తంబంగీకరింపదు. వినుము. తొల్లి రాముండు లక్ష్మణుని గుమ్మముకడఁ గావలియుంచి యమునితో సం భాషించుచుండ దుర్వాసులువచ్చి లక్ష్మణుని లెక్కసేయక లోనికిఁబో నుద్యమింప లక్ష్మణుఁడు తనప్రాణములకైనఁ దెగించి దుర్వాసునివిడ చె. అట్లురామానుజుఁడు వానిని వదలకున్న సహజకోపియైన దుర్వా సుఁడు ఘోరంబగు శాపంబొసంగకుండునా ? పోయినఁ దనయొక్క ప్రాణమె పోవునను మనోధైర్యమేగదా! కాఁబట్టి

గీ. అడఁగుఁగాక యశంబుఁదో । ప్పకనుగాక
రౌరవంబను నరకంబు । ప్రాప్తమగును
గాక దుర్భరతమమైన । కష్టచయము
వీడఁజాలను నాపట్టు । వీసమేని.

సుంద—(తనలో) పరమేశ్వరా! నాపాతివ్రత్యమంతయు బూదిపా లుగావింపఁ దలంచితివా ? దేవా ! దీనదయాళూ ! ఆనర్తకున కిట్టికౄరవాంఛ యేలజనించె! ఇదియంతయు నీమాయవల్లనే గదా జరుగుచున్నది ? నాయట్టి యుత్తమకాంత నిట్టియా పాట్లపాలుఁ జేయుట నీకు ధర్మమా! సర్వలోకాధారా! సన్ని ట్టివిషమపరీక్షఁ జేయుచుంటివి ?

మ. వెనుకన్ గోయియు ముందు బావియు ప్రాప్తించెన్ గదా కష్టముల్
విని యానర్తకునింటి కేగితినయే । నిర్మానభంగంబుఁ గ
ల్గును నాపెన్మిటిమాట దప్పిన మహా । ఘోరంపు పాపంబు వ
చ్చును యింకెయ్యదిధర్మమై నలుపవచ్చున్ తోఁచదయ్యెన్ గటా!

కబీ—సుందరీ! ఏమి యాలోచించుచున్నావు?

సుంద—నాథా! ఏమియులేదు. ఉత్తమపతివ్రతాలలామనైన పరుని తోఁ సాంగత్యంబున కెట్టియ్యకొందునా దైవమా! నాగతి యెంతకుఁ దెచ్చితివని వగచుచున్నదానను.

కబీ—శాంతామణీ! వగచి యేమిప్రయోజనము? మించినదానికి మనమేమి చేయఁగలము? ప్రేయసీ! నిజముగా నేనాసమయం బున నందుల కొడఁబడకున్నచో నాబైరాగులను సత్కరించి పంపుటకు వీలుకలుగునా? అంతియెఁగాక నీవిప్పుడు భయప డనేల? చూడుము వాని మాహాత్మ్యము. నీకు దగునరీతిని బు ద్ధిజెప్పుట కదియొకమంచి మార్గమేగదా యని యందుల కంగీకరించితిఁగాని నీపాతివ్రత్యమునకు భంగము కలుగఁజేయ నలెననెడి తలంపు నాకు మాత్రము గలదా?

గీ. పాపులనుబట్టి శిక్షింపఁ బైనదండి
ధనుండొకండు గలండుగ దా నవాబు
ఏలఁ జింతవహించెదు? బేలవగుచు
లేవు! మనపట్ల రాముండు లేకయున్నె?

సుంద—నాథా! మదీయ పాపపుణ్యంబులయందు సమభాగంబును బంచుకొను మీకు మాత్రమీపాటిఁ దెలియకుండునా! కాని హైందవాంగనల కిదియొక మచ్చయగునేమో యని భయ పడుచున్నదానను. పవిత్రవంతమైనయార్యావర్తమునకుఁగళం కముఁ గూర్చినదాన నగుదునని భీతిల్లుచున్నదానను. కులధర్మం బుల మలినపరచినదాననగుదు నని విచారించుచున్నదానను. శ్రీరామ నామసుధారసంబును దనివిఁదీఱఁగ్రోలు మీయట్టి పరమభాగవతోత్తమునకు ధర్మపత్నినైన యిట్టి ఘోరకృత్యం బునకు నకమముఁబట్టుకొనుచు మీకీర్తి నమగంటఁజేసినదానన

గుదునని గుందుచున్నదానను. నా యీ చెడుకార్యంబునకు ఘోరరౌరవంబను నరకకూపంబునం బడి యెన్ని మన్వంతరములు ఘోరశిక్షల బాలుగావలసివచ్చునో యని పరితాపపడుచున్నదానను. ఇన్ని విధములగు నాందోళనములతో నిండియున్న నామనంబునసిది యుత్తమ ధర్మపథమని సమర్థించుకొనలేకుంటిని. దేవా! నిరంతరసాధుజనపోషకులగు మీరు, సంతతసన్మార్గావలంబకులగుమీరు, సతతశ్రీహరినామ సంకీర్తనాపరులగు మీరు, అనవరత ముముక్షుమార్గ సంపాదితాభిలాషులరగు మీరు నాకు విధించినకార్యము గౌరవమైనదే కానిండు; హీనమైనదే కానిండు; హైందవాంగనకుం బతియే దైవముగా నదిరస్కరించఁగూడదు. కాన,మీయాజ్ఞానువర్తురాలనై నవ్వభూషణాలంకారశోభితనై, మృదుదుకూలధారిణినై,యావర్తకుని పాదసాన్నిధ్యంబున కరిగెద. ఆవంతయేని దోసంబులేక యింతవఱకు మీచరణసేవయే సకలమ్మని భావించు నన్నావర్తకుఁడు వీక్షించినతోడనే యాతనిహృదయంబు మాఱునట్టుల మీదైవభక్తియే నన్నుగాపాడుఁగాక. శ్రీరామచంద్రుని పవిత్రనామపఠనమే నన్నుఁ బాలింపఁగాక. నాపతివ్రతాధర్మప్రవర్తనకు, మీవాగ్దత్తమున కెవ్విధిని భంగముగాకుండ నారామభద్రుఁడోముఁగాత! నాథా! ఒకవేళ దైవోపహతురాలనై నన్నావర్తకుఁడే స్పృశియించుట కటస్థించెనేని జగన్మాతయగు సీతాలలామను హరియించిన రావణాసురుఁడు, పరమపతివ్రతాశిరోమణియగు దమయంతిని మోహించిన కిరాతుఁడు, ఉత్తమచారిత్రయై పరిభవక్లేశానలంబున మ్రగ్గియున్న ద్రౌపదీదేవిని ముప్పతిప్పలఁ బెట్టిన కీచకుండు నేమైరో వానిగతియునట్లేయగుఁగాక. రామమూర్తి నాపాలిటనుండఁడా? జగదభిరాముఁడు నా జన్మంబుఁ దొలంగింపఁడా!

ఇంతదనుక మీచరణసేవజేసిన నాపతిభక్తి నన్నుఁ బాలింప దా! మనల దయామయుండు నిర్నిమిత్తంబుగ నిట్లుల వేధించు చుండెనని దలంపకుము. నాపాతివ్రత్యమునకు భంగము వా టిల్లునని సంశయింపకుము. దేవా! సెలవొసంగినఁ బోయెద. వచ్చెద. కాలముగూడ సమీపించుచున్నది.

కబీ—దేవీ! ఇప్పుడుకదా నేను ధన్యుండనైతిని. నాకు విచారమేటికి? నాదుదైవంబగు శ్రీరాముండు నాహృదయఫలకంబునఁ జేరి యివ్విధి వాగ్దత్తంబొసర్పంజేసి నీకుపదేశింపజేసి, నిన్ను బంపు చుండఁగా మనకువిచారింప నవసరముండునా? ఇంతకును మాన పులేమి? భగవంతుఁడేమి? ఎవ్వరైనను కర్మానుభవమును దా టలేరుగదా! నీవొంటరిగా బోనేల! నిన్నానర్తకునియింటివఱ కును సాగనంపియే వచ్చెదను. నడువుము.

శ్లో॥ శత్రుఘ్నో వ్యజనాంకితోపి భరతః పార్శ్వద్వయే పశ్చిమే
ఛత్రం చామరసంయుతం కలితవాన్ యం సేవతే లక్ష్మణః
మూలే కల్పతరోర్విమాన విలసన్మాణిక్య సింహాసనే
పద్మాసస్థముని సేవితం రఘుపతిం సీతాసమేతం భజే॥

(నిష్క్రమించుదురు.)

పంచమరంగము.

(ప్రవేశము-విష్ణుమూర్తి)

సెబాస్, భక్తుఁడన్న కబీరే భక్తుఁడు. మనోధైర్యమునందితని కెనయగువారలీధరామండలంబునఁ గలరే!

సీ. పితృభక్తిఁ బుత్రస్తి । వెచ్చమైపోయి పై
 పాలేనినాఁడేని । సడఁగఁబోదు

పెక్కు సాధువుల్ । వెతలి యన్నముఁబెట్టు
 మంచు వేధింపఁ జ । లించఁబోడు

తనభార్యసౌందర్య । మును వర్తకుండు గోర
విధికృతంబునకింత । బెదరంబోఁడు
దొమ్మిగావచ్చి యా । తురకలు చెలరేఁగ
దిగులుబొందుచు వెను । దీయంబోఁడు

గీ. మతవిషయవాదమునఁ దన । మాటనెట్టు
లేనినెగ్గింప ధైర్యముం । బూని యితఁడు
నాదుమహిమంబుఁ జాటుచు । న్నాఁడు భగవ
ఖండమున కీర్తి సద్దెసల్ । గ్రమ్ముకొనఁగ.

ఇట్టి యీకీర్తివంతునకుఁ దగిన యా సుందరాదేవి పతివ్రతాత్వమహిమ మెంతయుఁ గొనియాడఁ దగినది. ఆహా! ఏమి యిల్లాలు.

సీ. పతిమాట జవదాట । సతినకుఁ గతిలేద
టంచు నెంచెడి మహా । తాత్మురాలు
రాత్రింబవళ్ళు శ్రీ । రామ శ్రీరామ యం
చును జపించుచునుండు । యనఘురాలు
సాధులంబూజించి । సంతృప్తిగా నన్న
మును బెట్టి పంపించు । పుణ్యురాలు
పనియెంతయున్నఁదా । స్వయముగాఁ జేసుక
నోడలుదాచని యట్టి । యోగ్యురాలు

గీ. సత్యవాక్పాలనంబె మో । దంబు దైవ
భక్తియే శాశ్వతానంద । పదమటంచు
నమ్మిచరియించు చెంతో మో । దమ్ముఁగూర్చు
యీసతీమణిమించు వా । రిలనుగలరె.

ఎన్ని విధంబులఁ బరిశోధించినను జలింపని వీరి ధైర్యమేమన

వచ్చెను! నామహిమచేత నావర్తకుండు దుర్వాంఛాలంపటుండైనను యమ్మానవతి పాతివ్రత్యమునకు భంగము రాకుండ గాపాడితి. కొత్వాలువేషంబు ధరించి వర్తకునికి ప్రాయశ్చిత్త మొనర్చితి. ఈదంపతుల కీర్తిచంద్రికలు నలుదిక్కుల విడంబించులాగున బరమభాగవతోత్తముండైన కమాలుదాసుని వీరి గర్భంబునం దుద్భవంబగులాగొనరించితి. పోనిమ్ము. అబ్బాలకుని మనోధైర్యంబునం దేమేని కళంకమున్నదేమో యని బరీక్షించితి గాని నాప్రయత్నంబులే వ్యర్థంబులై పోయె. అతని మహిమాతిశయ మెంతయు నచ్చెరువు గొలుపుచున్నయది.

గీ. విగతజీవుఁడైన । విప్రబాలుని జూచి
గోలి దెమ్మటంచు । గోలపెట్టి
చేయిఁబట్టిలాగ । శీఘ్రమ్ముగా వాఁడు
లేచికూర్చునె నిద్ర । లేచినట్లు.

అట్టి ప్రజ్ఞాన్వితుండగు నబ్బాలకుని కిప్పుడు ద్వాదశవర్షంబులు సమాపించినవి. కాఁబట్టి వీనికి రామనామమంత్రోపదేశ మొనర్చి యంతర్ధానుండనై పోయెదఁగాక. అదుగో! కమాలియే వచ్చుచున్నాఁడు.

(ప్రవేశము-కమాలు.

కీర్తన-ధన్యాసి ఆది.

రామనామకీర్తనకుమించిన ॥ దేమున్నది యిలనోమనసా
నేమముతో రఘురాముని గొలిచిన ॥ పాములుదొలగెడి
నోమనసా॥ రా॥

1. నాదబిందు కళకాధారంబయి । నాణ్యంబయి పరమార్థంబయి
యభేదవృత్తి మెలఁగినచో నీకది । విపులంబగుజ్ఞానం బిడును
గద॥ రా॥

విష్ణు—బాలకా! నీ వెవ్వరవు?

కమా—అయ్యా! నేనా? కబీరు కుమారుఁడను. కమాలనువాఁడను.

విష్ణు—నీకీ కీర్తన లెవ్వరు నేర్పిరి?

కమా—మాతండ్రిగారే నేర్పిరి.

విష్ణు—ఉపదేశ పూర్వకముగా నేనా?

కమా—లేదు. నిరంతరంబు నాయన పఠించుచుండుటచే నలవడిన కతంబున గానం బొనర్చుచుంటిని.

విష్ణు—ఓయీ! నీవు కడు బుద్ధిమంతునివలెఁ గనఁబడుచున్నాఁడవు. కాన నేనొక పరమార్థ మెఱిఁగింతు వినెదవా?

కమా—మహాప్రసాదము.

విష్ణు—బాలకా! నీజనకుఁడు శ్రీరామ భక్తుఁడు. నీతల్లి మానవతీ శిరోమణి. అట్టి సుగుణాఢ్యులగర్భంబున బుట్టిన నీజన్మ మతిపవిత్రమైనది. తండ్రిమూలమున గర్మక్షేత్రమునఁ బఱఁగునియ్యార్యావర్తము ధన్యతఁగాంచినది. కాని, యింక నక్కడక్కడ మతద్వేషంబులు, పరమతానుసారణాది దుర్వాంఛలు, సదాచారవ్యతిరిక్త కార్యాచరణములుగలవు. అట్టివానిని నిర్మూలన మొనర్చి దేశమును సర్వోత్కర్షాభివృద్ధిఁ జేయవలసినభారము నీయందుఁ బెట్టుచుంటిని. నే నెవ్వఁడనని దలంచుచున్నాఁడవో? ముప్పదిమూఁడుకోట్ల దేవతల కధినాథుఁడనై, పదునాలుగు జగంబులఁ బాఱుబత్తెంబుఁ గైకొను విష్ణుమూర్తిని. భక్తులను బరిశోధించుటయు, దుండగీడుల నంతరింపఁ జేయుటయు నావిధి. నీయట్టి సదాచారసంపన్నులనునిమిత్తమాత్రులుగ నియమించి యీధరాచక్రంబును నడిపించుచుందును. నిరంతరమస్మదీయనామపఠనాసక్తులైన నీయట్టి పరమభాగవతశిఖామణుల కప్పుడప్పుడిట్టులనే దర్శన మొసంగి వారి మూలమున లోకమున కుపదేశములఁ జేయించుచుందును. నీజనకుఁడింక

సంసారమున నుండఁబోఁడు. సకలయాత్రిల సేవించును. తాగుబోతులను, విటులను, సత్యవిదూరులను, చోరులను, దేశ ద్రోహులను, మాతృవంచకులను, పటాటోపులను, ఆర్యమత సాంప్రదాయ విరుద్ధప్రవర్తకులను, ఇహలోక సౌఖ్యలోలురను, లోభులను, కసాయిలను, దేవాదాయాపహరణపరాయణులను, జూదరులను, మూర్ఖులను, సదాచారములయందుఁ బ్రవేశపెట్టి భరతమాత విచారమును బోఁగొట్టుటకై బయలు వెడలనున్నవాఁడు. నీజనకుఁడున్న సామాన్యుఁడుగాఁడు. వినుము. ఈభారతీయుల మూర్ఖత్వంబునకు వగచుచు దేశమాత్ర కొండొకప్పుడు హిమాచల శృంగింబునఁ జేరి కన్నీరు మున్నీరుగా విలపించుచుండ కిరాత భిల్లీలు ప్రత్యక్షమై శుకులవారికిబిడ్డనై మహమ్మదీయమతంబున నుద్భవించి శ్రీరామభక్తుఁడై హిందూ మహమ్మదీయ సమ్మేళన మొనఁగూర్చి దేశదారిద్ర్యమునుఁగెంటఁ జేయునని చెప్పి యోదార్చి యంతర్థానమయ్యె. ఆ శుకులవారే మీజనకుఁడు. నీ తండ్రివలన దేశమునకుఁ జాలసేవఁ జేయించవలసియున్నది. నీవు నీతండ్రికిఁ జేదోడువాదోడుగ నుండవలయును. కాని, నీవు నాకొక్క వాగ్దత్తముఁ జేయుము. వివాహమును జేసికొనసని బలుకుము.

కమా—దేవా! వివాహముఁ జేసికొనను:-ఇదే వినుండు.

గీ. అస్ఖలిత బ్రహ్మచారినై । యనవరతము
దేశసేవకుఁ గడఁగిని । దివ్యనామ
పఠనమునఁగాలమున్బుచ్చు । వాఁడఁగాని
ఘోరసంసారమునఁజిక్కు । కొనను దేవ.

విష్ణు—ఇప్పుడునీవుఁ జేయఁదగినకార్యము లనేకములు గలవుసుమా? అందునకు.

గీ. సత్యవాక్పాలనంబును । శాంతి, దాంతి,
ముఖ్యముగనున్నఁగాని నీ । మూలమునఁ బ్ర
పంచమున మానవులు నీతిఁ । గాంచఁబోరు
గాన జాగ్రత్తతోనుంచ । గావలయును.

నేనింకఁబోయెద. నేను చేయవలసిన కార్యంబు లనేకములు గలవు. తొలుదొల్త నీతండ్రిని సంసారమునుండి తొలఁగించి నీతల్లికి గాన్పడి విరాగసూత్రంబులఁ దెలిపినఁగాని వీలులేదు. ఈపరమార్థంబులు రహస్యంబుగ నుంచుకొనవలయునుసుమా?

కమా— దేవా! చిత్తము!

(విష్ణువు నిష్క్రమించును.)

కీర్తన- రాగం జంఝూటి, ఆదితాళము.

కమా—

శ్రీపతినీపద-సేవకుఁడనునను

కాపాడుము సతతము-కనకాంబరధరా॥ శ్రీ॥
శబరినిగాచిన యభయమొనాకిడి
శుభములొసగుమయ్యా సుందరరూపా॥ శ్రీ॥
రావణమదహర రణరంగభవ
యే వెతగలుగక దేవా! బ్రోవుము॥ శ్రీ॥

(నిష్క్రమించును.)

# భక్తకబీర్.

## పంచమాంకము.

### ప్రథమరంగము.

కబీరుని గృహము.

(ప్రవేశము సుందరాదేవి, కబీరు.)

కబీ—సుందరీ! జగన్నాటక సూత్రధారుఁడగు భగవానునకు నేఁడు గదా మనపైన సంపూర్ణానుగ్రహము గలిగినది! నాఁడును? ఎన్ని విషమపరీక్షల జరిపెనో.

గీ. సాధువులఁబంపి మనము భి । క్షులనుజేయఁ
గలుగుదుమొ లేమొయను పరీ । క్షలను సలిపె
నీపవిత్రచరిత్రము । దేపగిదిని
నున్నదోయని పరీక్షించె । నోపడంతి.

అంతటితో విడువక మనచిన్నికుమారుఁడగు కమాలుని మొండెముగఁ జేసెఁగాని మన మాతని నేయాశ్రయించుకొని యున్నవారమగుటచేతనే మన మనోధైర్యంబున కచ్చెరువంది.

ఉ॥ తానెసహాయభూతుఁడయి । తానెజవేర్చె సమస్తకార్యముల్
మానినిభక్తవర్గము కరి । ముంబును దప్పకయాతనిన్ సదా

మానసమందు నొల్చెదరో । మానుదురో మదిదూరుచుందురో
నానిజమున్ గ్రహించునహా । హాపరమాత్ముని వింతచెయ్దముల్.

సుంద—దేవా! నేనును ఆసంగతియే చెప్పవలెనని యనుకొనుచుం డఁగా తామేసెలవిచ్చిరి. కడచినరేయి శ్రీరాముండు స్వప్నంబున సాక్షాత్కరించి యిట్లనియానతిచ్చె. భక్తురాలా! ఇప్పుడే నీ పెనిమిటితో సంభాషించివచ్చితి. సర్వసంగపరిత్యాగియై గృహంబువిడచి పుణ్యతీర్థంబుల సేవించుచుఁ దోవనుద్యమున దురాచారుల సదాచారులఁ గావించుచు మదీయ నామపఠన ప్రభావం బెఱింగించుచు.

మ. విపులంబై ధర నాక్రమించిన తమ । ద్వేషంబులన్ మాన్పి ని
ష్కపు దేవుం డొకఁడేయటంచుఁ దెలియం । గాఁ జెప్పియిట్లేనిపా
పపుపోకన్ బడిపోవు దేశహితముల్ । భావంబునం దెంచి నా
కృపఁ గైకొంచు జనాళికెల్ల అఖిలం । సేనచ్చ బోధింపుమీ.

అని మీకనుజ్ఞ నొసంగెనఁట.

కబీ—దేవీ! పరమాత్ముని మహిమ మెంతటిది! అంతియేగాక నీలాగు నుఁగూడఁ జెప్పె. ఓయీకబీరూ! నాకు నీవు నిష్కామము గు భక్తుండవు. బాల్యదశనాఁటఁగోలె నేమఱక నన్నుఁ గొల్చినధన్యుఁడవు. నీయందు నాకు పరిపూర్ణానుగ్రహముఁ గలిగె. అనుభవించవలసినదంతయు ననుభవించితివి. వంశపవిత్రుండైన కొమరుండు జనించె. నీకీర్తియాచంద్రతారార్కము ధరామండలంబున నిలచులాగున జేయఁగలధీరుండు నీకొమరుం డవివాహితుండై దేశహితార్థమై తన ప్రాణంబును ధారవోయులాగున ప్రమాణంబుఁ గైకొంటిఁగావున నేఁటితోడ నీయసారఘోరసంసార సాగరంబునుండి యీవలఁబడుము. ప్రబోధకుఁడవు కమ్ము.

గీ. కొలందికాలములోన ని । శ్చలమనస్సు
తోడ నను నమ్మి గొల్చెడి । వాఁడుబుట్టు
వానికి గురుండనై నా ప్రి । భావములను
దెలిపి యుపదేశకుఁడ నౌచు । వెలయువలయు.

అనియానతిచ్చెఁ గావున నింకేఁ! నీకు వేఱుగాఁ దెలుపఁదగిన దేమున్నది? సర్వంబును సర్వసాక్షియగు భగవంతుఁడే దెలిపె. నేనిప్పుడే సన్న్యాసినై యాత్రార్థుఁడనై బయలువెడలెద. నీవునంబునఁ బెక్క దక్కి వైరాగ్యమవలంబించి సదా శ్రీరామచరణారవిందంబుల భజియించుచుండుము. ఇప్పుడే వచ్చెదను. అని;

(కీర్తన — కన్నడ, రూపకం.)

నాదుజన్మ సార్థకంబాయె - నమ్మిగొల్చుట శ్రీరాముని
పాదపద్మము లబ్బగిపోయె - నానందము ధన్యమయ్యె నా॥

(నిష్క్రమించును.)

సుందరా — ఆహా! జగదుత్పత్తిస్థితిలయకారణభూతుండగు సప్పరమాత్ముని యనుగ్రహము సంపాదించినవారి జన్మమే జన్మము. అనుచుఁ గబీరులవారింటిలో మాటిపోయిరి.

గీ. తావిబట్టుచుగట్టి జం । కినొకజోలెఁ
బెట్టుకొని రామచంద్రు ప । విత్రనామ
మును స్మరించుకొనుచు వచ్చె । డిని బలాత్క
రించెదిశివుండు సాక్షాత్క । రించినట్టు,

(తో అ లో)

మనసా శ్రీరాముని నామము భజింపుమా నిరతంబా
తని కృపచే మోక్షమనవి! తప్పక లభించునీకు॥ మ॥

2. కపటవేషధారులయి జ । నంబుల మోసముం బొనర్చెదు
తపసులఁగని భ్రమఁ జెందుము । కృపజూపెడు హరినెప్పుడు॥మ॥

సుంద—నాథా!

కబీ—సుందరాదేవీ! నన్నింక నాథాయని పిలుతువేల?

3. నాథుఁడెవ్వఁడు, భార్యయెవ్వరు । నాకు నీకు సంబంధమేమి
యీధరవీడిపోవునప్పు । డెవ్వరు వెనువెంట వత్తురు॥ మ॥
తల్లీ! అట్టి మమకారంబులు వదలి నాకుఁ దొలి భిక్షఁ బెట్టి పంపుము.

సుంద—చిత్తము. (అని భిక్షఁబెట్టు)

కబీ—ఓ పరమవిశుద్ధురాలా! ప్రపంచమంతయు మిథ్య. పరమేశ్వరుఁడిట్టుల కపటనాటకంబుల నాడించుచుండునే గాని యొకరికిని వేరొకరికిని సంబంధమేమియు లేదు. సతులెవ్వరో, సుతులెవ్వరో, ఆప్తులెవ్వరో, యివ్వి రిత్తమాటలు. బొందిలో నూపిరున్నంతదనుకనే వారువీరుఁ గుశలమడుగుదురు. దవ్వంగ గాలియు వదలిపోయిన వెంటనే సన్మృతకళేబరంబుఁ గని భార్యయు భీతిఁ జెందును. ఆసమయంబున మన కాగమేమగును? ప్రేమానుబంధము లేమగును? కాన నెవ్వరికి వారే యనుచు పరమార్థంబును ముడివైచుకొని శ్రీపరమాత్ముని భజించుకొనుము.

సుంద—మహాప్రసాదము. దేవా! అదిగో కమాలు గాఁబోలు వచ్చుచున్నాఁడు.

(కమాలు ప్రవేశము.)

కమా—ఓహో! కబీరుదాసులవారు నేఁడు పరమాత్మునిఁ బోలుచు యాత్రార్థియై గాఁబోలు వెడలుచున్నారు. దేవా! వందనంబు.

కబీ—బాలకా! నీవు పవిత్రుఁడవు, వేదాంతసారసంగ్రహుఁడవు. శ్రీ జగదీశ్వరుని యనుగ్రహంబునఁ బడసి సంసారసాగరంబును దరించి యీవలఁబడి కృతార్థుఁడవై పోవుచుంటివి. నీకుఁ దెలియని రహస్యంబు లేమియు లేవు. కావున భగవానుని యనుగ్రహపాత్రుండవై వానియాజ్ఞ నుల్లంఘింపక వర్తింపుము.

కమా—మహా ప్రసాదము.

కబీ—నేనింకఁబోయెదను.

శ్లో॥ కా తే కాంతా కస్తే పుత్రః
సంసారోయమతీవవిచిత్రః
కస్యత్వంవాకుత ఆయాతః
తత్త్వంచింతయ తదిహభ్రాంతః ॥భ॥

శ్లో॥ సత్సంగత్వే నిస్సంగత్వం
నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చలతత్త్వం
నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః ॥భ॥

(నిష్క్రమింతురు.)

## ద్వితీయరంగము.

(ప్రవేశము—భగవంతుఁడు.)

నావలసిన కార్యంబులన్నియుఁ దీఱినవి. కబీరునిఁబోలు భక్తుండగు రోహిదాసు నాకృష్ణావతారాభివర్ధనంబునఁ దన్మయుఁడైయుండు. ఈకబీరుఁడు రామావతారాభివర్ధనంబునఁ దన్మయుఁడైయుండును గాని యిరువురు నాయంశమువారేయనియు, ఆయవతారములు నావియేయనియు గుర్తింపఁజాలకున్నారు. నేనిప్పుడొక యంతర్నాటకంబును గల్పించి వీరిరువురకును వాదప్రతివాదములఁ బొసఁగించెద. వీరిత

గవుఁదర్శనాయకచరులగు విఘ్నేశ్వరుని, సూర్యుని, బ్రహ్మను, సరస్వతిని, శివుని, పార్వతినిబంపి యిదినిమిత్తముగా వారలకు వీరి సందర్శనమిప్పించెద. ఇందువలన ననేక కార్యంబులు నెఱవేర్చినవాఁడనగుదును. దేవతలకుఁగూడ మాయంతటివారు లేరను గర్వము సంపూర్ణముగ గలదు. నిజముగా దేవతలేయిట్టిగర్వంబునందుండ మానవకోటియొనర్చు విపరీతచేష్టలముల నబ్బురపడనేల? తామే యీప్రపంచమున కాధారభూతులమని విఱ్ఱవీగు యీదేవతల గర్వంబు సర్వంబు ఖర్వంబు గాఁగలదు. భక్తులకా దేవతల సందర్శనమిప్పించినవాఁడనగుదును. దేవతల కాపూర్ణమగు పరాజయము లభియించును. మఱియవింతచేష్టములాభక్తులకు బోధపడి యింకమీఁదట నభేదవృత్తితో మెలంగెదరు. ఇందువలన మానవులందఱు సమానస్వత్వములు గలవారనియు, నానిజస్వరూపమెఱింగిన వారలకు మతమంతయు నొక్కటియే యనియు బోధపడఁగలదు. ఓసకలదేవతలారా! ఒక్కపరి యిటురండు?

(పార్వతీ పరమేశ్వరులు, సూర్యుఁడు, బ్రహ్మ, సరస్వతి,
వినాయకుఁడు ప్రవేశము.)

కీర్తన-తోడి-రూపకం.

జయజయ గోకులబాల-జయజయగోవర్ధన ధర
జయజయ దానవభంజన-జయజయకరివరదాయక॥
తావకదర్శనమబ్బుట-ధన్యాత్ములమైతిమిమా
భావంబులు రంజిల్లెను-పరమపురుష వేద వేద్య॥జ॥
మమ్మిటకుఁబిలచిన కార-ణమ్మును దెలిపినచో వే
గమ్మున నెఱవేర్చె మో-దమ్మునుగూర్తుము కేశవ॥జ॥

విష్ణు—అమరులారా! పరమభక్తులైన రోహిదాసు కబీరుదాసులు శ్రీరామ కృష్ణావతారములనుగూర్చి వివాదమ్ము లాడుచున్నా

గు. వారివాదంబులు చెప్పుమాత్రనేని జగత్కంటకము సంభ
వింపునేమోయని భీతిగలుగుచున్నది. వారిరువురునుగూడ వా
దప్రతివాదముల నొకరికొకరు వెనుదీయువారు కారు. కావున
విఘ్నేశ్వరునిఁబంపి యీవాదంబుఁ దీర్చివమ్మనుఁడు. వానిచేత
నీకార్యంబు నెఱవేఱకున్నచో, సూర్యుఁడును, బ్రహ్మ, సర
స్వతి, పార్వతీ పరమేశ్వరులును, వరుసగా వారికడకేఁగి
వాదంబు నివారింతురు. అప్పటికేని వారు శాంతింపకేని యు
వ్వాలి కార్యంబును నేనే నెఱవేర్తును.

బ్రహ్మ—శంకరా! ఈస్వల్పవాదంబున కింతటుగావలయునా?

విష్ణు—అట్లనకుఁడు, భక్తాగ్రగణ్యుల నొప్పించుట సుంభసాధ్యము
కాదు. సహేతుకరములగు వాదప్రతివాదములలో దగవులఁ
జెప్పుట దుష్టము. అందునను మహాభావులమనసంబులఁ ద్రిప్పఁ
జాలము. ఎవరివాదమును వారు సమర్థించుకొనుటకై పెనుఁగు
లాడుదురు. కబీరు సామాన్యుఁడని తెలంపఁబోకుఁడు. పరమ
తపోనిధియైన శుకులవారి యంశమున జనించినవాఁడు. కర్మక్షే
త్రంబున వివిధమతంబుల నేర్పఱచుకొని జాతిమతకక్షలఁజెం
చుకొని అధోగతిలోనున్న వారిని సముద్ధరింప నవతరించిన పు
ణ్యమూర్తి. ఏమిశంకరా! నీకుఁ దెలియదా!

శంక—వాసుదేవా! తెలియకేమి? నీవు చెప్పినచొప్పున వర్తింతుము.
తొల్లి భరతమాత నాతోడఁ గోలఁబెట్ట నీతో సంప్రతించి
యొనర్చినకార్యమేగదా యిది? ఇంతలోనే మరచితిమనుకొం
టివా? మేమింకఁబోయెదము?

విష్ణు—మంచిది పోయిరండు. నేనిప్పుడే కమాలునికడ కరిగి వానికిఁ
జెప్పవలసిన యంశములు జెప్పివచ్చెదను.

(అందఱు నిష్క్రమింతురు)



# భక్తకబీర్.

## షష్ఠాంకము.

(ప్రవేశము రోహిదాసు, కబీరుదాసు)

రోహి.—దేవా! తాము విష్ణుభక్తులయ్యు శ్రీకృష్ణమూర్తిని ధ్యానింపకున్నారేల?

కబీ.—నీప్రశ్న మహా విపరీతముగనున్నది. జన్మనిర్మాణరహితుండగు వానికి విగ్రహముతేమి? ఈ దేవతార్చనమేమి?

రోహి.—అయ్యా! ప్రపంచమునకు జన్మనిర్మాణముగా నిర్ధారింపుచున్నాడా? న్యాయము! పిపీలికాదిబ్రహ్మపర్యంతముగల జంతువులును, శరీరవృద్ధిగాని వ్యాప్తి క్షేమంబులును, బ్రహ్మ, క్షత్రియ, వైశ్య శూద్రులను మానవకోటియును, జన్మనిర్మాతమైయుండ జన్మ విగ్రహారాధనము దోసంబని మీరు నిషేధింపవచ్చునా? ఆద్యంతరహితుండై, అవాఙ్మానసగోచరుండయి, నిరంజనుండై, నిర్వికారుండై, సర్వలోకరక్షకుండై దీనమందారుండైన కృష్ణమూర్తిదక్క సర్వోత్తముండైన భగవంతుండింకొక్కండు గలండా?

కబీ—మీకృష్ణుఁడు మొన్న మొన్న ద్వాపరము నందలివాఁడు. మా రాముఁడన్ననో త్రేతాయుగమునాఁటివాఁడు. చిల్లికజ్జాలను భోగించిపరులకొంపలఁదీసిన కృష్ణుఁడు పరబ్రహ్మమగునా? సర్వశబ్దవాచ్యమైన పరబ్రహ్మమే ధర్మసంస్థాపనార్థమై శ్రీరాముఁడుగ నవతరించి దుష్టసంహారముఁగావించి లోకకళ్యాణ మొనరించెనని శ్రుతిస్మృతులును, పురాణేతిహాసములును ఘోషించుచుండఁగాఁ దొంగకృష్ణుని నొకని జేర్చి యాతఁడే పరబ్రహ్మమందువేల?

గోపి—వేదవేద్యమగు పరబ్రహ్మమే శ్రీకృష్ణపరమాత్మయని శ్రీమహాభాగవతము చాటుటలేదా? రామునివంటివారు పదివేలమందియైనను మాకృష్ణునకుం జాలరు. నీవనినట్టుల రాముఁడే ధర్మసంస్థాపకుఁడైనచో, వేదపారాయణాదిగానముల బ్రాహ్మణజాతియందు జన్మించియుండును. క్షత్రియజాతియందు జన్మింపనేల?

కబీ—ఓయీ గోపాలదాస! దానిరహస్యమిది.

సీ. బ్రాహ్మణాన్వయమున జన్మ । బడసెనేని
పరశురాముఁడై యుండి । పాడిగాను
మంచిగుంటు లోకమ్ముఁడి । దుష్టులను వ
ధించుటకు క్షత్రియుఁడుగ జ । న్మించెనయ్య.

మా రాముఁడు మీకృష్ణునకుఁ బలె గొల్లయింటఁ బుట్టలేదుగదా?

గోపి—మాకృష్ణమూర్తి గొల్లలలోఁ బుట్టినను చతుర్భుజత్వాది స్వాంశములతో నవతరించినాఁడుగాని కేవలము మానవుఁడై పుట్టినవాఁడుగాఁడు. లెమ్ము రాముఁడు గొప్పవాఁడో, కృష్ణుఁడు గొప్పవాఁడో లోకమే సాక్షిభూతమైయుండఁగా మనకీ స్పర్ధావాగ్వ్యయమెందులకు?

కబీ—మహావిష్ణువుయొక్క శుక్లనీలకేశాంశముతో రామకృష్ణులై జనియించినట్లుగా గ్రంథములయందుఁ జెప్పఁబడియున్నది. శ్రీరాముఁడు విష్ణుమూర్తియొక్క యర్ధాంశమున నవతరించినాఁడనియు, నందువలననే యతనికి ద్విభుజత్వాద్యంశములు గలిగెననియు, మిగిలినది ముందు భరతుండను యంశమనియు, లక్ష్మణశత్రుఘ్నులొక్క యంశమనియు, ముఖ్యప్రమాణము లైన రామాయణాది గ్రంథము లుద్ఘోషించుచున్నవి. కాఁబట్టి రాముఁడు విష్ణుమూర్తియొక్క సంపూర్ణాంశమనుటకెట్టి సందియము లేదు.

రోహి—శ్రీకృష్ణమూర్తి గోవర్ధనోద్ధారణాది మహాద్భుతకార్యము లెన్నియో యొనర్చినాఁడు. శ్రీరాముఁడట్టివాని నొనర్చెనా?

కబీ—ఓహో! అద్భుతమైనకార్యమే? వినఁబడియున్నయట్టి నెత్తు [illegible] గష్టమేనా? శ్రీరాముఁడు తాఁకినంత దాని ప్రక్కరాలి నాతిగా నవియై యిమిలసిల్లెను? శ్రీరామభక్తు లనేకము [illegible] గుట్టలను దెచ్చి నీళ్లపైఁ బెండ్లరీతిఁ దేలించిరి. అట్టిఘనకార్యములు శ్రీకృష్ణుఁ డొనర్చినాఁడా?

రోహి—అవును. [illegible] మహాభక్తు [illegible] చేతఁగాఁబోలు.

సీ. అఘముఁ జేసి [illegible] దనకుస్త్రీ । హాస్యమున
ననిశిశుయొక్క నాఁ । యంబులేకఁ
బాటుకిసి గూల్చినాఁడట్టి । దారుణమును
కృత్యములొనర్చినాఁడె? మా । కృష్ణమూర్తి.

కబీ—[illegible] వాదించుచు మానుము.

గీ. తాపసుల హింసలఁ బెట్టి । పాపకృత్య
ములను బొనరింప రాక్షస । కులవినాశ
మునకు జనియించుటను దాట । కని వధించె
దానఁ గలిగెడి దోసమిం । తేనియున్నె॥

మీకృష్ణునకుఁ బలెఁ బాలొసఁగవచ్చిన నాతినిఁ జంపలేదులే.

రోహి— లోకమునందలి పసిపాపలకెల్ల ఱకు మాయావేషంబున బాలొసఁగవచ్చితినను మిషతోఁ దనపొట్టఁ బెట్టుకొనుచుండుటచే సంహరించెనుగాని వేఱుగాదు. దానియాథార్థ్యమెఱుఁగనేఱని నీయట్టియజ్ఞులట్టులనే తలంతురు. సర్వజ్ఞుఁడగు నమ్మహామహునకుఁ దెలియని విషయ మేమిగలదు?

కబీ— ఏమీ! కృష్ణుఁడు సర్వజ్ఞుఁడా?

గీ॥ అతఁడు సర్వజ్ఞుఁ డేయౌచు । నలరె నేని
గారణం బేమి? సాందీపు । కడను జేరి
విద్దెలఁ బడసినాఁ డిట్టి । సుద్దులేలఁ
జాలు మీకృష్ణుప్రజ్ఞలఁ । జాటు టేల?॥

రోహి— మీ రాముఁడు మాత్రము గురుశుశ్రూష నొనర్చలేదా?

కబీ— లేదు. తొల్లి సర్వశక్తుఁడయిన విశ్వామిత్రునికడ దాచుకొనిన బలాతిబలములను దివ్యవిద్యలఁ దృటికాలమున గ్రహించి తన్మహిమంబువలననే సర్వజ్ఞత్వంబును బొందినాఁడు. మా రామమూర్తి సకలవిద్యాపారంగతుఁడైనందులకు మీకృష్ణునకు వలె,

ఉ॥ గొల్లలయిండ్లఁ జేరి పెఱుఁ । గుల్ మఱి వెన్నయుఁ బాలుదొంగయై
కొల్లఁగఁ గోరిలేదు, తన । గొప్పను వ్యర్థముగా నొనర్చలే

వల్లరిగా జరించి కల । మందున దూషణాలందలేదు యే
వల్లనగాని రాఘవుని । వర్తనమిల్లాగ నాకుమర్యాదకో

మఱియు,

సీ॥ మన్మనవికారమున సీత । నూరాలి గొల్ల
వనికంపనుగూర్చి జనకజై । పాపువేసుచు
నర్తిలేను తిస్కరించి బర । బ్రహ్మమంచు
నదుగులేకుంచె మూర్ఖ । న్యాయమయ్య॥

రోహి——మీ రామునకు విషయమునక్కలేదు గాంబోలు. నా బట్టి యేనా?

సీ॥ వృద్ధతాపసునొకనిని । వెంబడించి
కానను బంధిలాపురముకడ । కలయ మున్ను
సీతక్కె రాఘవుడు వెన్న । సీతజాస్రు
కపిదానుని బ్రజ్ఞలం । నొక్కజేయు

కబీ——రాఘవుడు నాశ్రాంతియును బంధిలాపురంబున కరిగ లేదు. గురువులయాజ్ఞ నుల్లంఘింపరాదని గురుగన్యానాక్యము నశ్యా మిత్రునివెంట నేవలి.

మ॥ క్రిటిలోదానిని రెండుజేసి మిన్నగా । ధీశాత్మజకు నొసఁగియు
పాదదోశ్య క్షనిజాశ్చ లోకమున భీమా । పాలురాను రామునకు యే
కీటునకల్ పన్నగి లేదు భార్యకును మీ । కృష్ణానరేక దొంగనౌ
కుటిలాత్ముండని పేరుజెందడు మహా । శ్లోకీకలంబంబుమునగ॥

రోహి——మీ రాముడు బ్రాహ్మణభక్తుఁడనియు జగత్కళ్యాణసంధా యకుఁడనియు వర్ణించితివి గదా! అట్టి ధర్మమును విడిచి బ్రాహ్మణుండగు పరశురామునితో బోరుట ధర్మమని సెలవు దోయనున్నదా?

కబీ—ఆహా! ధర్మమే. ఎందుచేతనందువా?

గీ॥ దనుజకులనాశమునకయి! దశరథునకు
నాత్మజునిగాఁగ బుట్టెద । నమరులార
యని ప్రతిజ్ఞనుసలిపిన । యట్టికతన
స్వాంశమును మఱలఁగైకొనఁ । బరశురాము
గర్వసర్వము ఖర్వము । గానొనర్చె॥

మా రాముఁడే యధర్మమొనరించినచోఁ గార్తవీర్యాదులను నెల్ల యఖండ పరాక్రమముచే జయించిన పరశురాముఁ డూరకున్నవాఁడా? పోనిమ్ము రోహిదాసూ!

క॥ మా కృష్ణులుఁ డెపుడు, సంతత । మానసియుఁ
గంసుఁ బరిగొని మేనమా । మను వధించి
దుర్యశము నందలేదు గ । దోయి కాంచ
కృష్ణునకుఁ బోలె రఘుకుల । నృపుఁడు మాకు

రోహి—మా కృష్ణుఁడు కంసునివధించినను, పూతనను జంపినను మఱి ల మీరామునకుఁ బలె స్వాంశమును జేర్చుకొనలేదే? నిర్నిమిత్తముగనే వీరినివధించెనని నీవెంత గొంతుక బ్రద్దలగునటులవాదించినను లోకము విశ్వసించుననుకొనుచుంటివా? మీ రామునకుఁ బలె మా కృష్ణుఁడు విల్లమ్మును జేతఁబూని నారగుడ్డలఁ గట్టుకొని భార్యను వెంటఁ బెట్టుకొని యరణ్యములకరిగెనా? మనోవ్యాకులతచేఁ జచ్చిన తండ్రికళేబరమును దయావిహీనుఁడై చూచుట కేని రాకుండెనా?

కబీ—అట్లయిన శ్రీరామచరిత్ర మీ రెఱింగితిరన్న మాటయే.

మ॥ పదునాల్గేండ్లరణ్యవాస మొనరిం । పఁగఁ గోరఁగా గైకేయి స
మ్ముదితుండై జనకాజ్ఞగైకొని వనం । బుల్ జేరె రాముండు తా

మది ధర్మవ్యతిరిక్తకార్యముఁ దలంప । వకె లేకఁబోలేదుగా
ని దయాలేశము లేదటంచుఁ బలుక । నీనాలు కెట్లాడెనో॥

రోహి — మాయామృగము వెంటఁబడి మాకృష్ణుఁడు మోసపోయెనా?

కబీ — లేదు. కృష్ణునివలెఁ గాలింగునిచేఁ గఱువఁబడి స్పృహదప్పి యున్నవాఁడు మా రాముఁడు. తెలిసినదా?

రోహి — రామభక్తుఁడా! ధర్మవ్యతిరిక్తుఁడుగాని రాముఁడే గాదా శూర్పణఖ ముక్కుచెవులుఁ గోసిపంపెనది?

కబీ — రాముఁడుగాదు. లక్ష్మణుఁడా పని నొనర్చినది.

రోహి — ప్రోత్సాహము రామునిదిగాఁబోలు.

కబీ — ముందు మాబోవు సంగతు లెఱుంగకుండి మాటాడుచున్నావే?

గీ॥ బోసి మొలలతో స్నానంబుఁ । జేసికొనెడి
గొల్లవనితల వలువలఁ । గొనుచుఁ బోయి
చెట్టెక్కి కూర్చుండెఁ దా । సిగ్గులేక
వంచనంబులు కృష్ణుండు । పొందలేదొ

ఇది ధర్మవ్యతిరిక్తము గాదా? ఇందువలనఁ గృష్ణుండు కామాతురుఁడని తెలియుచున్నదా? ఇంకనని యధర్మకార్యంబులుగావలయునా? పామరుండగు కృష్ణునిప్రతాపము నాయొద్దనుగ్గడించెదవు?

రోహి — ఓహో! ఎంతగొప్ప దోసంబు వెదకితివి. మా కృష్ణుఁడిట్లొనర్చినదెందులకో తెలియునా?

గీ॥ భగవదారాధకుల రాము । వరమునీంద్రు
లు సురలుస్త్రీపురుషులుగ । వసుధనవత
రించెసంచార్యులేవచి । యించలేద
వారిభక్తిఁ బరీక్షింప । వలెనటంచు
సఖులఁ గావించెనంతనే । కుటిలుఁడౌనె.

కారణంబు నెఱుంగనేరని మనము పామరులము. మనవలెనే మీరాముఁడు పామరుఁడగుచున్నాఁడు. కారణంబేమందువా?

గీ. జానకినిగోలుపోవుట । సంభవించి
ధైర్యమునువీడి తిండి ని । ద్రలకు రోసి
చెట్టుచెట్టునకును మరి । గుట్టగుట్ట
కటులవిలపించి భీతాత్ముఁ । డైనకతన.

కబీ—సకలదేవతలును, దానవులబాధ భరింపఁజాలక విష్ణుమూర్తితో గోలఁబెట్ట రాముఁడుగ నవతరించి దానవసంహారముఁ గావింతునని ప్రతిజ్ఞనొసఁగుటచే రావణసంహారమునకదియొక కారణముగఁ గల్పించిన లీలామానుష విగ్రహుండగుట మానవస్వాభావికముగ నటుల విలపించెను. తెలిసినదా?

విఘ్న—(ప్రవేశించి) ఈ రోహిదాసు కబీరుదాసులు పచ్చివార్తలై లేనిపోని వాదప్రతివాదములు సల్పుచున్నారని తెలిసికొని విష్ణుమూర్తి వీరితగవు నివారింపవలసినదని నన్నంపినాఁడుగదా? వీరివైఖరులను బట్టిచూడ నతిపట్టుదలతో నున్నట్టులదోఁచుచున్నయది. వీరివాద మత్యాశ్చర్యముగ నున్నది. ఒకరికొకరుదీసిపోవనటులఁ గానఁబడుచున్నారు. ఏలాగున వీరితగవుఁదీర్పవలయునో తోఁచకున్నది. అయినను విష్ణుమూర్తియాజ్ఞానువర్తినై మెలంగెద. (ప్రకాశముగా) ఓయీ కబీరూ! రోహిదాసువాదన సహేతుకరముగానున్నను వానిమాటఁద్రోసిరాజనుచున్నావేమి? ఇది యెంతమాత్రము సరిగాదుసుమా.

కబీ—ఓహో! మధ్య వీరెవరు? నాయనా!

గీ. పొట్టవేసుక నిటువచ్చి । నట్టనడుమ
నాదిపెట్టుమటంచు మా । వాదమందు

చేసియేమొ ప్రసంగంబుఁ । జేయసాగి
నాఁడవేమిన్యాయము? గిరి । నాథనీకు.

గీ. బొట్టునుం గాటుకన్ బెట్టి । యెట్టులైన
మాతగవుఁ దీర్చుమని బ్రతి । మాలినాము
లంచముగ నిన్ని సొమ్ముల । ర్పించెదమని
న్యాయమే యిట్లురా? గిరి । నాథనీకు.

గీ. పనికిరానట్టిమాటలఁ । బలికెనీదు
పాక్షికపుబుద్ధిఁ జూపింపఁ । బాటుపడుదు
వేనియూరక శిలెడి వాఁడఁ । గానసుమ్ము
యెదపసన్న నిష్ఠూర్యంబుఁ । బెట్టవలదు.

పినా—నాయనా? చాలుచాలు నా కెందుకులే.

సూర్య—(చివాలున బ్రవేశించి) నాయనా! కబీరూ! తొందరపడ కుము. గోహిదాసు వచియించినదే నిశ్చయము. ఊరకొనుము.

కబీ—ఓహో! రామరా! ఈతగవుఁ దీర్చుటకేనా! పండ్లూడిపోయిన ముసలివేసము వేసికొనివచ్చినది? అవును. నేనే పొరబడుచు న్నాను. నీపండ్లప్పుడూడినవిగావు నేనెఱుఁగుదును.

గీ. వీరిమో పేతుఁ ద్రైన యా । వీరభద్రు
మీద కెగురకగిఁ నేల యీగా । వాడటంచు
నిష్ఠముఁ గనుస్నప్పుడు కొంప్ప । చేసియుఁ దన
కొంప నీకప్ప పండ్లూడ । గొట్టినాఁడు.

ఓయీ! సూర్యుఁడా! నీవంశీకుఁడగు రామభద్రుని ప్రభావ మెఱుంగియుండియుఁ గూడఁ గులధర్మంబుల మీఁబుచ్చి యెవ్వఁడో కృష్ణుండు గొప్పవాఁడని వాదించుచున్న యీపామరుని వాక్యంబుల సమర్థింప జూచుచున్నావేమి? చాలుచాలు. బోసినోరుఁ దెఱువక పొమ్ము.

బ్రహ్మ—(ప్రవేశించి) కబీరూ! చిన్నపెద్దలనియెడి తారతమ్యంబు లేకుండ మాటాడుచున్నావు. శ్రీవాసుదేవుని భక్తాగ్రేసరుం

మన రోహిదాసునిమాటలఁ బాటింపకుండుటయే గాక మీదు మిక్కిలి గణనాథుని, లోకభగవానుఁడైన సూర్యుని నిందాలాపము లాడుచున్నావు? ఊరక వితర్కించి యీగౌరవమును గూడ నేలనాశన మొనర్చుకొందువు?

కబీ—ఈనదిలో నిరువురై నీవు మూఁడవవాఁడవుగాఁ బోలు. సృష్టికర్తవు. విష్ణుమూర్తి నాభినుండి పుట్టినవాఁడవు. సకలవేద పారంగతుఁడవు. మఱియు,

గీ. భవ్యుఁడవు నీవు చతుర్ముఖ । బ్రహ్మనామ
నామ్ను వేదములు పారాయ । ణంబొనర్చు
వాఁడవైయుండి యీపాప । పాత్రమేల
పొమ్మనచ్చిన దారి వే । గమ్ము నీవు.

బ్రహ్మ—ఏమోయి! హాస్యమాటే మాటాడుచున్నాఁడవు?

కబీ—గర్హ్మధర్మ విచక్షణాస్వాన్యులై గాముని తత్త్వమేమియో నెఱుంగని నీవంటి వస్థలముందు భయపడుటకు నాకర్మమేమి వచ్చినది. నీ తెలివి నేఁటి కేమయినఁ గొప్పది! నీబుద్ధియేమంత బుగ్గయైనది.

మా. పరిశావాగ్బంధముఁ గింపు మంచును గుమా । గస్వామి నిన్నేడఁ జేరుచుగాకుంటు శిరంబునందుకొని జం । దఱ లేచె ఘోరంపు శిఖ, నాసంబొనరింపలేదె చెఱలో । చాల్చాలు నీసఁట మిమ్ము సాహసము మోవిరించి! నేనువుం । డఱ జూపుకొ! మానిపో.

గీ. కన్నకూతురుఁ బెంచుచు । జ్ఞానమింత
యేనిలేకుండె నీవు వ । రించినావు
భారతీకాంత నేమంత । భవ్యుఁడవని
నీకులంగఱిపెదంచు య । త్నించెదయ్య.

అవును! నిన్నననుసిన దోషమే లేదు. కృష్ణుఁడు గొప్పవాఁడనన

నేమందువు? తిలోత్తమను సృజించి, దాని సౌందర్యమున కచ్చెరువు నంది మోహించి, చిలుకయై పారిపోవుచుండి మగచిలుకవై వెన్నాడిన కామాతురుఁడవుగాదా? పరభామినులఁ జెఱుప నుంకించుటలో మీ యిరువురు సహాధ్యాయులగుటచే నీవు కృష్ణుని పక్షపాతివగుటలో తప్పు లేదు గాని నీనిందాలాలింప వారెవ్వరును లేరు. రాక్షసాధములకు వెఱచి యడఁగియుండినంబ లోకోపద్రవములను వెంబడించిన మహాబాహువు. చాలుఁజాలు. ఈపాటికి దయసేయుఁడు. నిలుచున్న కాలుఁదియుఁడా అంగలు బైటపడఁగలవు.

నార—(ప్రవేశించి) ఓయీ! భక్తాగ్రేసరా! నామాటవినుము; నీకింతకో దుందుడుకుతనంబొప్పదు; ఉత్తములును లోకోద్ధారకులును నగు నీగొప్పవారలను ధిక్కరించుట యుక్తంబుగాదుసుమా? వినుము;

గీ. పక్షపాతంబు వహియించి । పలుకుచుంటి
వని తలంపకు రోహిదా । సనినయంబుఁ
కృష్ణుఁడేగొప్పవాఁడటంచు । కీర్తనీయుఁ
డీవటంచు నిబ్బువిని జని । యించలేదు.

కబీ—ఇది బహువింతగానున్నదే. మిమ్ములనందఱి నెవ్వరు దిగుమతి జేయుచుండిరమ్మా! మగధీరులందఱిరి గాఁబోలు. ఆపదానవు నిన్నంపినారు. మావాదంబు మీకందఱకుఁ గంటకముగానున్న దేమి? కాని యాపదానవైనను వీరినందఱను జయించి మాయలాపుచున్నందులకు మాత్రము సంతసించుచున్నాఁడను. మున్ను వీరభద్రుఁడు.

సీ. నిక్కి నీముక్కుఁ జెక్కుకోం । డిన నింకేంత
ప్రజ్ఞయుంపనా నీకిఁక । భారతీ! త్వ

దీయశక్తిజగంబునఁ । దేటఁబఱిచె
నీ వలశె నీకులేల వ । చింతువిప్రుఁడ.

అత్తగారియందు నీకుఁగల భక్తివిశేషములను బట్టియే నీవెంత నీతిమంతురాలవో తెలియుచునేయున్నది. అత్తగారిపొత్తు బొత్తుగా నొల్లని నీవుఁగూడ నీతులఁ జెప్పవలయునా? చాలుచాలు. దయచేయుఁడు.

(అంతఁ బార్వతీ పరమేశ్వరులు ప్రవేశింతురు)

శివు—ఓయీ! పరమభాగవతోత్తమా! కబీరూ! నీకును రోహిదాసునకును జరుగుచున్న వాదప్రతివాదములఁ దీర్చిరమ్మనివిష్ణుమూర్తిపంపఁగావచ్చితి. రోహిదాసువాక్యంబు లసత్యంబులు గావు. నిజముగా వ్యాసుదేవుని మించు దైవంబులేఁడు. కాబట్టి నీవిరుద్ధాభిప్రాయముల నుపసంహరించుకొని యీ వాదంబును వదలుకొనుము.

కబీ—ఓహో! మీరేనా? అర్ధనారీశ్వరులా? ఎవరో యనుకొంటిని. ఇప్పటినుగాని కథరక్తిగట్టదు. మాతగవుతీరదు. రామునిభక్తుండవై రాముఁడే నీయిష్టదైవంబని యెఱుంగక గురుద్రోహంబునకుఁగూడ నడుముఁగట్టుకొనుచుంటివా? కృష్ణుఁడు సర్వోత్తముఁడను తగవుజెప్పుటకునీకు నోరెట్టులాడినది?

గీ. చాలు సిగ్గింతలేక గం । జాయిఁ బీల్చి
తినుచునుమ్మెత్త విత్తనాల్ । దేహమెఱుఁగ
కండమతిలుచు శ్మశాన । మందుఁ జేసి
కొనిసుఖంచెడినీమాట । వినునదెవరు?

గీ. అపుడు పార్వతితో జూడ । మాశియోడి
కూటసాక్ష్యం బొసంగఁగాఁ । గోరిహరిని
సత్యదూరుఁడవైననీ । సాహసంబుఁ
దెలియనేరని వారికిఁ । దెలుపఁబొమ్ము.

పార్వ—కబీరా! ఏలనీలాగు వేగిరపడియెదవు? లేనిపోనికయ్యంబునకుఁ గాలుదువ్వి వాదములాడుటయేగాకఁ గన్నుమిన్నుఁగానక దేవతానీకంబు నిట్లధిక్షేపించుట తగునా?

సీ. [illegible]నాథుఁ డెవ్వఁడం | చును దలంచి విధేయ
    తను వీడి మా[illegible] | దపరినావు
క[illegible]నాభుఁ[illegible] | [illegible] హీనుఁడై
    యుపసంపించినాఁడె? [illegible] | [illegible]రాసినావు
[illegible] | వంబు ముకుళించినాఁ
    [illegible]చుచుందెడునే? [illegible] | [illegible]గించినావు
[illegible]దేవి [illegible] | వ్యాఘ్రా[illegible]
    నయ్యెనే? య[illegible] | [illegible]సినావు
గీ. శివుఁడు నీశక్తిమూలకమ్ముఁ | [illegible]
    దేవతానగ్ర మశ్నని | ధ్యానపరుఁడుఁ
    [illegible]ంచినావె [illegible] | య[illegible]
    వీరి[illegible]మో క | బీర[illegible].

కబీ—అమ్మా! పార్వతీదేవి! వీరిపదంబులకె మ్రొక్కుచుందును. [illegible] నెఱుంగుదును. వీరందఱికన్న నేము [illegible] ధర్మశాస్త్ర పారంగ[illegible] [illegible]రాలవని [illegible]వు చెప్ప వచ్చినదమ్మా?

చ. పెనిమిటివద్ద సంగరము జెవిఁ | బెట్టక [illegible] యజ్ఞముఁ
    [illegible]జని [illegible]రవంబు [illegible] | కాపికలై యు[illegible]
    [illegible]ముగ నెల్లవారికి ద | [illegible]ప్రత్యక్షము తెల్పినాఁడు [illegible]
    చ్చిన జగదంబ! నీవెట్లు | జెప్పెదు న్యాయము మా[illegible].

శివు—మూర్ఖుండనై తాఁబట్టిన [illegible]దే[illegible] మూఁడేకాళ్ళని వాదించు చున్నాఁడవు, [illegible]చెమేసియుఁ దెలిపిలేనట్లు లున్నయది.

యుక్తాయుక్తవిచారణశూన్యుండవై మొండివాదము లాడెదం దువనేమిప్రయోజనము? నీకుబుద్ధిలేకపోవుటయేగాకఁ బరులిది న్యాయంబుగాదని మందలించినను వినక వారల నెత్తిపొడుపు మాటలచే నిందింపుచున్నాఁడవేమి? దూరాగతినాలోచించు కొని మఱియు వాదులాడుము. నీవెంతగాఁ జూకొనుచున్నను రాముఁడు ఘనుఁడు కాఁడు. కృష్ణుఁడే ఘనుఁడనియుఁ, బరమపురుషుఁడనియు సహేతుకముగా, నిరాఘాటముగా వాదింపుటకు నేను సిద్ధుఁడను. కానిమ్ము.

కబీ—ఓయి నిశాచరుఁడా!

గీ. తామసుండవు రామునం । దెగ్గించుచుక్కి-
నేని నీనైజగుణమును । మానలేదు
వేమునకుఁ బానకముఁబోసి । పెంచెనేని
దానియందుండు చేదింక । దఱఁగునెట్టుల.

ఓయీ! దైనశిక్షామనోజ్ఞయైన రాఘవుని కాదని శివునిఁ జెప్పితి వా? పొమ్ము. పొమ్ము. శ్మశానములోని పీనుంగులు వృథ కాఁగలవు.

శివు—ఓరీ! మూర్ఖుఁడా! పొగరుబోతా! ఏమిరావాగితివి? శ్మశానంబునఁ బీనుంగులు వృథయగునా? క్షణకాలమోపికఁ బట్టుము. నీగర్వమూడ్చి నిన్నుఁ గూడ నాపీనుంగులతోఁ జేర్చెద. నోరు మూసికొనుము.

కబీ—ఓశంకరమూర్తీ!

గీ. గుడ్డిబెదరింపులకు భీతిఁ । గొనుచుఁ బాఱి
పోవనేర్తునిదలఁచితో? । పావనుఁడగు
రామమూర్తికి భక్తుండ । నీమహాస్త్ర
ములను మన్మథునకుఁజూపఁ । బొమ్ము పొమ్ము.

నీయాటలు నాకడమాత్రము సాగవు. దయచేయుము.

శివు—అట్లనా! ఓరీ మూర్ఖుఁడా! ఇదేమదీయత్రిశూలమున నీ కావరిమడఁగింతు. నిన్నురక్షింప రాముఁడువచ్చునో? వానితాత యే వచ్చునో? కాచికొమ్ము.

కబీ—తమత్రిశూలప్రభావమును ఎమ్మెసమ్ముటకు నాయొద్ద శ్రీరాముని పవిత్రనామమున్నదిలెమ్ము. సరిగానాలోచించిన త్రిశూల ప్రతిమానమగు యీదుష్టకట్టయే చాలును. నన్ను నియ పట్టకుము.

(అంత విష్ణుమూర్తి రామరూపముచే ప్రవేశము)

రాము—ఓయీ కబీరూ! ఏమి చేయుచున్నావు. శాంతింపుము శాంతింపుము.

కబీ—దేవా! శ్రీరామచంద్రప్రభూ!

శ్లో॥ జయజయ రఘురామ శ్రీముఖాంభోజభానో
జయజయ రఘువీర శ్రీమదంభోజనేత్ర
జయజయ రఘునాథ శ్రీకరాభ్యర్చితాంఘ్రే
జయజయ రఘువర్య శ్రీశకారుణ్యసింధో॥

శ్లో॥ వందేసాగరగర్వభంగవిశిఖం వందేజగజ్జీవనం
వందేకౌశికయాగరక్షణకరం వందేగురూణాంగురుం
వందేబాణశరాసనోజ్జ్వలకరం వందేజటావల్కలం
వందేలక్ష్మణభూమిజాన్వితమహం వందేసదారాఘవం॥

శ్లో॥ వందేసాధకవర్గకల్పకతరుం వందేత్రిమూర్త్యాత్మకం
వందే నాదలయాంతరస్థలగతం వందేత్రివర్గాత్మకం
వందేరాగవిహీనచిత్తసులభం వందేసభానాయకం
వందేపూర్ణదయామృతార్ణవమహం వందేసదారాఘవం॥

(అని ప్రదక్షిణ మొనర్చునంతలోనే రాముఁడదృశ్యుఁడై కృష్ణ రూపమున సాక్షాత్కరించును)

రోహి.—దేవా! శ్రీమన్నారాయణమూర్తీ! దాసుండనః.

శ్లో॥ చాపల్యసీమ చపలానుభవైకసీమ
చాతుర్యసీమ చతురాననశిల్పసీమ
సౌరభ్యసీమ సకలాద్భుతకేళిసీమ
సౌభాగ్యసీమ తదిదం వ్రజభాగ్యసీమ॥

శ్లో॥ చిత్రం తదేతచ్చరణారవిన్దం
చిత్రం తదేతన్నయనారవిన్దమ్
చిత్రం తదేతద్వదనారవిన్దం
చిత్రం తదేతత్పునరమ్బచిత్రం॥

శ్లో॥ మధురం మధురం వపురస్యవిభో
ర్మధురం మధురం వదనం మధురమ్
మధుగంధి మృదుస్మితమేతదహో
మధురం మధురం మధురం మధురమ్॥

కృష్ణుండు.—భక్తాగ్రేసరులారా! మీ యిరువురి వాదములును సహేతుకములైనవే. మీరింకఁ బోరాడఁబనిలేదు. మీ చరిత్రములు పవిత్రములైనవి. మీభక్తి కొనియాడఁదగినది. ధర్మసంస్థాపనార్థమై యొక్కొక్క యుగమునం దొక్కొక్క రూపుఁడనై యవతరించి లోకకళ్యాణ మొనరించుచుండుటయే నావిధి. నేనే విష్ణుమూర్తిని. శ్రీరామ కృష్ణావతారములు నావియే. సర్వాంతర్యామినై యుండి నేరినంటకుందును. మాయాతీతుఁడనై మాయకులోఁబడిన వానివలె నటించి లోకమును భ్రమింపఁజేయుట నావిలాసము. దేశంబునకుఁదగిన వేషము, వేషమునకుఁదగిన భాష, భాషకుఁదగిన నడవడిగలిగి యుండుట ధర్మంబగుటచె నాయీప్రకృతుల ననుసరించి సమయానుకూల

ముగ్ధబాలకునివలెను, ఉన్మత్తుని వలెను, బ్రవర్తించుచుం డుట నాస్వభావము. నాహావభావవిలాసాది గాంభీర్యప్రకటన ములను తత్త్వవేత్తలయిన వారలు గ్రహింపవలసినదే గాని సామాన్య మానవులు నన్ను గుర్తింపఁ జాలరు. పూర్వభవార్జిత కర్మంబును దెప్పడిని ననుభవించి తీఱవలయునను సూక్తిని లో కంబునకు విశదపఱచుటకే రాముఁడనై వాలిని వధించి తద్వ్యాజంబునఁ గృష్ణుఁడనై కిరాతునిచేతి బాణఘాతముచేత దేహమును జాలించినట్లు నటించితిని. అల్పమతులై అర్థాయు ష్యులైన మనుష్యులచేత నీకలియుగమునఁ బఠించుటకుగాను నట్టి మూఢమతులచేఁ గల్పితముల హృదయంబులఁ బవిత్రపఱచుటకే యాకస్మికముగా వచ్చిన వెల్లువలో నేను వాలియు నేను కాలని దేహముతోఁ గొట్టుకొనివచ్చి నీయాశ్రమమును జేరి నది. తపోయోగధ్యాన ధారణాది శక్తులతోఁ గలుగుదేలుడు ఫలంబుని యెంచి యీకలియుగమునకు నారాయణుండాంగీకరించు నామసంకీర్తనలంబులు నిలిపియుంటినియు,

హరేరామ హరేరామ రామ రామ హరే హరే

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే॥

అను పదునారు శబ్దంబులుగల మంత్రంబును నిర్మాణము చేసి తిని. ఎట్టి మూఢులైనను, యెట్టిదుష్టులైనను యేకాలమందైన పవి త్రమైన యీమంత్రంబును నిర్మలచిత్తంబున ధ్యానించి నన్ను స్మరింతురేని వారినిధన్యులుగా నొనర్చుచుందును. తొల్లి రామావ తారంబున వనులలోఁ గ్రుమ్మరుచుతిరుగుచున్నపుడు నాదివ్యమంగళ విగ్రహంబునుజూచి యచ్చెరువంది యచటవసించుమునీంద్రులెల్ల నన్నుఁ గాఢాలింగన మొనర్ప నుద్యమింప శ్రీకృష్ణావతారమున మీయ భీష్టంబీడేర్చెదనని యభయహస్తంబొసఁగినవాఁడ నగుటచే నేను

కృష్ణుండనై వారిని గోపికలుగ సృజింపఁజేసి వారికి గాఢాలింగనంబిచ్చి తరింపఁజేసితినిగాని వేఱొండుగాదు. నాచేఁదరింపఁజేయఁబడియాగోపిక లేకొందఱొక్కకాలంబున నన్ను స్ఖలిత బ్రహ్మచారియనియుగ్గడించిరి. అదియంతయు నామాయావిలాసమని నమ్ముము. తైలధారవలె నవిచ్ఛిన్నమైన ధ్యానముతో నన్నారాధించుటం బట్టియే వారెల్లరు సద్గతులనంది పరిపూర్ణసౌఖ్యాంబుధినోలలాడుటకుఁ గారణంబైనది. కాఁబట్టి రామునకును గృష్ణునకును భేదప్రవృత్తిఁ జేయఁజనదు. అట్టుల భేదప్రవృత్తి గలుగఁజేసికొని మీరు వాదప్రతివాదమొనర్చుటచే నిరువురును సమదోషులైరి. నీచులుగొందఱు నామహాత్మ్యమెఱుంగలేక నాయందు సామాన్యమనుష్యత్వ మారోపణమొనర్చి వాదులాడుచుందురు. సచ్చిదానంద నిత్యనిర్మల స్వరూపలక్షణాన్వితుండై, యనాదిమధ్యాంత రహితుండై, యవాఙ్మనసగోచరుండై సర్వవస్తువులయందు, సర్వరూపములయందు, సర్వవ్యవహారములయందు, నాపరబ్రహ్మలయ్యేమయుండనని యెఱుంగుము. నాస్వరూపస్వభావగుణముల గుర్తెఱుంగని మూఢులైనవారలు విశేషంబులయందు భేదవృత్తిని గలిగి ప్రవర్తింపుదురు. గోపికదాసా! నేనిప్పుడు వక్కాణించినదంతయు వింటివిగదా? ఇఁక మీరిరువు రేకమత్యాభిమానంబులు గలిగి పరస్పరాభిప్రాయములఁ గాంచి ప్రీతిని ప్రవర్తింపుఁడు. నేనింకఁ బోయెదను.

(నిష్క్రమించును.)

విష్ణు—ఓబ్రహ్మరుద్రాదిదేవతలారా! చూచితిరా? విష్ణుమూర్తి యెట్టికపటనాటకమాడించినాఁడో? అంతఁజెప్పుటకును యిట్టి కపటనాటకములకే సూత్రధారుఁడై మనల నందఱిని బొమ్మలుగ నొనర్చి ఖేలనంబొనర్పఁజేయుచుండును. ఈభక్తాగ్రేసరు లిరువురకు మననిజరూపదర్శనంబిప్పింపఁగోరి యిటులొనర్చె మాయామానుష విగ్రహుండని తననామంబును సార్థకపఱచుకొని

యంతర్ధానమయ్యెను. మనమింక నిచటఁ జేయఁదగిన దేమున్నది? పోవుదము పదుండు. (అందఱు నిష్క్రమించెదరు.)

రోహి.—కబీరమహాశయా! మనవాదంబు లంతంబుఁ జెందినవి. ఈ సమయంబున వీరే వచ్చి మనవాదములను దీర్చకున్నచో రామావతారవర్తనమున నేనును, కృష్ణావతారవర్తనమున నీవును యీవఱకే కడ తేరియుందుము? తెరచినంగాని పాలలోనుండి వెన్నరాదను సంశయము నిప్పటికిఁ గదా దృఢపఱచుకొంటిమి. అజ్ఞానవశంబునఁ బలికిన నాయవాచ్యములను మన్నింపవేఁడెదను.

కబీ.—రోహిదాసూ! తర్కవితర్కములవల్ల నేగదా పరబ్రహ్మ స్వరూపమునుగాంచఁ గల్గితిమి. మనకీ వాదమే లేనిచో మన జన్మలిట్లు ధన్యతఁ గాంచునా? సకల దేవతానీకంబు మనకు గోచరంబగునా? తొలుత నీవిట్టి యజ్ఞశాలలోనుంటివో నేనును నట్టి యజ్ఞశాలలోనుండఁ బట్టియే గదా! లేనిపోనివాదంబున కుపక్రమించినది. ఇందుమన్నించఁదగిన దేమున్నది? రామకృష్ణులకు భేదప్రవృత్తిఁ గలిగించుటయందా? సములమైతిమి. వాగ్ధోరణిగా తీసిపోయితిమి. అవతారాభివర్ణనములగా! లొంగమైతిమి. కావున నీమనంబున నట్టి సందియంబుఁ బొడకొనదు. నేనింకఁ బోయివచ్చెదను.

రోహి.—దేవా! నాదొక చిన్నవిన్నపము గలదు. మనమిరువురముఁ గూడ నా పరబ్రహ్మముయొక్క భక్తులము గనుక నకస్మాత్తుగ దయచేసి నామందిరంబుఁ బవిత్రముఁ జేసి నన్నుఁ గృతార్థచరిత్రునిఁ గావించిన మీ రిప్పుడే వెడలుట ధర్మముగాదు. నా యింటలెక్క మూఁడు దినంబులుండి నన్నుఁ బవిత్రునిఁగ నొనర్ప వేఁడెదను.

కబీ—దానికై నన్నింతగా నర్థింపవలయునా? అవశ్యమట్లనే యుందును. దీనివలన లోకమున కొక్క గుణపాఠము నేర్పినవారమగుదుము. ఏదందువా?

గీ॥ జాతిమతములటంచుఁ గ । లుషవహించి
మూర్ఖులై పోవుచుండిరి । భువిని ప్రజలు
మానవానీకమంత స । మంబెయనుచుఁ
దెలియనేరుతు రిటుల న । ర్తించుకతన॥

రోహి—దేవా! అట్లయిన నాలస్యమొనర్పక స్నానమునకరిగెదమా!

కబీరు—మంచిదట్లనే గావింతము.

(అందఱు నిష్క్రమింతురు.)

రంగము.

ప్రవేశము! కబీరు, లక్నో షాదుషా.

షాదు—మహాత్మా! అజ్ఞానవశంబున నేనాడినపలుకులు క్షమించి నాకు రామనామమంత్రోపదేశంబొనర్చి ధన్యునిఁ జేయ వేడెదను.

కబీ—ఓయీ! ఇందుకింతగ దగిన దేమున్నది? పరమాత్ముని మహిమంబెఱుంగనేరక నజ్ఞానుఁడవై పలికియుందువు. మాయట్టివారది గణింపనేరరు. శ్రీరామభద్రుని తత్త్వంబెఱుంగుట సులభసాధ్యముగాదు. రామాయణమును బఠించువారలనేకులుగలరుగాని యందలి నిజసారాంశము నెఱుంగరు. వినుము. మోక్షమను నయోధ్యాపురవరంబును పరబ్రహ్మమను దశరథుఁడు పరిపాలించుచుండె. అతనికి జ్ఞాన, యిచ్ఛా, క్రియాశక్తులను మువ్వురుభార్యలు గలరు. వారిలో జ్ఞానశక్తియే కౌసల్య. ఈ జ్ఞానశక్తియనియెడి కౌసల్యకే యాత్మయనెడి రాముఁడుద్భవించె. అవ్యక్తమగు బాల్యావస్థచేతఁ దననిజస్వరూపమును మఱచియజ్ఞానమయుఁడగు జీవాత్మ తానేయనిభ్రమసి దేహాం

ద్రియాది ప్రపంచమునందు మిక్కిలియను రాగముంచి శ్రీసణ
మను వశిష్ఠనీతిచేఁ దెలివిగలిగి, వైరాగ్యమను సౌమిత్రినిగూడి
మననమను విశ్వామిత్రునితోఁ బయనంబై, పంచమహాపాతకం
బులనుపర్వతంబులగడచి, జ్ఞానమను బాణముచే నావరణమను
తాటకినిజంపి, యిచ్ఛయనుమారీచుని సాగరంబునఁబడవైచి
వికారములను సుబాహ్వాది పెక్కురక్కసులఁ గిక్కురుమన
కుండ నుక్కడఁగించి, దురాచారంబనియెడి రాతిని బదతాడ
నంబొనరించి, సదాచారంబను నహల్యాసతింగాచి, యేకాం
తంబను మిథిలాపురంబునకుంజని, శాంతమను జనకునింజూచి,
యసూయయను శివచాపంబవలీలదుంచి, యానందంబను
జానకిని బరిణయంబయ్యె. పిమ్మట నెదిరించిన మదమను పరశు
రాముని గర్వభంగముఁగావించి, మోక్షంబనియెడి యయోధ్య
కుఁజేరి ప్రాణుజీవుఁడను దశరథుని, అవిద్యాహీనమునియెడు
పట్టాభిషేకంబుఁ జెందియత్నింప, త్రిగుణాత్మికయను కైకవలనఁ
జపలత్వమను విఘ్నంబుసంభవింప, పరబ్రహ్మమను దశరథు
నిఁబాసి, మోక్షంబను సాకేతపురంబువీడి, యానందానుభవరా
జ్యంబులను సీతాలక్ష్మణులు వెంటరాఁ దేహంబను సరయూ
నదినిదాటి, బుద్ధియను గుహునిచే నిక్కముగ నంబిక నెన్ని
యెడి చిత్రకూటంబున నిలిచి, మనస్సను భరతునిగాఁసి
బెట్టి,వీరత్వంబను నగస్త్యునివలన ధైర్యంబను దివ్యాస్త్రంబును
గ్రహించి, కామంబను శూర్పణఖను గుహాపిలిగాఁజేసి, యాం
గంబులనియెడి ఖరదూషణాదిరాక్షసులనుగూల్చి, ఆత్మయను
రాముని యిచ్ఛయను మారీచుఁడు మోసమొనర్చె. రాజసం
బను రావణుఁడు దండమనుసన్యాసియై యానందమను సీత
నెత్తుకొనిపోవ నాత్ముఁడనురాముఁడు విజృంభించి, యిచ్ఛయను

మారీచుని సంహరించి యానందంబను సీతను గానక మిగుల దుఃఖముఁ జెంది వైరాగ్యమను సౌమిత్రి వెంట నడువ విక్షేప మను నరణ్యమునఁ దిరుగుచు వివేకమను జటాయువును విమల త్వమను సద్గతినొందించి, చింతయనుకబంధుని పోనడచి, సం తోషమను శబరినిగాంచి, మనోవికాసమనుపూజఁగైకొని, నిధి ధ్యాసమను కపీంద్రునితో స్నేహముఁ జేసి, భయమను వాలిని గొట్టి,నిర్భయమను సుగ్రీవునిచేఁబట్టి, నిధిధ్యాసంబను నాంజనే యుని ప్రోత్సాహపఱచ నతఁడు మోహమను జలరాసిదాటి లోభమను లంకఁగాంచగూల్చి దుర్వాసనలనురక్కసుల మట్టుఁ బెట్టి యానందమను ధరణిజం గనిపెట్టి సంకల్పమను యశోక వనమును బొలుసు జేసి యజ్ఞానమను జంబుమాలిని నిర్మూలనముఁ జేసి సంశయమనునక్షయకుమారుని శిక్షించి, విపరీతంబను యింద్రజిత్తునువిదలించి, భ్రమయనుపాశమునుద్రెంచి, రాజస మును రావణునిధిక్కరించి, మానమను మహాయగ్నినిగావించి, దుఃఖమను లంకనుగాల్చి, మోహమను సముద్రముదాటి, యాత్మఁడను రామునిఁ జేరి యానందమను సీత సంగతి వివరిం పఁగా నాత్ముఁడను రాముఁడు విడువక మోహమను సాగర మును భంగపెట్టి నిశ్చలత్వంబనిమొడి సేతువుంగట్టి సత్వంబను విభీషణునకు శరణంబిచ్చి, విపరీతంబను నింద్రజిత్తునెదిరించి సందేహమను నాగపాశములోఁజిక్కి, సద్విచారమను ఖగేం ద్రునివలన ముక్తిజెంది, తామసమను కుంభకర్ణుని సంహరించి భ్రమయను శక్తిచే వైరాగ్యమను సౌమిత్రిమూర్ఛఁజెంద నిధిధ్యాసమను కపీంద్రుని ప్రేరేపించి నిష్ఠయను సంజీవపర్వ తంబును దెప్పించి, వైరాగ్యమను లక్ష్మణుని మూర్ఛఁ దేర్చి,

విపరీతమను నిండ్రిసత్తును ఖండించి, సంచితమను మూలబల మునంతయు సాధనమను మోహనాస్త్రముచే బాపుఁజేసి, గాంభీర్యమను ధనుస్సుఁగొని రాజసమను రావణుని మోహరించి, జ్ఞానమను దివ్యబాణమును సంధించి యహంకారమను సమ్మృతికలశంబును భేదించి, యింద్రియములను పదితలలుగూల్చి, మానాగ్నినుండి శుచియై వెలువడిన యానందమను సీత సంగీకరించి, మోక్షంబను నయోధ్యం జేరి జీవత్త్వనివృత్తియను పట్టాభిషేకంబును బొంది, నిరంతరముగను సాక్షాత్పరబ్రహ్మమే తానై రాజ్యాధిపత్యము వహించెను. కాన,

—(కీర్తన, రాగం కన్నడ, తాళం రూపకం)—

ఆత్మారామునినామ మహాత్మ్యము దెలిసిన సరసము

నాత్మస్వరూప నలుపువారి - యానందము నెప్పుడు నిండెను

సకలజీవులకు నాధా - సకలము లోకపావనుడు రా

సకమార్గం బాపని కీర్తి - రకములు నాశన సంప్రియము ఆ

ఈ సౌఖ్యములు విచ్చినప్పుడు వెంటవచ్చునవి కావు. కలసిన సౌఖ్యంబు లనుభవించితివి. రాజ్యపాలన మొనర్చితివి. వసుమతిని యేలితివి. వానికని రాజ్యంబేలు ప్రియంబువచ్చు. కావున నీసర్వరాజ్యంబు పత్నికి నొప్పగించి దైవారాధనాసక్తుండవై పరలోకసౌఖ్యంబులకు వలయు సాధనసామగ్రిల నాయత్తపఱచు కొనుము.

భూపు—మహాత్మా! దేవరవారొసర్చిన ధర్మోపదేశము పరమపావనంబై శ్రోత్రపేయముగానున్నది. నేటినుండి తమతో డబయలు వెడలి తమపాదభక్తుండనై, భవదీయాజ్ఞానువర్తనుండనై మెలంగెదను. దేవా! తామునామనవినాలించి నాతనయుని బట్టాభిషిక్తుని జేసి నాయొసంగు గురుదక్షిణ గ్రహింపవేడుచున్నాఁడను.

కబీ—ఓయీ! నీవు నేటినుండి శ్రీరామభక్తుండవైతివిగాన నీకు నేను రామనామమంత్రోపదేశ మొనర్తు. ఇటువినుము. (అని చెవులోఁ జెప్పి) దీనిని పరమనిష్ఠతో జపియించుచు దేశాభ్యుదయమునకుఁ బాటుబడియెదవేని.

ఉ॥ భారతమాత సంతసిలు । పావనమూర్తివదీయజన్మ! నే
వారతిఁ జూపినట్టి గుణ । వంద్యుఁడ వీవని మెచ్చుకొంచుఁ బా
పోయుల తాపతాననశి । శోగిలపవిత్రచరిత్రుఁ జూపదో
ద్ధారనిఁ ద్రైక సామునఁ ము । పంబున మోక్షపదంబు నీకుఁగన్ ॥

ఫాదు—చిత్తము. నేనెన్నఁడు విధు లెవ్వియో సెలవియ్యఁగోరెద.

కబీ—భక్తుఁడా!

మ॥ కరుణాళుత్వము, సత్యసంధతయు లో । కజ్ఞానముఁ శౌచముఁ
బరితానందము, మాతృసేవ, యశముఁ । బీరత్వముంగల్గి యీ
ధరఁ దెల్పన్ జరియించులాగున నిపు । న్యాసంబులన్ జేసి మ
ర్త్యహిమహాత్మ్యము తెల్లఁబోనటుచు మా । ర్గంబీవనుష్ఠింపుమా॥

ఓయీ! నీయుత్తమతానుసారముగ నీకుమారునికిఁ బట్టాభిషేకముగావించెదము. మనమాలస్య మొనరింపఁజనదు. నేనిప్పుడు పరమభక్తుండవయిన గోపన్నగారికి రామనామమంత్రోపదేశ మొనర్పఁ బోనఁ బరమేశ్వరునిచే నన్నుజ్ఞాతుఁడనైతిని. కావునఁ బోవుదమా?

ఫాదు—మహాత్మా! నేనుచేనిప్పుడు మంత్రోపదేశమును బొందితిని గదా! ఆశీర్వాద మొసంగరా?

కబీ—దానికేమి! నీకొక్కనికేగాక సకలమానవులకు మన మొనర్పనున్న హితోపదేశపర్యటనమునకు విజయంబు లభియింప మనమా పరమేశ్వరుని ధ్యానింతము? పిమ్మట నాశీర్వదింతము.

## కీర్తన.

### రాగం పూరికల్యాణి—రూపకం.

భానువంశభూషరామా-భవ్యగుణనికాయరామ!
దీనులమగుమా మొఱలనీ-వీనులఁజేర్పుమురామ॥ భా॥
దేశమధోగతిలోఁబడి-దీనతనడంగియున్నది,
యీశా పునరుద్ధారణ-కిదె వేఁడెలుచు నుంటిమయ్య॥ భా॥
లోకులు పౌరులును దురా - చారులు విపరీతంబయి,
ఘోరపాతకములకు - పాల్పడి కూడిరియభిరామా ॥ భా॥
సుగుణాత్ములబాధించుచు - భగవంతునివిస్మరించుచు
జగమునఁ దమయంతే వి । జ్ఞానలేశవిహీనులైరి॥ భా॥
పూర్వోన్నతిఁజేకూర్పఁగ - సర్వముఁదిద్దఁగఁజాలిన యీశా
సర్వభంజనుఁడగునిను - గాఢముగ నమ్మినాము॥ భా॥

కాదు—మహాత్మా! ఇటగును గాక.

గీ॥ పావనంబగు భారతీ । వర్షమందు
మానవులు వేదవృత్తులు । మాని స్వర్గ
మతములొక్కటియే యను । మాటనమ్మి
యేకమత్యాభిమానులై । యలరుఁగాత॥

కబీ—తథాస్తు.

(అందఱు నమస్కరింతురు.)

సమాప్తము.

ఆంధ్రనాటకములు.

| | | |
|---|---|---|
| సీతాకల్యాణము | 0 | 8 |
| లక్ష్మణమూర్ఛ | 0 | 12 |
| సుగ్రీవ పట్టాభిషేకం | 0 | 12 |
| రామరావణయుద్ధము | 0 | 12 |

విష్ణుభట్ల సుబ్రహ్మణ్యము గారిచే రచియింపఁబడినవి.

| | | |
|---|---|---|
| సారంగధర | 1 | 0 |
| కుశలవ | 0 | 12 |

గూడూరి కోటీశ్వరరావుగారిచే రచియింపఁబడినవి

| | | |
|---|---|---|
| సంపూర్ణ రామాయణం | 1 | 4 |
| లంకాదహనము | 1 | 0 |
| పురూరవ (జయప్రద) | 1 | 0 |
| కాంతామతి | 0 | 12 |
| జగన్మోహన | 0 | 12 |
| మాగుత్రీమైరావణ | 0 | 12 |
| సీతాకళ్యాణము | 0 | 12 |
| పద్మినీలోకబాంధవం | 0 | 10 |
| తిలోత్తమ | 0 | 12 |

కేసవరపు శివరామశాస్త్రిగారిచే రచియింపఁబడిన.

| | | |
|---|---|---|
| భక్తరామదాసు | 1 | 0 |

కేతవరపు రామకృష్ణశాస్త్రిగారిచే రచియింవఁబడినవి.

| | | |
|---|---|---|
| మార్కండేయ | 0 | 12 |

ఆంధ్రనాటకములు

| | | |
|---|---|---|
| శివాజీవిజయం | 1 | 0 |
| పాంచాలీమానసంరక్షణము | 1 | 4 |

సంపత్కుమారం బసింగరాచార్యులు గారిచే రచియింపఁబడినవి.

| | | |
|---|---|---|
| సంగీత కృష్ణలీల | 1 | 0 |
| మహాభారతము | 1 | 4 |

చక్రవధానుల మాణిక్యశర్మ గారిచే రచియింపఁబడివి.

| | | |
|---|---|---|
| పద్మవ్యూహము | 1 | 0 |
| శ్రీకృష్ణ రాయబారము | 0 | 12 |
| శ్రీకృష్ణ రాయవిజయం | 0 | 12 |
| చంద్రకాంత | 0 | 10 |
| బిల్వమంగళ చింతామణి | 1 | 0 |
| సంగీత గులోబకావళి | 1 | 0 |
| సంగీత విష్ణులీల | 1 | 0 |
| సంగీతసావిత్రి | 1 | 0 |
| సంగీత ప్రహ్లాద | 1 | 0 |
| సత్య హరిశ్చంద్ర | 1 | 0 |
| సంగీత శ్రీసాహసం | 0 | 12 |
| సంగీత కృష్ణలీల | 1 | 0 |
| లవకుశ | 1 | 0 |
| చిత్రనళీయము | 1 | 4 |
| భూలోకరంభ | 1 | 0 |
| కనకతార | 1 | 0 |
| సంపూర్ణ రామాయణం | 1 | 4 |
| సంపూర్ణ భారతం | 1 | 4 |

వలయువారు :— కురుకూరి సుబ్బారావు,

సరస్వతీ బుక్ డిపో. బెజవాడ.

| ఆంధ్రనాటకములు. | | |
|---|---|---|
| పాదుకా పట్టాభిషేకం | 0 | 12 |
| లంకాదహనం | 0 | 12 |
| కాశీనాథుని వీరమల్లయ్య గారిచే రచియింపఁ బడినవి. | | |
| సత్య హరిశ్చంద్ర | 0 | 12 |
| లంకాదహనము | 0 | 8 |
| కుశలవ | 0 | 12 |
| సీతామనోహరం | 0 | 8 |
| తారాచంద్రీయము | 0 | 12 |
| వేంపటి వేంకట నారాయణగారివి | | |
| స్త్రీసాహసము | 0 | 10 |
| లంకా దహనము | 0 | 10 |
| అయినాపురపు సుందరరామయ్య గారిచే రచియింపఁ బడినవి. | | |
| ఊర్వశీ శాపవిమోచనం | 1 | 0 |
| గులేబకావళి | 1 | 0 |
| జయచంద్ర చంద్రరేఖావి జయం లాల్ గోహారు | 0 | 12 |
| పసబకావళి | 1 | 0 |
| బంగన్ బకావళి | 1 | 0 |
| వాసంతిక, చెంచులక్ష్మి | 0 | 12 |
| ప్రతిజ్ఞా పాండవము | 0 | 12 |
| ప్రతిజ్ఞాయాదవము | 0 | 12 |
| గర్వభంగము | 0 | 10 |
| శ్రీకృష్ణ విలాసము | 0 | 12 |

| ఆంధ్ర నాటకములు. | | |
|---|---|---|
| అయినాపురపు సోమేశ్వర రావుగారిచే రచియింపఁ బడినవి. | | |
| సంగీతసావిత్రి | 1 | 0 |
| సంగీత శశిరేఖ | 0 | 12 |
| సంపూర్ణ రామాయణం | 1 | 0 |
| ప్రహ్లాద (భక్తిరసం) | 1 | 0 |
| నవరత్న చింతామణి | 1 | 0 |
| విచిత్ర చిత్రమాల | 0 | 12 |
| ప్రమదా మనోహరం | 0 | 10 |
| సతీఅనసూయ | 0 | 12 |
| అవసరాల శేషగిరి రావుగారివి. | | |
| లంకాదహనము | 0 | 8 |
| మోహినీ రుక్మాంగద | 0 | 12 |
| రాణీసంయుక్త | 0 | 8 |
| సంగీత చంద్రకాంత | 0 | 12 |
| భీష్మప్రతిజ్ఞ | 0 | 12 |
| రసపుత్రవిజయం | 0 | 8 |
| సుందర పతనముక॥ కృ॥ | 0 | 12 |
| కొడాలి సత్యనారాయణరావు గారిచే రచియింపఁబడినవి. | | |
| సంపూర్ణాంజనేయము | 1 | 0 |
| భక్తకబీర్ | 1 | 0 |
| సురానంద (కల్లుముంత) | 1 | 0 |
| మధుసేవ (డ్రింకింగ్) | 0 | 12 |
| తులసీదాసు | 1 | 0 |

వలయువారు:— కురుకూరి సుబ్బారావు,

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.